
# శ్రీ దత్తాత్రేయ స్తోత్రాలు



సేకరణ

పద్మజా

రాజ్యలక్ష్మీ

# శ్రీదత్తాత్రేయ అష్టచక్రబీజస్తోత్రమ్

(ఆది శంకరాచార్య విరచిత)

**దిగంబరం భస్మసుగన్ధలేపనం**

**చక్రం త్రిశూలం డమరుం గదాం చ ।**

**పద్మాసనస్థం ఋషిదేవవన్దితం**

**దత్తాత్రేయధ్యానమభీష్టసిద్ధిదమ్ ॥ 1॥**

భావం:: 1 :: దిగంబరులు, భస్మ, సుగంధములతో అలంకరించిన దేహము కలవాడు, చక్రం,త్రిశూలం, డమరుకం,గద, ధరించినవాడు,పద్మాసనంలో విరాజమానులై ఋషులు,దేవతలతో పూజింపబడుతున్న దత్తాత్రేయుని ధ్యానించువారి అభీష్టములు సిద్ధించును.

**మూలాధారే వారిజపద్మే సచతుష్కే**

**వంశంషంసం వర్ణవిశాలైః సువిశాలైః ।**

**రక్తం వర్ణం శ్రీభగవతం గణనాథం**

**దత్తాత్రేయం శ్రీగురూమూర్తిం ప్రణతోఽస్మి ॥ 2॥**

భావం:: 2 మూలాధారచక్రస్థానం లో నాలుగు దళములు వున్న పద్మం వుంటుంది. మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము లకు సంకేతం. చిక్కటి ఎరుపు వర్ణం తో కూడివున్న ఆ దళాలపై వం, శం, షం, సం అనే బీజాక్షరాలు వుంటాయి. దీనికి భగవంతుడు (అధిష్ఠాన దేవత) గణనాథుడు. శ్రీ గురుమూర్తి అయిన దత్తాత్రేయునికి నమస్కారించుచున్నాను.

**స్వాధిష్ఠానే షడ్దలపద్మే తనులింగే**

**బాలాన్తైస్తద్వర్ణవిశాలైః సువిశాలైః ।**

**పీతం వర్ణం వాక్పతిరూపం ద్రుహిణం తం**

**దత్తాత్రేయం శ్రీగురూమూర్తిం ప్రణతోఽస్మి ॥ 3॥**

భావము:: 3 స్వాధిష్టానచక్రం ( లింగమూలమున వుండు) ఆరు దళములు కలిగిన పద్మము వలె వుండి, అగ్ని తత్వం కలది. సింధూర వర్ణం కల ఈ పద్మం మీద బం, భం, యం,యం,రం , లం, అక్షరాలు వుంటాయి. దీని అధిపతి బ్రహ్మ. వాహనం మొసలి. శ్రీ గురుమూర్తి అయిన దత్తాత్రేయునికి నమస్కారించు చున్నాను.

**నాభౌ పద్మే పత్రదశాంకే డఫవర్ణే**

**లక్ష్మీకాన్తం గరూఢారూఢం మణిపూరే ।**

**నీలవర్ణం నిర్గుణరూపం నిగమాక్షం**

**దత్తాత్రేయం శ్రీగురూమూర్తిం ప్రణతోఽస్మి ॥ 4//**

భావము:: 4 మణిపూరక చక్రం బొడ్డు మూలములో పది దళములతో కూడిన పద్మము లాగా వుండును. బీజాక్షరాలు డ,ఢ,ణ,త,థ ద,ధ,న,ప,ఫ లిఖించబడి యుండును. అధిపతి లక్ష్మీకాంతుడు ( విష్ణువు). మణిపూరక మందున్న మేఘం నిలవర్ణము కలది, నిర్గుణ రూపం కలది, అంధకారమును పోగొట్టు మెరుపు లాంటిది. శ్రీగురు మూర్తి అయిన దత్తాత్రేయునికి నమస్కారించు చున్నాను.

**హృత్పద్మాంతే ద్వాదశపత్రే కఠవర్ణే**

**అనాహతాంతే వృషభారూఢం శివరూపమ్ ।**

**సర్గస్థిత్యంతాం కుర్వాణం ధవలాంగం**

**దత్తాత్రేయం శ్రీగురూమూర్తిం ప్రణతోఽస్మి !!5॥**

భావము:: 5 హృదయము వెనుక విలసిల్లే ఈ చక్రం పన్నెండు దళములు కల పద్మము వలె వుండును. క,ఖ,గ,ఘ,ఙ,చ,ఛ,జ,ఝ,ఞ,ట,ఠ అను అక్షరములు కలది. అనాహత (తగలకుండా వచ్చే శబ్దం) చక్రమునకు అధిదేవత సృష్టి స్థితి లయ కారకుడు, ధవల వర్ణము కలవాడు, వృషభ వాహనుడైన శివుడు. శ్రీ గురుమూర్తి అయిన దత్తాత్రేయునికి నమస్కారించు చున్నాను.

**కంఠస్థానే చక్రవిశుద్ధే కమలాన్తే**

**చంద్రాకారే షోడశపత్రే స్వరవర్ణే**

**మాయాధీశం జీవశివం తం భగవంతం**

**దత్తాత్రేయం శ్రీగురూమూర్తిం ప్రణతోఽస్మి ॥ 6॥**

భావము:: 6 విశుద్ధ చక్రం ( పవిత్రము చేయునది) కంఠస్థానంలో వెనుక పదహారు దళములతో కూడిన శ్వేత వర్ణ కమలమ వలె వుండును. అ,ఆ,ఇ,ఈ,ఉ,ఊ ,ఋ,ౠ,ఎ,ఏ,ఐ ,ఒ ,ఓ,ఔ,అం, అః అక్షరాలు వుండును. ఇది చంద్రుని ఆకారము లో వుండును. పదహారు అక్షరాలు చంద్రుని పదహారు కళలకు, శుద్ధ చైతన్యమునకు సంకేతము. దీని అధిపతి మాయాధీశుడైన శివుడు.శ్రీ గురుమూర్తి అయిన దత్తాత్రేయునికి నమస్కారించు చున్నాను.

**ఆజ్ఞాచక్రే భృకుటిస్థానే ద్విదలాన్తే**

**హం క్షం బీజం జ్ఞానసముద్రం గురూమూర్తిం**

**విద్యుత్వర్ణం జ్ఞానమయం తం నిటిలాక్షం**

**దత్తాత్రేయం శ్రీగురూమూర్తిం ప్రణతోఽస్మి ॥ 7॥**

భావము:: 7 ఆజ్ఞాచక్రం భృకుటి స్థానంలో రెండు దళములతో కూడిన పద్మము వలె వుండును. హం , క్షం అను బీజాక్షరాలు వుండును. దీనినే జ్ఞానచక్షువు అంటారు. ఈ చక్రమును సాధన చేస్తే, ఆత్మ

దర్శనం అయి బ్రహ్మ జ్ఞాని అవుతాడు. ప్రకాశవంతమైన వర్ణముతో, జ్ఞానమయుడు, త్రినేత్రుడు, అయిన సదాశివుడు దీనికి అధిపతి. శ్రీ గురు మూర్తి అయిన దత్తాత్రేయునికి నమస్కారించు చున్నాను.

**మూర్ధ్నిస్థానే వారిజపద్మే శశిబీజం**

**శుభ్రం వర్ణం పత్రసహస్రే లలనాఖ్యే**

**హం బీజాఖ్యం వర్ణసహస్రం తూర్యాంతం**

**దత్తాత్రేయం శ్రీగురూమూర్తిం ప్రణతోఽస్మి ॥ 8॥**

భావము::-8 కపాలం పై బాగంలో (బ్రహ్మరంధ్రం అని కూడా అంటారు ) ఓం కారంతో వేయి దళముల పద్మము లాగా వుండును. ప్రకాశించు తెల్లని రంగులో సకల వర్ణములు కలిగి వుండును. హం బీజాక్షరాలు తో వుండును.ఆత్మజ్ఞానం సాధించిన పరమహంసలు పొందేస్థితి. పరిపూర్ణ జ్ఞానమునకు ప్రతీక. అద్వైత స్థితి. శ్రీ గురు మూర్తి అయిన దత్తాత్రేయునికి నమస్కారించు చున్నాను.

**బ్రహ్మానన్దం బ్రహ్మముకున్దం భగవన్తం**

**బ్రహ్మజ్ఞానం జ్ఞానమయం తం స్వయమేవ**

**పరమాత్మానం బ్రహ్మమునీద్రం భసితాఙ్గం**

**దత్తాత్రేయం శ్రీగురూమూర్తిం ప్రణతోఽస్మి ॥ 9॥**

భావం:: 9 బ్రహ్మానందము ప్రసాదించువాడు, బ్రహ్మముకుందుడు, భగవంతుడు, బ్రహ్మజ్ఞాని మరియు జ్ఞానమయుడు, నిర్గుణ శుద్ధ చైతన్య ముతో ప్రకాశించుచూ స్వయంగా పరమాత్మ అయిన వాడు, బ్రహ్మ మునీంద్రుడు, ప్రకాశమానమైన అంగములు కలవాడు, శ్రీగురుమూర్తి అయిన దత్తాత్రేయునికి నమస్కారించు చున్నాను.

ఇతి శ్రీమచ్ఛఙ్కరాచార్యవిరచితం శ్రీదత్తాత్రేయ అష్టచక్రబీజస్తోత్రం సమ్పూర్ణమ్ ।

# శ్రీ దత్త సుప్రభాతం

## (శ్రీ తాడేపల్లి రాఘవ నారాయణ శాస్త్రి గారి విరచిత శ్రీ దత్త సుప్రభాతం)

వీరు దేవీ ఉపాసకులు మాత్రమే కాదు, దత్త సాక్షాత్కారులు కూడా.దత్త భాగవతం కూడా రచించారు. దత్తుని ద్వైత స్థితిలో మొదలుపెట్టి అద్వైత స్థితికి పయనించు నట్లు రచించారు. మొత్తం ఆధ్యాత్మికతను కళ్ళ ముందు నిలిపారు. ఈ పంచదశి (15)సుప్రభాతం లో వారు దత్తాత్రేయ స్వామి ని వర్ణించిన తీరు అద్భుతంగా ఉంటుంది. ఈ సుప్రభాత పంచదశి (15)అనే శ్లోకాలలో అద్భుతంగా దత్తాత్రేయని మన కళ్ళముందు నిలుపుతారు.ఒక శ్లోకంలో దత్తా!నేను నీవాడినే,సహ్యాద్రి పర్వతం నుంచి వచ్చిన బంధు రత్నమా అంటూ దత్తాత్రేయుని అంటారు.

**1. సహ్యాచలాదిహసమాగతబంధురత్న రత్నప్రభాచ్ఛతనుకాంతి విరాజమాన |**

**మాన ప్రమాద మదవజ్జనతాదురాప ! దూరాపవర్జితన వజ్జనమోహతే హమ్ ||**

భా: సహ్యాద్రి పర్వతం నుంచి వచ్చిన బంధురత్నమా, రత్నప్రభ వలే స్వచ్ఛమైనగ శరీర కాంతితో ప్రకాశించెడివాడా, అభిమానం, పొరబాటు, అహంకారము మొదలగు దుర్గుణములు కలవారికి అందనివాడా, నమస్కరించెడు భక్తుల మోహమును పోగొట్టెడి ఓ దత్త దేవా! నేను నీ వాడను

**2. అత్రేస్సతీమణి రభూత్కిల సానసూయా। ప్రాసూత దత్తవపుషం భువి విష్ణు మేవ।**

**పౌరాణికీం తవ కథాం పరిశీలయన్మ । చిత్తం జహౌ తమ ఇతో మమ సుప్రబాతం ।**

భావము:: అత్రి మునికి , పతివ్రతయగు అనసూయకు పుత్రునిగా విష్ణువే దత్త వేషమున వచ్చెను. పురాణంలో వున్న ఈ కథను స్మరించినంతనే నా చిత్తము అజ్ఞానమనే చీకటిని వదిలివేసెను. ఈ కారణమువలననే నాకు సుప్రభాతం.

**3. .దుర్జేయ దీవ్యదనఘానఘమూర్త మూర్తే। శ్రీ కార్తవీర్యనృపసాత్కృత సర్వ విత్వ।**

**తస్యైవ దోర్దశశత ప్రవితీర్ణ విత్త । దత ప్రభో త్వదుదయే మమ సుప్రబాతం ।**

భావము:: తెలుసుకొనుట శక్యముగాని అపార మహిమ కలవాడా ! ప్రకాశించుచున్న అనఘా, అనఘుడు అనే స్వరూపములను కలవాడా, కార్తవీర్యార్జునికి సర్వజ్ఞత్వమును కలిగించినవాడా, రెండు చేతులూ లేని కార్తవీర్యార్జునికి వెయ్యి చేతులు అనుగ్రహించినవాడా, ఓ దత్త ప్రభో! నా హృదయాకాశములో సూర్యుని వలె నీవు ఉదయించుటయే నాకు సుప్రభాతం.

**4. సయ్సంగతో భయజయావభికాంక్షమాణం। త్వత్పాద యుగ్మ పతితం కలయన్నలర్కం।సి**

**మదాలసేయమతియోగిదశామనైషిః1 దత్తప్రభో త్వదుదయే మమ సుప్రబాతం ।**

భావము::  సత్సంగం, సత్పురుష సమాగమము వలన అభయమును, జయమును కోరుకున్న మదాలస కుమారడైన అలర్కునికి యొగులకు మించిన దశను అనుగ్రహించితివి. సర్వ సమర్ధుడవైన ఓ దత్తాత్రేయా! నా హృదయములో నీనెప్పుడూ నిండియుండుటయే నాకు సుప్రభాతం.

**5. జంభాసురేంద్ర సమరేషు పలాయితస్య! వృత్రస్య హంతురభయంకరసతాముపేత్య!**

**తనైవ తం వినిహతం న చిరా దకార్షీః ! దత్త ప్రభో త్వదుదయే మమ సుప్రబాతం!**

భావము::  జంభాసురునిచే అనేక యుద్ధములలో ఓడిపోయి, తనకు అభయము వేడిన వృత్తాసురుని చంపిన మహావీరుడైన ఇంద్రునకు, అభయమిచ్చి, ఆ ఇంద్రుని చేతనే జంభాసురుని చంపించితివి. ఓ దత్త ప్రభో! అటువంటి నీ యొక్క రక్షణ నాకుండగా నాకు సుప్రభాతము గాక ఇంకేమి?

**6. శ్రీ విష్ణు భక్తికృత జన్మమహత్త్వతత్త్వం! ప్రహ్లాదమారచయ ఆత్మనిజాత్మ తత్త్వం!**

**తద్బోధనార్థమవధూతసవేషధారిన్! దతప్రభో! త్వదుదయే మమ సుప్రబాతం ॥**

భావము:: పుట్టటతోటే భగవంతుడైన విష్ణువు నందు భక్తి కలవాడైన ప్రహ్లాదునికి, అవధూత వేషములో ఆత్మతత్త్వమును భోధించితివి. ఓ దత్త ప్రభో! అటువంటి సర్వోత్తమత్వమును వెల్లడించిన నీ వలననే నాకు సుప్రభాతం.

**7. తాతస్య శాప వశతో యదుమన్వయేన !భ్రష్టం ప్రబుద్ధమకరోధ్భువి వంశవంతం!**

**స్వాభిన్విరుద్ధపద సంఘటనా పటీయః! దత్త ప్రభో! త్వదుదయే మమ సుప్రబాతం ॥**

భావము::  తండ్రి శాపము వలన వంశము లేకుండా పోయిన యదుమహారాజును వంశము కలవాడుగా చేసితివి. వంశము లేకుండా పోయిన వాని వంశములో భగవంతుడు అవతరించెను. ఓ స్వామి! సాధ్యము కాని పనులను కుదుర్చుటలో నీవు సమర్ధుడవు. ఓ దత్త ప్రభో, నా హృదయములో నీవు ఉదయించుటయే నాకు సుప్రభాతం.

**8. ఆశావసాన ఉత పావనకృత్తివాసాః! చీనాంశుక స్సహమణీ కనకాంబరశ్చ!**

**ఇచ్చా న దృశ్య స ఇదం విధ చిత్త వృత్తే! దత్త ప్రభో త్వదుదయే మమ సుప్రబాతం!**

భావము::  దిగంబరుడివిగా, పవిత్రమైన కృష్ణాజినాదులను ధరించినవాడవుగా,పట్టుగుడ్డలు కట్టినవాడిగా, రత్నములతో కూడిన బంగారు వస్త్రములు ధరించినవాడిగా, గడియకొకమాదిరిగా కన్పడుతున్నావు. నీకు దేనిమీదను కోరికలేదు. ఇటువంటి చిత్త వృత్తి గల ఓ దత్త ప్రభో, నీవు ఎల్లవేళలా నాకు స్మరణలోనుండుటయే నాకు సుప్రభాతం.

**9. శ్రీ శంకరోదిత గణాగుణవీత భాతః ! రామానుజోక్త సగుణ ప్రగుణాత్మ మూర్తే!**

**సత్తార్థ కాస్తి పదలక్ష్య మహావిభూతే! దత్త ప్రభో త్వదుదయే మమ సుప్రబాతం ॥**

భావము::  శ్రీ శంకరాచార్యులచే బోధింపబడిన గుణములు, అగుణములు రెండు లేని పరమాత్మ స్వరూపము కలవాడా, రామానుజుని చేత బోధింపబడిన అనంతకళ్యాణ గుణములు కల ,

గుణాతీతమైన సగుణమూర్తి కలవాడా, అత్రి అనసూయల భక్తికి మెచ్చి దయతో వారికి పుత్రునిగా వచ్చితివి కనుక, దత్త ప్రభువనే బిరుదు కలవాడా, అందరిలో ఆత్మగా వెలుగొందుతున్న మహావైభవము కలవాడా, నా హృదయములో నీనెప్పుడూ వుండుటయే నాకు సుప్రభాతం.

**10. కృష్ణోజగాద కిల తత్త్వమిహార్జునాయ! వ్యాసాయ నౌమి కిమిదం త్వితి సోఽపి మౌనీ!**

**కృష్ణో ఽహ మర్జునగురుర్మయి సన్నిధత్తే! ధన్యోఽహమస్మి తదిదం మమ సుప్రభాతం ॥**

భావము:: కృష్ణుడు అర్జునునికొరకు గీతలో తత్త్వమును చెప్పెను. భూత,భవిష్యద్వర్తమానములు తెలిసిన, మౌని అయిన వ్యాసుడు భారతములో వ్రాసిపెట్టెను. అర్జునునికి గురువైన కృష్ణుడే నాకు వ్యాసరూపములో తత్త్వమును చెప్పచున్నాడు కనుక నేను ధన్యుడను. ఈ విషయము తోచుటయే నాకు సుప్రభాతమగుట.

**11. ఏకత్వతో బహువిధత్వత ఆవిరీతం! పశ్యన్నితస్తత ఇమం గుణజాల భిన్నం!**

**దివ్యైర్వ సంతతిలకాబిధ పుష్పగుచ్ఛైః ! త్వాం మామపూపుజమహో మమ సుప్రబాతం!**

భావము:: ఏకవిధముగాను,అనేకవిధములగాను లోకములో ఆవిర్భవించినవాడై,మాయ వలన వేరు వేరుగా కనపడుచున్న రెండు బింబములను చూస్తున్న వాడనై దేవలోకమునకు సంబంధించిన ఉత్తమమైన వసంతతిలకములనే పూలగుత్తులతో నిన్ను, నన్ను పూజించు కొనుచున్నాను.( అనగా అద్వైతములో రెండు వస్తువులు లేవుకనుక నన్ను నేను పూజించుకొనుచున్నాను,అని అర్థం). భలే! ఇదే కదా నాకు సుప్రభాతం

**12. బ్రహ్మాస్తి నాస్తి యదివాఽస్య యతో భవాది! తచ్ఛాస్త్రయోనిభవనాత్తు సమన్వయాత్తత్ !**

**సూత్రాణి శంకరగురోః పరిశీలకస్య! తద్భాష్య సంశ్రవణతో మమ సుప్రభాతం ॥**

భావము:: బ్రహ్మ ఉన్నది? లేదా? దాని గురించి మననము చేయవలెనా? అవసరములేదా? బ్రహ్మమును తెలుసుకొను ఉపాయము ఉన్నదా?లేదా? దేనినుంచి ఈ సమస్త విశ్వమంతా పుట్టినదో, దేనివలన పెరుగుతున్నదో, దేనియందు లీనమగుతున్నదో అదియే బ్రహ్మము అని వేదములు చెప్పచున్నవి. బ్రహ్మము గురించి వేదమార్గమున విచారించుట వలన, మననాదులతో తెలుసుకొనుట వలన, సమన్వయించుకొనుటవలన ముక్తి ప్రకాశించుచున్నది. ఇటువంటి పరిశీలనాత్మకమైన శంకరుల భాష్యముయొక్క శ్రవణాదులవలన నాకు సుప్రభాతం అయినది.

**13. ప్రజ్ఞానమోంతదహమస్మియధాఽయమాత్మా ! బ్రహ్మేతితత్త్వమసిచశ్రుతయశ్చతస్రః!**

**వాక్యైశ్చతుర్భిరముమర్థిమిహైక మేవ ! ప్రాబోధయన్ హతతమాః మమ సుప్రభాతం॥**

భావము:: ఓం అనగా★ బ్రహ్మవాచకము. ప్రజ్ఞానం బ్రహ్మ అనగాఅఖండజ్ఞానమే బ్రహ్మ అని అర్థంబ్రహ్మోహమస్మి అనగా ఆ బ్రహ్మము నేనే అయి వున్నాను అని, అయమాత్మా బ్రహ్మ అనగా ఈ ఆత్మయే బ్రహ్మ అని ,తత్వమసి అనగా ఆ బ్రహ్మమే నీవు అని అర్థం. ఈ నాలుగు వేద వాక్యములు

ఒకేరకమైన అర్థమును కలిగి వున్నాయి. ఈ వేద ప్రభోధము వలన నా అజ్ఞానము నశించినది. కనుక నాకు సుప్రభాతం★.

**14. ఊర్ధ్వై రధోముఖ గతైశ్చ మయూఖజాలైః ! చద్రం చ వహ్ని మపి చోజ్జ్వలయన్ సహంసం!**

**అంతర్బహిశ్చ దివి కారణకార్య రూపే! నిత్యం చ కాస్తి కుత ఏతదసుప్రభాతం ॥**

భావము:: ఒక్కడే సూర్యుడు, లోపల హృదయాకాశములో మరియూ బయట కనపడే ఆకాశములో ఊర్ధ్వముగా ( పైకి) పోవు కిరణములలో,చంద్రుని ద్వారా కిందకి ప్రసరించు కిరణములలో, భూమి పైన వున్న అగ్ని మండలము నందు, సహస్రారములో వ్యాపించి ఉన్న మేధా రూప చంద్రమండలమందు, స్వాధిష్టానములో వ్యాపించి ఉన్న అగ్ని మండలము నందు, రాత్రి, పగలు భేదము లేకుండా జ్ఞాని దృష్టిలో ఒకే ఆకారముతో నిత్యమూ ప్రకాశించుచున్నాడు. అందువలన నాకు సుప్రభాతం లేకపోవుట ఎక్కడిది. ఎప్పుడూ సుప్రభాతమే.

**15. విత్తం న విత్త మథవోక్త మిదం హి కోఽహం! నారాయణ స్సదపి చిచ్చ న కార్యహర్షః!**

**భానం న భాన మపి నో న చ దేశకాలౌ! కోఽపి స్వయం సహజపూర్ణ రసోహమస్మోమ్ ॥**

భావము:: నాకు తెలిసినది ఏదీ లేదు. నేనెవడను? నారాయణుడను. సచ్చిదానందస్వరూపుడను. విషయవాసనలు లేని ఆనంద స్వరూపమును. వెలుగు లేదు చీకటి లేదు. దేశకాలములు లేవు. తెలుసుకొనవలసిన ద్వితీయ వస్తువు లేదు కనుక అజ్ఞానము లేదు. సూర్యుడుకి చీకటి లేనట్లు. ( బ్రహ్మమునందు ఇవి వుండవు అని అర్థం). అయితే నీ వెవరవు? అనగా మనోవాక్కులకు అందని వాడను, నిజరూపముతో స్వభావసిద్ధమైన సహజ అనుభవస్వరూపుడను , ఓం కార తత్వం తో సూచించబడే వస్తువును.

## దత్త దర్శనం

నైమిశారణ్యం లో ఆధ్యాత్మిక ఉన్నతస్థితిలో ఉండే ఋషులు,మునులు ప్రజలకు కావలసిన ధర్మాలు,వ్రతాలు,వాటి నియమాలు తెలుపు సూతమహా ముని సమక్షంలో కూర్చుని శ్రీ వాసుదేవుని ధ్యానిస్తూ ఏకాగ్రచిత్తులు అయ్యారు. గాలి లేనప్పుడు ఉండే నీటి వలే కదలక ఆధ్యాత్మిక తాదాప్యంలో ఉన్నప్పుడు పరిమళ సుగంధముల చిరుగాలి వీచింది. ఆ గాలితో పాటు సమస్త విశ్వమును ప్రకాశింప చేస్తూ కొన్ని కోట్ల సూర్యులు ఉదయించినట్లు తేజస్సు కనపడింది. తరువాత మునులకు మంగళ వాద్యముల ధ్వనులు వినపడ్డాయి. ఆ తేజస్సును చూడలేక మునులు కన్నులు మూసుకొని కూర్చుని, బంగారు గని దొరికినను చేజిక్కించుకోలేని దురదృష్టవంతునివలే ఎదురుగా కనపడుతున్నా కూడా చూడలేక పోతున్నామని ప్రార్థిస్తున్నారు. అప్పుడు మేఘ ధ్వని వంటి వాక్కు వినపడి కళ్ళు తెరవమంది. వారికి అనంతుడు అను శ్రీ దత్తమూర్తి కనిపించారు. ఆ మునులు స్వామిని చూడగానే ఎలా ఉన్నారో స్తుతించారు.

**1. దేవదేవం మహాత్మానం ! పరమానంద విగ్రహం!**
**విశ్వరూపం మహాభాగం! విచిత్రామలవర్చసమ్ !**

భావము:: దేవదేవుడు, మహాత్ముడు, ఆనందమూర్తి, విశ్వరూపుడు, చావు పుట్టుకలు లేక, సాటిలేని కీర్తిని కలిగినవాడు( మహాభాగుడు) అయినటువంటి దత్త దేవుని చూచిరి.

**2. తేజోమండలమధ్యస్థం ! ఉద్యంత మివ భాస్కరం!**
**త్రివర్ణం త్రియుగం త్రంశ్యం! త్రిగుణేశం త్రయీమయం॥**

భావము:: తేజోమండలము లాగా వెలుగుతున్న, ఉదయించిన సూర్యుని వలె వున్నట్టి, నలుపు, తెలుపు, ఎరుపు రంగులు కలిగి, ఆరు చేతులతో ఆవిర్భవించిన,బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల అంశములు కలిగినట్టి, త్రిగుణాలుకు ఈశుడైనట్టి,ఋగ్, యజుర్వేద, సామవేద స్వరూపుడగు దత్త దేవుని చూసిరి

**3. ఆదిమధ్యాంతరహితం ! అనంతేతి చ విశ్రుతం!**
**బ్రహ్మోపేంద్రేశరూపం ! క్వచిదేకం పృథక్క్వ చ!**

భావము:: ఆది, అంతము,నాశనము లేనివాడు, అనంతుడు,త్రిమూర్తి స్వరూపుడు, ఒక్కడే అనేక రూపములు ధరించినవాడు అయిన దత్తాత్రేయుని చూసిరి.

**4. రక్త చందన లిప్తాంగం! హంసవాహనమచ్యుతం**
**స్వరాలింగిత వామాంగం! ద్విభుజం ద్విజ దైవతం!**

భావము::   ఎర్రని మంచి గంధము పూయబడిన శరీరము కలిగి హంసవాహనమును ఎక్కిన బ్రహ్మ గానూ, శ్రీదేవి తో కూడిన విష్ణువు గాను, ఎడమభాగమున దేవితో కూడిన  శివుడు గాను, రెండు భుజములు కలవాడును, ద్విజులకు దేవతయైన దత్త స్వరూపమును చూసిరి.

**౫. కమండలుం చ బిభ్రాణం! పూర్ణం దివ్యాంబునా సదా!**

**దివ్యపద్మాక్ష మాలాంచ! యజ్ఞసూత్రం తథైవ చ॥**

భావము:: దివ్యమగు జలముతో నిండిన కమండలమును, దివ్య జపమాలలను, యజ్ఞోపవీతమును ధరించినట్టి దత్త స్వామిని చూసిరి.

**౬. చతుర్భుజం చతుర్వేదం ! చాతుర్హోత్రప్రవర్తకం !**

**ప్రజాపతిపతిందేవం ! జపంతంబ్రహ్మవాగ్యతం !**

భా:: నాలుగు భుజములు కలవాడును, నాలుగు వేదముల స్వరూపుడు, యజ్ఞప్రవర్తకుడు,  బ్రహ్మకు ప్రభువైనట్టి వాడు, బ్రహ్మ జపమను చేయుచున్నట్టి ఆ దివ్యమైన దత్త స్వరూపమును మునులు చూసిరి.

## దత్త విశ్వరూప సందర్శనం

### శ్రీ దత్తాత్రేయ విశ్వరూప వర్ణన

1. **కైలాసరూఢ కైలాసం! ఇవ శీతాంశుశేఖరం!**

   **పంచవక్త్రం దశభుజం! నానాయుధసమన్వితం॥**

భావము:: కైలాసమును ఎక్కినట్టి మరొక కైలాసము వలె, చంద్రుడు శిరోభూషణముగా కలిగినవాడు, ఐదు ముఖాలు కలవాడు, ఆయుధములతో కూడిన పది చేతులు కలిగిన వాడు.

2. **శ్వేత చందన లిప్తాంగం! శ్వేత మాల్య విబూషణం!**

   **వ్యాఘ్ర చర్మాంబరధరం! భస్మోద్ధూళిత విగ్రహం!**

భావము:: తెల్లని మంచి గంధముతో పూయబడిన శరీరము కలవాడు, తెల్లని పూలదండ ధరించినవాడు, పులి చర్మంను వస్త్రముగా ధరించినట్టి వాడు,విభూతితో పూయబడిన శరీరము కలవాడు.

3. **విద్యుత్పింగ జటాభారం! వామాంగాశ్రిత వల్లభం!**

   **గంగాధరం విరుపాక్షం! నీలకంఠం సదాశివం ॥**

భావము:: మెరుపు తీగలాంటి పచ్చటి జడలు కలవాడు, ఎడమవైపు పార్వతితో ,తలపై గంగను ధరించి, మూడు కన్నులు కలిగినవాడు, నీలకంఠుడు, ఎల్లప్పడూ శుభములు కలిగించేవాడు.

4. **నాగకంకణ కేయూరం! నాగకుండల మండితం!**

   **నాగమేఖల నాగేశ! కంఠభూషణభూషితం ॥**

భావము:: సర్పములను కంకణములుగా ధరించినవాడు, పాములను వడ్డాణముగా ధరించి నవాడు, వాసుకిని కంఠభూషణముగా కలిగినవాడు.

5. **నాగ యజ్ఞోపవీతం చ ! విశింజన్ నాగనూపురం!**

   **నందీశ్వర గణేశాన ! వీరభద్రాది పార్షదైః ॥**

భావము:: సర్పమును యజ్ఞోపవీతముగా కలిగినవాడు, శబ్దము చేయుచున్న నాగనూపురం కలిగిన నందీశ్వరుడు, గణేశ్వరుడు, వీరభద్రునితో కూడిన వాడు.

6. **కార్తికేయకుమారేణ ! సర్వ మాతృ గణేన చ !**

   **బాణరావణభృంగీశైః ! కుబేరేణ చ సేవితం ॥**

భావము:: కుమారస్వామి తో, మాతృగణములతో, బాణాసురుడు, రావణాసురుడు, భృంగి, కుబేరుడు మొదలగు వారితో కూడిన వాడు.

7. **దుర్వాససా దధీచేన ! యోగిబృందై స్తథైవచ !**

   **వృద్ధైః పాశుపతాచార్యైః ! గంధర్వాప్సరసాం గణైః॥**

భావము:: దుర్వాసుడు, దధీచి, యోగిగణములు, పెద్దలగు పాశుపతాచార్యులు ,గంధర్వులు, అప్సరసలతో సేవింపబడుతున్న శివుడు ఆ దత్త విశ్వరూపములో కనిపించాడు.

8. క్వచిన్మూర్తి త్రయధరం! ఏకరూపం త్రివర్షకం!
   క్వచిద్గౌరం క్వచిచ్ఛ్యామం! క్వచి దారక్త వర్చసం ॥

భావము:: మరొకచోట హరిహరబ్రహ్మ మూర్తి గాను, ఒకే రూపముతోనూ మూడు సంవత్సరాల పిల్లవాడుగానూ , ఒకేమూర్తిలో తెల్లని, నల్లని, ఎర్రని రూపములతోను

9. కౌముద కీం శంఖమాలా! డమరుంచ కమండలం!
   శూలాయుధధరం షడ్భిః! భుజైశ్చిత్రై స్త్రివర్ణకైః॥

భావము:: కౌముది అను గదను, శంఖమును , జపమాలను, డమరుకమును, కమండలమును, శూలాయుధమును ,ఆరుభుజములందు ధరించి చిత్ర విచిత్రమైన వర్ణములతో ఆ విశ్వరూపమున కనపడెను

10. దివ్యస్రగంబర ధరం! దివ్య మాల్య విభూషణం !
    క్వచిద్వజ్రధరం శక్రం! మరుద్భిః పరివారితం ॥

భావము:: ఒక చోట దివ్య మాలికలు ,వస్త్రములు, పుష్పమాలికలు,ఆభరణములు ధరించి దేవతలతో కూడిన దేవేంద్రుడు ను ,

11. క్వచిత్సూర్యం క్వచిత్సోమం! జగత్ప్రాణం జలేశ్వరమ్ !
    అగ్నిమీశాన నిరృతీ! ధనేశం దిగ్గజాంస్తథా॥

భావము :: మరొకచోట సూర్యుడు, చంద్రుడు వాయువు, వరుణుడు, అగ్ని, ఈశానుడు, నిరృతి, కుబేరుడు ,దిగ్గజాలు , ధర్మరాజు ను,

12. ధర్మరాజం క్వచిద్రుద్రాన్! ఏకాదశవరూథపాన్!
    క్వచి ద్వసూంస్థథాదిత్యాన్ ! మనూన్మన్వంతరాధిపాన్ ॥

భావము:: ధర్మరాజు, ఏకాదశ రూద్రులు, మరొకచోట అష్టవసువులు, ద్వాదశ ఆదిత్యులు, మనువులు, మన్వంతర ప్రభువులు ను

13. విశ్వేదేవాంస్తథా సాధ్యాన్! అశ్వినౌ భిషజాం వరౌ!
    నక్షత్రాణి గ్రహాం శ్చైవ! రక్షో విద్యాధరాం స్తథా ॥

భావము:: విశ్వదేవతలు, సాధ్య దేవతలు, వైద్యులలో శ్రేష్ఠులయిన అశ్వనీ దేవతలు, నక్షత్రాలు, గ్రహాలు, రాక్షసులు ,విద్యాధరులను శ్రీ దత్త దేవుని విశ్వరూపము నందు కనపడిరి.

14. ద్వైతాన్ దానవ సిద్దేశాన్! నాగ పక్షి గణాం స్తథా!
    గ్రామ్యారణ్యాన్పశూన్ ! జీవాన్ జలస్థల నివాసినః ॥

భావము :: దైత్యులు, దానవులు, సిద్ధులు, నాగులు, పక్షులు, గ్రామాలు, అరణ్యాలు, పశువులు, భూమిమీద, జలమునందు నివశించు సమస్త ప్రాణులను ఆ విశ్వరూపమునందు చూసిరి.

**15. భూర్భువస్స్వర్వాసి సర్వాన్! ధ్రువ స్థాన నివాసినః!**

**మహర్జన స్తపః సత్య! వాసినః స్థిరజంగమాన్ ॥**

భావము:: భూలోక,భువర్లోక, స్వర్గలోక, ధ్రువ మండలము నందు నివశించు వారిని, మహర్లోక, జనలోక, తపోలోక, సత్యలోకములందు నివశించు వారిని, తిరుగుతున్నట్టి తిరగలేనట్టి అన్ని జీవులు కనిపించెను.

**16. భూధరాంభోనిధీన్సప్త! గంగాద్యాః సరితస్తథా!**

**భూతం భవ్యం భవిష్యచ్చ! విశ్వరూపం విలోక్యవై ॥**

భావము:: పర్వతములు ,సప్త సముద్రములు, గంగా మొదలగు నదులు, భూత భవిష్య వర్తమాన రూపములు కలిగిన విశ్వరూపముగా మునివరులు దత్తాత్రేయ స్వామిని చూసిరి.

**17. మునయో విస్మయావిష్టాః! ప్రేమ నిర్భర మానసాః!**

**ధన్యాః స్మః కృతకృత్యాః స్మః! సుభగా స్మోమ మహీతలే ॥**

భావము:: మునులు దత్తుని విశ్వరూపమును చూసి ఆశ్చర్య చకితులై, ప్రేమతో నిండిన మనస్సు కలవారై, మేము ధన్యులమైతిమి, కృతకృత్యులమైతిమి,భూమి యందు మా జన్మ చరితార్థమెనదని తలచితిరి. తరువాత మునులు అర్ఘ్యము, ధూప దీప నైద్యములను సమర్పించి, తాంబూలమును ఇచ్చి, రత్నదీపములతో నీరాజనమును ఇచ్చి, నాలుగు వేదములలోని మంత్రములతో భక్తి గా పుష్పాంజలి సమర్పించి, విశ్వరూపుడగు దత్త దేవునికి సాష్టాంగనమస్కారములు చేసిరి.

# శ్రీ దత్త మహత్యం

సూత మహాముని శ్రీ దత్తాత్రేయ స్వామి యొక్క మహత్యం,వారిని కీర్తించడం గురించి మునులకు ఈ విధంగా చెప్పారు.

1. **కీర్తనాద్యస్య తృప్యంతి! పితరః సాగ్నయః సురాః!**
   **బ్రహ్మ విష్ణు శివా స్తుష్టా! భవేయుర్వాంఛితార్ధదాః॥**

భావము:: దత్తాత్రేయుని కీర్తించుట వలన పితృదేవతలు, దేవతలు, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు, సంతోషించి కోర్కెలు తీర్చి అనుగ్రహిస్తారు.

2. **భక్త్యా సంశృణుయాత్తస్య! భుక్తి ముక్తి ప్రదాయకమ్!**
   **సర్వపాపక్షయకరం ! సత్త్వశుద్ధి విధాయకమ్ ॥**

భావము:: భక్తితో చదివినను, వినినను, ఈ లోకమున భుక్తిని, పరలోకమున ముక్తి ని ఇచ్చి సమస్త పాపములను నశింపజేయును. రాగము, ద్వేషమును పోగొట్టి సత్వగుణమును పెంచి భగవత్సాక్షాత్కారమును ఇచ్చును.

3. **ప్రజాకరమపుత్రాణాం! అధనానాం ధనప్రదమ్!**
   **జిగీషూణాం జయం దద్యాత్! బుద్ధిం బుద్ధిమభీప్సతామ్ ॥**

భావము:: సంతానం లేనివారికి పుత్రులను, దరిద్రులకు ధనమును, జయముకోరే వారికి జయమును, మంచి బుద్ధి కోరువారికి మంచి బుద్ధిని ఇచ్చును.

4. **విద్యాం విద్యార్ధినాం దద్యాత్! అభయం తస్త చేతసామ్!**
   **రూపశీలవతీం దద్యాత్! బార్యాం భార్యార్ధినామిదమ్॥**

భావము:: విద్యార్ధులకు విద్యను, భయపడినవారికి అభయమును, మంచి భార్యను కోరుకున్న వారికి రూపశీలవతి అయిన భార్యను ఇచ్చును.

5. **శృత్వాఖ్యానమథాధ్యాయం! దత్త మహత్మ్య సంభవమ్!**
   **సర్వాన్కామానవాప్నోతి! ప్రేత్య చేహ చ మోదతే ॥**

భావము:: దత్త మహత్మ్యం నందలి ఒక అధ్యాయం అయిన వినినచో, ఈ లోకమున సర్వకామములు తీరి పరలోకమున అనంత సుఖములను పొందుతారు.

6. **బ్రాహ్మణో బ్రహ్మ వర్చస్వీ ! క్షత్రియో విజయీ భవేత్!**
   **వైశ్యో ధన సమృద్ధః స్యాత్! శూద్రః సుఖమవాప్నుయాత్॥**

భావము:: బ్రాహ్మణునకు బ్రహ్మ వర్చస్సు కలుగును, రాజుకు విజయము కలుగును, వైశ్యుడు ధనవంతుడు అగును,శూద్రులు సుఖములు పొందుతారు.

**7. వేదాన్సాంగాన్బ్రహ్మచారీ! గృహీ యజ్ఞానవాప్నుయాత్!**

**తపః సిద్ధిం వనస్థశ్చ! యతిర్యోగగతిం తథా ॥**

భా: బ్రహ్మచారి చదివిన వేదములను చదవగలిగిన వాడగును. గృహస్థులు యజ్ఞాలు చేసిన వారగుదురు, వనమునందున్న వానప్రస్థుడు తపఃస్సిద్ధిని పొందుతాడు. సన్యాసి యోగగతిని పొందును.

**8. కాంతారే విజనే దుర్గే! సంకటే విషమే తథా!**

**స్తుతి మేకాం జపిత్వా తు ! శ్రద్ధా భక్తి సమన్వితః ॥**

భావము :: అరణ్యములందు జనులు లేనిచోట, పర్వతముల దగ్గర, సంకటస్థితులందు ఒక్క దత్తాత్రేయ స్తుతిని జనించిన ఆయా కష్టాలునుంచి విముక్తి కలుగుతుంది.

**9. దత్తాత్రేయం హృది ధ్యాత్వా! సప్తవారం నరః శుచిః!**

**యోగేంద్రస్య ప్రసాదేన! ముక్తో భవతి తత్ క్షణాత్ ॥**

భావము:: శ్రీ దత్తాత్రేయునిని శుచిగా ఏడు మారులు ధ్యానము చేసిన ఆ యోగీంద్రుని అనుగ్రహముచే తక్షణమే విముక్తి లభించును.

**10. బందిగ్రాహగృహీతో వా! బంధనాగార సంస్థితః!**

**బద్ధశ్చ నిగుడైర్దుఃఖీ ! నానాబాధాన్వితో పి వా॥**

భా: రాజులచే చెరసాల లో బంధింపబడిన వాడు, గొలుసులచే కట్టివేయబడినవాడు , నిత్యము దుఃఖములను అనుభవించేవారు, అనేక రకములైన బాధలువున్నవారు, విముక్తులు అగుదురు.

**11. స్తోత్రమేకం కిమస్యత్ర! శుచిః ప్రయతమానసః!**

**సప్త వారం జపేన్నిత్యయం ! సప్తరాత్రాత్ప్రముచ్యతే॥**

భావము:: ఏకాగ్రతతో,శుచితో ఒక్క స్తోత్రమైనను ఏడు వారములు గాని, ఏడు రాత్రులు గాని జపించిన సమస్త బాధల నుంచి విముక్తుడగును.

**12. బహునాత్ర కిముక్తేన! శ్లోక మేకమథాపి వా!**

**శృణ్వఞ్జపన్వా మనుజః ! శుద్ధో భక్త్యా న సంశయః ॥**

భా: అంత ఎందుకు, ఏ ఒక్క శ్లోకమైనను శుద్ధి తో, భక్తి తో వినినను, జపించినను మనుష్యుడు బంధవిముక్తుడగుటలో సందేహము లేదు

# దత్త స్తుతి

(విష్ణుదత్తుడు చేసిన దత్త స్తుతి)

దత్తాత్రేయుని పిత్రు స్థానమున కూర్చుండపెట్టి శాస్త్రోక్తముగా శ్రాద్ధము పెట్టిన తరువాత, స్వామి తృప్తి చెందెను. నీకు నాశనము లేని ఫలము కలిగినదని స్వామి చెప్పగా, సాష్టాంగనమస్కారములు చేసి విష్ణుదత్తుడు ఈ విధముగా స్తుతించెను

**1. దత్తాత్రేయం హరిం కృష్ణం! ఉన్మాదం ప్రణతోస్మ్యహమ్!**

**ఆనందదాయకం దేవం! మునిబాలం దిగంబరమ్॥**

భావము :: దత్త దేవుడు, అత్రిపుత్రుడు, విష్ణువు, కృష్ణుడు, అనందము చే ఉన్మత్తుడు, ఆనందమును ఇచ్చెడి  వాడు, ప్రణవస్వరూపుడు,మునిబాలుడు, దిగంబరుడు అయిన దత్తాత్రేయునికి నమస్కారించు చున్నాను.

**2. పిశాచరూపిణం విష్ణుం! వందేహం జ్ఞానసాగరం!**

**యోగినం భోగినం నగ్నం!అనఘాయాత్మజం కవిమ్ ॥**

భావము:: పిశాచరూపుడు, సర్వవ్యాపకుడు,జ్ఞానసముద్రుడు, యోగి, భోగి, దిగంబరుడు, అనసూయా పుత్రుడు, సర్వజ్ఞుడు అయిన స్వామికి నమస్కారము.

**3. భోగ మోక్షప్రదం వందే! సర్వదేవ స్వరూపిణం!**

**ఉరుక్రమం విశాలాక్షం! పరమానంద విగ్రహం ॥**

భావము:: భోగమోక్షములను ఇచ్చువాడు, సర్వ దేవస్వరూపుడు, గొప్ప పరాక్రమము కలవాడు, విశాలమైన కన్నులు కలవాడు, పరమానందమే శరీరముగా కలవాడవు అగు నీకు నమస్కారము.

**4. వరదందేవదేవేశం వందే! కార్తవీర్యవరప్రదం !**

**నానారూపధరం హృద్యం! భక్త చింతామణిం గురుమ్ ॥**

భావము :: దేవదేవులకు ప్రభువైన వాడవు, వరములిచ్చువాడవు, కార్తవీర్యునికి అనేక వరములు ఇచ్చినవాడవు, నానారూపములు ధరించెడి వాడవు, హృదయమునకు ఇష్టుడైనవాడవు, భక్తులకు చింతామణి లాంటి వాడవు, గురువైన నీకు నమస్కారము.

**5. విశ్వవంద్యపదాంబోజం! యోగి హృత్పద్మవాసినమ్!**

**ప్రణతార్తిహరం గూఢం! కుత్సితాచార చేష్టితమ్॥**

భావము:: విశ్వములోని జనులందరిచే నమస్కరింపదగిన పాదపద్మాలు కలవాడవు, యోగుల హృదయములందు నివశించెడివాడవు,నమస్కారించు వారి బాధలను పోగొట్టేవాడవు, రహస్యంగా వుండెడి వాడవు, విచిత్రమైన ఆచారము, చేష్టలు కలవాడవు అయిన దత్తాత్రేయునికి నమస్కారములు.

**6. మితాచారం మితాహారం! భక్ష్యా భక్ష్య వివర్జితమ్!**

**ప్రమాణం ప్రాణనిలయం! సర్వాధారం నతోస్మ్యహం ॥**

భావము:: మితమైన ఆచారము, ఆహారం కలిగినవాడు, తినతగిన ,తినకూడని ఆహారము అనే దంద్వమును విడిచిన వాడవు ( ఆహారం మీద ఇష్టం, అయిష్టం లేని వాడు), అన్నిటికీ ప్రమాణం అయిన వాడు, అందరిలో ప్రాణముల రూపంలో నివశించుచూ, సర్వమునకు ఆధారమైనవాడవగు ఓ దత్త ప్రభో! నీకు నమస్కారము.

**7. సిద్ధసాధక సంసేవ్యం! కపిలం కృష్ణ పింగళం!**

**విప్రవర్యం వేదవిదం! వేదవేద్యం వియత్సమమ్॥**

భావము:: సిద్ధులు, సాధ్యులు, భక్తులు అందరిచే సేవించబడేవాడు , చిత్రమైన వర్ణములు కలిగినవాడవు, నల్లని, పచ్చని రూపములు కలిగిన వాడు, విప్రులలో శ్రేష్ఠమైనవాడవు, వేదములు తెలిసినవాడవు, వేదములచే తెలియతగిన వాడవు, ఆకాశముతో సమానమైన వాడవు అగు నీకు నమస్కారము.

**8. పరాశక్తి పదాశ్లిష్టం! రాజరాజ్యప్రదం శివమ్!**

**శుభదం సుందరగ్రీవం! సుశీలం శాన్త విగ్రహమ్॥**

భావము:: పరాశక్తితో కూడిన వాడు,రాజరాజ్యములను ఇచ్చువాడు, మంగళ స్వరూపుడు,,శుభములు ఇచ్చువాడు,సుందరమైన కంఠం కలవాడు, మంచి స్వభావం కలిగిన వాడు, శాంతస్వరూపుడు అయిన దత్తాత్రేయునికి నమస్కారించు చున్నాను.

**9. యోగినం రామయాస్పృష్టం! రామా రామం రమాప్రియం!**

**ప్రణతోస్మి మహాదేవం! శరణ్యం భక్తవత్సలం ॥**

భావము:: యోగిఅయిన వాడు, లక్ష్మిదేవి తో కూడిన వాడు, లక్ష్మీ ప్రియుడు, మహాదేవుడు, రక్షకుడు, భక్తులయందు వాత్సల్యము కలిగిన వాడవైన నీకు నమస్కారము.

**10. వీరం వరేణ్యమృషభం! వృషాచారం వృషప్రియమ్!**

**అలిప్తమనఘం మేధ్యం! అనాదిమగుణం పరమ్ ॥**

భావము:: వీరుడు, ప్రార్ధనీయుడు,శ్రేష్ఠమైనవాడు, శ్రేష్ఠమైన ఆచారము కలవాడు, వృషప్రియుడు, దేనితో సంబంధము లేనివాడు, పాపములేనివాడు, ఆది లేనివాడు, నిర్గుణుడు అయిన స్వామికి నమస్కారము.

**11. అనేకమేక మీశానం! అనంతమనికేతనమ్ !**

**అధ్యక్ష మసురారాతిం ! శమం శాంతం సనాతనమ్॥**

భావము:: అనేక రూపములలో వున్న ఏక స్వరూపుడు, ఈశానుడు, నాశనము లేనివాడు, అందరికీ ప్రభువు, రాక్షసులకు శత్రువు, అనంతుడు, శమస్వరూపుడు, శాంతుడు, సనాతనుడు అయిన స్వామికి నమస్కారము.

**12. గుహ్యం గభీరం గహనం! గుణజ్ఞం గహ్వరప్రియమ్!**

**శ్రీదం శ్రీశం శ్రీనివాసం! శ్రీవత్సాంకం పరాయణమ్॥**

భావము:: రహస్యమైనవాడు, లోతైన భావములు కలవాడు, దొరకనివాడు,గుహయందు ఇష్టము కలవాడు, లక్ష్మి ని ఇచ్చువాడు, లక్ష్మి నివాసుడు, శ్రీవత్సమను పుట్టుమచ్చ కలిగినవాడు, పరబ్రహ్మమే గతిగా కలిగిన స్వామికి నమస్కారము.

**13. జపంతం జపతాం వంద్యం! జయంతం విజయప్రదమ్!**

**జీవనం జగతః సేతుం! జానానమ్ జాతవేదసమ్॥**

భావము:: జపించువారిలో జపించువాడును,జపస్వరూపుడు, నమస్కారింపతగిన వాడు,జయ స్వరూపుడు, విజయాలను ఇచ్చువాడు, జగత్తుకు జీవనం అయిన వాడు, అన్నిటి ఎరుక కలవాడు, జగత్తు కు సేతువైనవాడు, అగ్ని అయిన వాడు అయిన స్వామికి నమస్కారము.

**14. యజ్ఞమిజ్యం యజ్ఞభుజం! యజ్ఞేసం యాజకం యజుః!**

**యష్టారం ఫలదం వందే! సాష్టాంగం పరయా ముదా॥**

భావము:: యజ్ఞస్వరూపుడు,యజ్ఞమున ప్రార్థింపతగినవాడు, యజ్ఞమున హవిస్సులను తినువాడు, యజ్ఞములకు ప్రభువైన వాడు, యజుర్వేద స్వరూపుడైనవాడు, సోమయాజి అయిన వాడు, యజ్ఞ ఫలము లను ప్రసాదించు వాడు, అయిన దత్తాత్రేయునికి పరమ సంతోషంతో సాష్టాంగ పడి నమస్కారించున్నాను .

## స్వామి సమర్థ

**1.సద్గురు నాథా హాత జోడీతో అంత నకో పాహూ!**

**ఊకలునీ మనీచే హితగుజ సారే వద కవణ్యా దావూ ॥**

భా॥ ఓ!సద్గురు నాథా! నన్ను మరవద్దు అని చేతులు జోడించి వేడుకుంటున్నాను. నా హృదయంలో వ్యక్తం అవుతున్న భావనలు ఎవరికి విన్నవించను.

**2. నిశీదినీ శ్రీమసి మమ హితార్థ తూ కితీ తుజ శీణ దేఊ!**

**హృదయీ వససి పరీ నచ దిససీ కైసే తుజ పాహూ ॥**

భా!!రాత్రి,పగలు మా హితం,ఉన్నతి కోసం మీరు ఎంతో శ్రమతో కష్టపడుతున్నారు. నా హృదయం లోనే నివసించే మీరు నాకు దయతో ప్రత్యక్షం అవ్వండి.

**3.ఉత్తీర్ణ నహ్వే తుజ ఉపకార జరీ తను తుజ వాహూ!**

**బోధుని దావిసీ ఇహపర నశ్వర మనీ ఉరలా బాఊ ॥**

భా!!నాకు ఆధ్యాత్మికంగా ఉత్తీర్ణం అనే ఉపకారం చేసే మీకు నా శరీరం సమర్పిస్తున్నాను. నాకు ఇహ పరములు,శరీరం అశాశ్వతం అనే జ్ఞానమును నాకు బోధించండి.

**4.కోణ కుఠీల మీ కవణ కార్య మమ జనీ కైసా రాహూ!**

**కరీ మజ ఏసా నిర్భయ నిశ్చల సమ సకలా పాహూ ॥**

భా ॥ నేను ఎవరో,ఎక్కడి నుంచి వచ్చానో,ఏ కార్యం చేయాలో కూడా తెలియదు. నాకు నిర్భయ, నిశ్చలత్వం ప్రసాదించి అన్నింటినీ అనుగ్రహించండి.

**5.అజాణ హతబల భ్రమిత మనిచీ తలమల కశీ సాహూ!**

**నిరసూన మాయా దావీ అనుభవ ప్రచితీ నకో పాహూ ॥**

భా॥ నేను ఏమితెలియని అమాయక, బలంలేని, చపలచిత్తము కలిగిన ఏమి తెలియని బాలుడను. నా భ్రమ అనే మాయని నశింపజేసి నా ఓర్పును పరీక్షించకుండా దయచేసి సరిఅయిన మార్గం తెలియజేయండి.

# శ్రీ దత్త గుహ్య చతుర్దశనామావళి

**1. నామమంత్రాస్త్య జప్యాః! భక్తి మత్యా సదాంగ వై!**

**వరదః కార్తవీర్యాది! రాజరాజ్యప్రదోనఘః॥**

భావము:: శివుడు పార్వతికి ఎల్లప్పడూ జపించితగిన దత్త నామములు చెప్పెను. 1.వరదుడు 2. కార్తవీర్యాదులకు రాజరాజ్యములను ఇచ్చినవాడు, 3. అనఘుడు.

**2. విశ్వాశ్లాఘ్యో మితాచారో! దత్తాత్రేయో మునీశ్వరః!**

**పరాశక్తిపదాశ్లిష్టో ! యోగానందః సదోన్మదః ॥**

భావము:: 4. విశ్వశ్లాఘుడు 5. అమితాచారుడు 6. దత్తాత్రేయుడు 7.మునీశ్వరుడు 8. పరాశక్తి పదాశ్లిష్టుడు 9.యోగానందుడు 10. సదోన్మదుడు.

**3. సమస్త వైరి తేజోహృత్! పరమామృత సాగరః !**

**అనసూయా గర్భరత్నం! భోగమోక్షసుఖప్రదః ॥**

భావము:: 11. సమస్త వైరి తేజోహృత్తు 12. పరమామృత సాగరుడు 13. అనసూయా గర్భరత్నము 14. భోగమోక్షసుఖ ప్రదుడు.

**4. నామాన్యేతాని దేవస్య! చతుర్దశ జగద్గురోః!**

**హరేర్దత్తాభిధానస్య ! జప్తవ్యాని దినే దినే ॥**

భావము:: ఓ పార్వతి! ఈ పద్నాలుగు నామములు జగద్గురువు, విష్ణువు,అగు దత్త స్వామికి సంబంధించినవి. ప్రతి దినము మూడు పూటలా జపించతగినవి.

**5. సహస్ర నామ జాప్యస్య! యదిచ్ఛసి ఫలం శుభమ్!**

**ప్రియాయై ప్రేమగర్భిణ్యై! ఇత్యుక్తం శంభునా స్వయమ్ ॥**

భావము:: సహస్ర నామములతో పూజించతగు ఏ స్వామి కలడో ఆ దత్త స్వామి యొక్క శుభమైన అనుగ్రహ ఫలము కలుగుటకు ఈ పద్నాలుగు నామములు జపించివలసినదని శివుడు స్వయంగా ప్రేమతో పార్వతికి చెప్పెను.

## దత్త మాలా మహామంత్రము

ఓం..శ్రీ గణేశాయ నమః.. అధ: దత్తమాలా మహామంత్రము, అస్యశ్రీ దత్తాత్రేయ మాలా మంత్రస్య: సదాశివ రుషి..అనుష్టుప్ చందః, శ్రీ దత్తాత్రేయో దేవతా ; ద్రాం బీజం, నమః ఇతి శక్తిః దత్తాత్రేయాయేతి కీలకం. మమ అజ్ఞాన నివృత్తి ద్వారా , జ్ఞాన వైరాగ్య చతుర్విధ పురుషార్థ సహిత అభీష్ట కామనా సిధ్యర్థే జపే వినియోగః

**పార్వత్యువాచ.:** మాలా మంత్రం మమ బ్రూహి ప్రియా యస్మాదహంతవ

**శ్రీ ఈశ్వర ఉవాచ:** శ్రుణు దేవి ప్రవక్షామి మాలా మంత్ర మనుత్తమం

ఓం నమో భగవతే దత్తాత్రేయాయ, స్మరణ మాత్ర సంతుష్టాయ, మహా భయ నివారణాయ, మహా జ్ఞాన ప్రదాయ, చిదానందాత్మనే, బాలోన్మత్త పిశాచవేశాయ, మహాయోగినే, అవధూతాయ, అనసూయానంద వర్ధనాయ, అనఘాయ, ఆనంద వర్ధనాయ, అత్రిపుత్రాయ,సర్వకామ ప్రదాయ

ఓం- భవబంధ మోచనాయ, ఆం- అసాధ్య బంధనాయ, హ్రీం -సర్వ భూతిదాయ,

క్రోం- అసాధ్యాకర్షణాయ, ఐం- వాక్ప్రదాయ, క్లీం- జగత్రయ వశీకరణాయ,

సౌ-;సర్వమనఃక్షోభణాయ, శ్రీం - మహా సంపత్ప్రదాయ, గ్లీం -భూమండలాధిపత్యాయ

ద్రాం- చిరంజీవినే, వషట్ వశీకురు వశీకురు, వౌషదా కర్షయా కర్షయ,

హుం విద్వేషయ విద్వేషయ, ఫట్ ఉచ్చాటయ ఉచ్చాటయ, ఠః ఠః-స్తంభయ స్తంభయ

ఖేం ఖేం -మారయ మారయ, నమస్సంపన్నాయ సంపన్నాయ ,

స్వాహా పోషయ పోషయ, పరయంత్ర పరమంత్ర పరతంత్రాణి ఛింది ఛింది

గ్రహన్నివారయ నివారయ, వ్యాధీన్ వినాశయ వినాశయ, దుఖం హరహర

దారిద్ర్యం విద్రావయ విద్రావయ, దేహం పోషయ పోషయ, చిత్తం తోషయ తోషయ

సర్వ మంత్ర స్వరూపాయ, సర్వ యంత్ర స్వరూపాయ, సర్వ తంత్ర స్వరూపాయ

సర్వ పల్లవ స్వరూపాయ, ఒం నమో మహా సిద్ధాయ స్వాహా ,

## శ్రీ దత్త మాలా మంత్రః భావం

ఓం భగవాన్ దత్తాత్రేయునికి నమస్కారం.తలచిన వెంటనే తృప్తి చెందు వాడు,మహా భయాలను నివారించు వాడు,మహా జ్ఞానంను ప్రసాదించు వాడు,బాలునిగా,ఉన్మత్తుని గా(పిచ్చివానిగా),పిశాచి వేషంలో వుండేవారు,మహాయోగి,అవధూత,అనసూయకు మహా అనందం ఇచ్చువాడు,అత్రి పుత్రుడు,అన్ని కోరికలు ప్రాసాదించువాడు ,చావు,పుట్టుక అనే భవ బంధాల నుంచి విముక్తి ప్రసాదించే వారు,అసాధ్యములను సాధన ద్వారా సాధ్యం చేయువాడు,హ్రీ-(హృదయము నుంచి అంతరాత్మను ప్రకశింప చేయువాడు,అన్నింటికి శక్తీ నిచ్చు వాడు,క్రాం –అసాధ్యంలను కూడా సాధ్యంచే ఆకర్షణ

చేయువాడు,ఐ౦-పదములను ఇచ్చువాడు,క్లి౦-త్రి భువనములను ఆకర్షించిన వాడు,సౌ:-అన్ని మనస్సులోని అందోళన ను దూరం చేయువాడు,శ్రీం –అన్ని సంపదలను ఇచ్చువాడు,గ్లౌం-భూమి మీద ఆధిపత్యం ప్రసాదించే వాడు,ద్రాం-ఎల్లపుడూ జీవించేవారు,వషట్-వశం చేసుకోను వాడు,వౌషట్-ఆకర్షించు వాడు,హం-ద్వేషం ను ధిక్కరి౦చు వాడు,ఫట్-పైకి లేపువాడు (అభివృద్ధిలో)ఠ::ఠ:-స్థంబింప చేయువాడు,ఖే౦ ఖే౦-మరణం విధించు వాడు,నమః-సంపద నిచ్చువాడు,స్వాహా –పోషించువాడు,పర-ఇతరులదుస్ట మంత్రం,తంత్రం,యంత్రం లనునశింపజేసే వాడు,గ్రహ- గ్రహ దోషములు నివారించు వాడు, వ్యాధిని నివారించు వాడు,దుఖం హరించు వాడు,దేహం-పోషించువాడు,చితం-సంతోష పరచు వాడు,సర్వ మంత్ర స్వరూపుడు, సర్వ యంత్ర స్వరూపుడు,సర్వ తంత్ర స్వరూపుడు,సర్వ శుభ మొలకెత్తిన బీజముల స్వరూపం (ప్రాణ శక్తీ అంతర్గతం గా)ఓం నమో సిద్దాయ స్వాహా

## దత్త పురాణ అంతర్గత స్తోత్రం

**విష్ణుదత్తుడు చేసిన దత్త స్తుతి**

దత్తాత్రేయుని పిత్రు స్థానమున కుర్చోబెట్టి శాస్త్రోక్తముగా శ్రాద్ధము పెట్టిన తరువాత, స్వామి తృప్తి చెందారు. నీకు నాశనము లేని ఫలము కలిగినదని స్వామి చెప్పగా, సాష్టాంగనమస్కారములు చేసి విష్ణుదత్తుడు ఈ విధముగా స్తుతించారు.

1. **దత్తాత్రేయం హరిం కృష్ణం! ఉన్మాదం ప్రణతోస్మ్యహమ్!**

**ఆనందదాయకం దేవం! మునిబాలం దిగంబరమ్॥**

భావము :: దత్త దేవుడు, అత్రిపుత్రుడు, విష్ణువు, కృష్ణుడు, అనందము చే ఉన్మత్తుడు, ఆనందమును ఇచ్చె వాడు, ప్రణవస్వరూపుడు,మునిబాలుడు, దిగంబరుడు అయిన దత్తాత్రేయునికి నమస్కారించు చున్నాను.

2. **పిశాచరూపిణం విష్ణుం! వందేహం జ్ఞానసాగరం!**

**యోగినం భోగినం నగ్నం!అనఘాయాత్మజం కవిమ్ ॥**

భావము:: పిశాచరూపుడు, సర్వవ్యాపకుడు,జ్ఞానసముద్రుడు, యోగి, భోగి, దిగంబరుడు, అనసూయా పుత్రుడు, సర్వజ్ఞుడు అయిన స్వామికి నమస్కారము.

3. **భోగ మోక్షప్రదం వందే! సర్వదేవ స్వరూపిణం!**

**ఉరుక్రమం విశాలాక్షం! పరమానంద విగ్రహం ॥**

భావము:: భోగమోక్షములను ఇచ్చువాడు, సర్వ దేవస్వరూపుడు, గొప్ప పరాక్రమము కలవాడు, విశాలమైన కన్నులు కలవాడు, పరమానందమే శరీరముగా కలవాడవు అగు నీకు నమస్కారము.

4. **వరదందేవదేవేశం వందే! కార్తవీర్యవరప్రదం !**

**నానారూపధరం హృద్యం! భక్త చింతామణిం గురుమ్ ॥**

భావము :: దేవదేవులకు ప్రభువైన వాడవు, వరములిచ్చువాడవు, కార్తవీర్యునికి అనేక వరములు ఇచ్చినవాడవు, నానారూపములు ధరించెడి వాడవు, హృదయమునకు ఇష్టడైనవాడవు, భక్తులకు చింతామణి లాంటి వాడవు, గురువైన నీకు నమస్కారము.

5. **విశ్వవంద్యపదాంబోజం! యోగి హృత్పద్మవాసినమ్!**

**ప్రణతార్తిహరం గూఢం! కుత్సితాచార చేష్టితమ్॥**

భావము:: విశ్వములోని జనులందరిచే నమస్కరింపదగిన పాదపద్మాలు కలవాడవు, యోగుల హృదయములందు నివశించెడివాడవు,నమస్కారించు వారి బాధలను పోగొట్టేవాడవు, రహస్యంగా వుండెడి వాడవు, విచిత్రమైన ఆచారము, చేష్టలు కలవాడవు అయిన దత్తాత్రేయునికి నమస్కారములు.

**౬. మితాచారం మితాహారం! భక్ష్యా భక్ష్య వివర్జితమ్!**

**ప్రమాణం ప్రాణనిలయం! సర్వాధారం నతోస్మ్యహం ॥**

భావము:: మితమైన ఆచారము, ఆహారం కలిగినవాడు, తినతగిన ,తినకూడని ఆహారము అనే దంద్వమును విడిచిన వాడవు ( ఆహారం మీద ఇష్టం, అయిష్టం లేని వాడు), అన్నిటికీ ప్రమాణం అయిన వాడు, అందరిలో ప్రాణముల రూపంలో నివశించుచూ, సర్వమునకు ఆధారమైనవాడవగు ఓ దత్త ప్రభో! నీకు నమస్కారము.

**7. సిద్ధసాధక సంసేవ్యం! కపిలం కృష్ణ పింగళం!**

**విప్రవర్యం వేదవిదం! వేదవేద్యం వియత్సమమ్॥**

భావము:: సిద్ధులు, సాధ్యులు, భక్తులు అందరిచే సేవించబడేవాడు , చిత్రమైన వర్ణములు కలిగినవాడవు, నల్లని, పచ్చని రూపములు కలిగిన వాడు, విప్రులలో శ్రేష్ఠమైనవాడవు, వేదములు తెలిసినవాడవు, వేదములచే తెలియతగిన వాడవు, ఆకాశముతో సమానమైన వాడవు అగు నీకు నమస్కారము.

**౮. పరాశక్తి పదాశ్లిష్టం! రాజరాజ్యప్రదం శివమ్!**

**శుభదం సుందరగ్రీవం! సుశీలం శాన్త విగ్రహమ్॥**

భావము:: పరాశక్తితో కూడిన వాడు,రాజరాజ్యములను ఇచ్చువాడు, మంగళ స్వరూపుడు,,శుభములు ఇచ్చువాడు,సుందరమైన కంఠం కలవాడు, మంచి స్వభావం కలిగిన వాడు, శాంతస్వరూపుడు అయిన దత్తాత్రేయునికి నమస్కారించు చున్నాను.

**౯. యోగినం రామయాస్పృష్టం! రామా రామం రమాప్రియం!**

**ప్రణతోస్మి మహాదేవం! శరణ్యం భక్తవత్సలం ॥**

భావము:: యోగిఅయిన వాడు, లక్ష్మిదేవి తో కూడిన వాడు, లక్ష్మీ ప్రియుడు, మహాదేవుడు, రక్షకుడు, భక్తులయందు వాత్సల్యము కలిగిన వాడవైన నీకు నమస్కారము.

**౧౦. వీరం వరేణ్యమృషభం! వృషాచారం వృషప్రియమ్!**

**అలిప్తమనఘం మేధ్యం! అనాదిమగుణం పరమ్ ॥**

భావము:: వీరుడు, ప్రార్ధనీయుడు,శ్రేష్ఠమైనవాడు, శ్రేష్ఠమైన ఆచారము కలవాడు, వృషప్రియుడు, దేనితో సంబంధము లేనివాడు, పాపములేనివాడు, ఆది లేనివాడు, నిర్గుణుడు అయిన స్వామికి నమస్కారము.

**౧౧. అనేకమేక మీశానం! అనంతమనికేతనమ్ !**

**అధ్యక్ష మసురారాతిం ! శమం శాంతం సనాతనమ్॥**

భావము:: అనేక రూపములలో వున్న ఏక స్వరూపుడు, ఈశానుడు, నాశనము లేనివాడు, అందరికీ ప్రభువు, రాక్షసులకు శత్రువు, అనంతుడు, శమస్వరూపుడు, శాంతుడు, సనాతనుడు అయిన స్వామికి నమస్కారము.

**12. గుహ్యం గభీరం గహనం! గుణజ్ఞం గహ్వరప్రియమ్!**

**శ్రీదం శ్రీశం శ్రీనివాసం! శ్రీవత్సాంకం పరాయణమ్॥**

భావము:: రహస్యమైనవాడు, లోతైన భావములు కలవాడు, దొరకనివాడు,గుహయందు ఇష్టము కలవాడు, లక్ష్మి ని ఇచ్చువాడు, లక్ష్మి నివాసుడు, శ్రీవత్సమను పుట్టుమచ్చ కలిగినవాడు, పరబ్రహ్మమే గతిగా కలిగిన స్వామికి నమస్కారము.

**13. జపంతం జపతాం వంద్యం! జయంతం విజయప్రదమ్!**

**జీవనం జగతః సేతుం! జానానమ్ జాతవేదసమ్॥**

భావము:: జపించువారిలో జపించువాడును,జపస్వరూపుడు, నమస్కారింపతగిన వాడు,జయ స్వరూపుడు, విజయాలను ఇచ్చువాడు, జగత్తుకు జీవనం అయిన వాడు, అన్నిటి ఎరుక కలవాడు, జగత్తు కు సేతువైనవాడు, అగ్ని అయిన వాడు అయిన స్వామికి నమస్కారము.

**14. యజ్ఞమిజ్యం యజ్ఞభుజం! యజ్ఞేసం యాజకం యజుః!**

**యష్టారం ఫలదం వందే! సాష్టాంగం పరయా ముదా॥**

భావము:: యజ్ఞస్వరూపుడు,యజ్ఞమున ప్రార్థింపతగినవాడు, యజ్ఞమున హవిస్సులను తినువాడు, యజ్ఞములకు ప్రభువైన వాడు, యజుర్వేద స్వరూపుడైనవాడు, సోమయాజి అయిన వాడు, యజ్ఞ ఫలములను ప్రసాదించు వాడు, అయిన దత్తాత్రేయునికి పరమ సంతోషంతో సాష్టాంగ పడి నమస్కారించున్నాను .

## సహ్యాద్రి పర్వత వర్ణన

యోగులందరికి గురువైనటు వంటి వాడు, జ్ఞానవిజ్ఞాన మూర్తి అయిన దత్తస్వామి, తన నివాసముగా గల సహ్యాద్రి పర్వతము నందు సుఖముగా కూర్చుని వుండెను.విశ్వములోని సమస్త ప్రాణులు నమస్కరింప దగిన పాదపద్మాలు కలవాడు, విశ్వమునకు ఉపకరించువాడు, ప్రపంచమునకు ఈశ్వరుడు, పురుషరూపమును ధరించినవాడు, హృదయమునకు ఇష్టమైన రూపమును ధరించి ప్రకాశించుచుండువాడు,పరబ్రహ్మ, ఈశ్వరుడు,యోగి అయిన దత్త స్వామి వద్దకు,ఆత్మసుఖము, బ్రహ్మజ్ఞానము తెలుసుకొనుటకు మహిష్మతీ పట్టణ రాజు అయిన కార్తవీర్యార్జునుడు వచ్చెను.

**1. సహస్రబాహుస్తేజస్వీ! దృప్త క్షత్రియ మర్దనః!**

**ధనుర్ధితీయస్సహ్యాద్రిం! అర్జునః పర్యపశ్యత ॥**

భావము:: సహస్ర భుజములు కలవాడును, తేజస్సు కలవాడు, అహంకరించిన రాజుల నందరినీ జయించినవాడు ధనస్సు సహాయముతో ఆ రాజు సహ్యాద్రిని చూడగానే ఇలా కనిపించెను.

**2. చూతైః ప్రియులైః పనసైః! ఆమ్రైరామ్రాతకైరసపి!**

**ఖర్జూరైర్బీజపూరైశ్చ! నారంగైః పూగకేతకైః॥**

భావము:: మామిడి చెట్లు, ప్రియాల వృక్షములు పనస చెట్లు, తీయమామిడి చెట్లు నల్లజీడి చెట్లు, ఖర్జూరములు,జామి చెట్లు నారింజలు, పోక చెట్లు తో సహ్యాద్రి ప్రాంతము ప్రకాశించుచున్నది.

**3. నారికేళైశ్చ దాడింబైః ! జంబ్వి క్షామలకైః తథా!**

**ద్రాక్షావలీ లవంగైలా! మరీచవనసంవృతమ్॥**

భావము:: కొబ్బరి చెట్లు, దానిమ్మ చెట్లు, నేరేడు చెట్లతో, చెఱకు, ఉసిరి చెట్లు, ద్రాక్ష, లవంగ మరియు మిరియపు తీగలతో ప్రకాశించు చుండెను.

**4. ఇక్షు దండ సమాకీర్ణం! కదలీఖండమండితమ్ !**

**కుముదోత్పలకల్హార! శతపత్రశ్రియాన్వితైః ॥**

భావము:: చెరుకు కర్రలతోను, అరటితోటలతోను, ప్రకాశించుచు ఆ స్వామి ఉన్న సహ్యాద్రి పర్వతము చూచుటకు ఆహ్లాదకరమైనదిగా వుండెను.కలువలు, పద్మములు,ఎర్ర కలువలు, శతపత్రములు మొదలగు వాటితో సరస్సులు మిక్కిలి ప్రకాశించుచుండెను.

**5. హంసకారండవాకీర్ణైః! బకచ్రక్రాహ్వాసారసైః!**

**మత్స్య కచ్ఛపసంచార! చలత్పద్మరజోంకితైః ॥**

భావము:: హంసలు, కారండవములు, మొదలగు జలపక్షులతో నిండిన సరస్సులు, అట్లే కొంగలు, చక్రవాక పక్షులు, బెగ్గురు పక్షులు ( అడవి కొంగలు ) మొదలగు వాటితో కూడి, చేపలు, తాబేళ్ళ

సంచారములతో పద్మ ముల పుప్పాడి కదులుచుండగా సహ్యాద్రి అందలి సరస్సులు

ప్రకాశించుచుండెను.

**6. శీతలామృతమృష్టాద్భిః ! కాసారైః సర్వతోవృతమ్!**

**బకులైః పారిజాతైశ్చ ! నాగపున్నాగచంపకైః ॥**

భావము:: చల్లనైన, అమృతమయమైన, స్వచ్ఛమైన నీటితో నిండిన సరస్సులతో కూడి సహ్యాద్రి వనము

విరాజిల్లుచుండెను. పొగడలు, పారిజాతములు, నాగ,పున్నాగ, చంపకములు మొదలగు పూలచెట్లతో

నిండి యుండెను.

**7. మాధవీమల్లికాభిశ్చ ! జాతియూతిభిరావృతమ్ !**

**మందారైః కోవిదారైశ్చ ! చందనైః రక్తచందనైః ॥**

భావము:: మాలతి, మల్లిక, జాజి, మందారము, కోవిదారము( కాంచనము), రక్తచందన వృక్షములు,

చందన వృక్షములు మొదలగు  వాటితో, సుగంధభరితమై దత్త స్వామి నివసిస్తున్న ఆ ప్రదేశము

ప్రకాశించు చున్నది.

**8. కృష్ణాగరువనైః! దేవదారుభిః శ్రీ ఫలరైపి!**

**నానారణ్యమృగప్రాంతైః ! దాంతైః శాంతైర్దయాన్వితైః॥**

భావము:: నల్లని మంచి గంధముల వనములతోను, దేవదారు వృక్షములతోను, మారేడు చెట్లతోను,

ఓర్పుగల ,శాంతముగల, దయగల మృగములు నివశించు ప్రాంతములతోను ఆ దత్తాత్రేయ స్వామి

ఆశ్రమము ప్రకాశించినది.

**9. ఉత్సృజ్య దుస్త్యజం వైరం! చాపల్యం జాతి సంభవమ్!**

**మునియూధైరివాక్షోభ్యైః ! సేవితం సర్వ తోదిశమ్॥**

భావము:: శత్రుత్వము కల మరియు విరుద్ధ స్వభావం కలిగిన జంతువులు తమ శత్రుత్వము వీడి

మునుల వలె శాంతములై వున్న జంతువులతో కూడిన ఆ ఆశ్రమ అన్ని దిక్కుల ప్రకాశించినది.

**10. మత్తభ్రమర సంఘుష్టం! మత్త కోకిల కూజితమ్!**

**మత్త బర్హినటాటోపం! మత్త మాతంగ వీజితమ్ ॥**

భావము:: మదించిన తుమ్మెదల ఝుంకారములతో, మదించిన కోకిల కూహూ నాదములతో,

మదించిన నెమళ్ళ నాట్యములతో, మదించిన ఏనుగులతో ఆ ప్రదేశము విస్తరించి వున్నది.

**11.. సింహవ్యాఘ్ర మహానాద! ప్రతినాది తదిక్తటమ్!**

**సిద్ధ చారణ గంధర్వ ! విధ్యాధరవరోప్సరైః॥**

భావము:: ఒకవైపు సింహములు, పెద్దపులుల పెద్ద పెద్ద నాదములతో, మరోవైపు సిద్ధులు,

చారణులు,గంధర్వులు, విద్యాధరులు, అప్సరసల గానముతో ఆ గుహలు ప్రతిధ్వనించుచున్నవి.

**12. గీతమంగళ వాద్యాద్యైః! నృత్యంతమివ సర్వతః!**

**ఆశ్రమైర్ద్విజముఖ్యానాం! వేదఘోష నినాదితైః ॥**

భావము:: మరియు గీతములు,మంగళవాద్యములు,నాట్యములు, మునుల యొక్క నాదములతో ప్రతిధ్వనించుచున్న ఆశ్రములతో ఆ ప్రదేశము ప్రకాశించుచున్నది .

**13. హోమధూమసమాకీర్ణైః! శోభితం తత్ర తత్ర హ!**

**తస్మిన్ దేవేశమాసీనం! గుహాద్వారి సమే తటే ॥**

భావము:: హోమధూమములతో చుట్టబడిన ఆశ్రమద్వారమున, ఎగుడు దిగుడు లేని సమతల ప్రదేశంలో ఒక చోట స్వామి కూర్చుని వుండెను .

**14. నవపల్లవ సంశోభి! చూతపోతతలే శుభే!**

**పద్మముద్రాపదాంభోజం ! పద్మ చిహ్న పదాంబుజమ్॥**

భావము:: లేత చిగురుటాకులతో వున్న గున్నమామిడి చెట్లతో ప్రకాశించుచున్న ఆ ప్రదేశము నందు పద్మపుగుర్తులతో వున్న, పద్మములవంటి పాదములు కలిగిన దత్త స్వామి ప్రకాశించుచుండెను.

**15. నిమీలితాక్షం ధ్యాయంతం! యోగిధ్యేయాంఘ్రి పంకజమ్!**

**విలోక్య పరితుష్టాత్మా ! ప్రఫుల్ల వదనాంబుజః ॥**

భావము:: కనులు మూసుకుని ధ్యానించుచున్నట్టి, యోగులచే ధ్యానింపతగిన పాదపద్మములు కల ఆ దతస్వామిని చూచి వికసించిన ముఖపద్మము కలవాడైన కార్తవీర్యార్జునుడు సంతోషించెను.

## గురుచరిత్ర పుస్తకమునకు  ఇచ్చు హారతి

మూర్తిత్రయ గుణసారం నిర్గుణవిస్తారం ! షడ్గుణ పారావారం!

దుర్జన సంహారం ! భక్తప్రియ దాతారం! కల్పితపరిపారం !

మునిజన మానసహారం! నిగమాగమ సారం !

జయదేవ జయదేవ వందే గురు చరితం !

కృపయా మానసదురితం! మాముద్ధర త్వరితం!

శ్రీ పాద శ్రీ వల్లభ! యతివర కృతకృత్యం!

నరహరి భారతి !లీలా బ్రహ్మాదిక స్తుత్యం

కలిమలదాహక! మంగలదాయక ఫలనిత్యం!

పారాయణ దేహిమే పుస్తకమపి చిత్యం ! త్వందతలీలాసారం !

శృతి సకలాకారం! కాండయత్రయవిస్తారం! ప్రత్యయలంఘుకారం!

కల్పద్రుమ ఫలభారం! కల్పితదాతారం! పఠణామృత రసధారం!

భవభయపరిహారం! అగాథ శ్రీ గురుకరుణం! భూఇచ్ఛా తరణం!

జ్ఞానామృత రసభరణం! జడజీవోద్ధరణం!

భక్త్యాకృతమపి స్మరణం! తాపత్రయహరణం!

నియమారాధిత!  మహిమా మోక్షశ్రీవర్ణం!

శ్రీ గురు కరుణాకృత్యం! సిద్ధేశ్వర గీతం!

శారద గంగాధర సుత !మధితం నవనీతం!

భావికభక్తప్రియకర కృతలోక కదంతం !

తద్వత శేషం వాంఛిత సుఖ హరిహర చిత్తం ॥జయదేవ॥

## శ్రీ దత్తబావనీ

1. జయ యోగీశ్వర దత్త దయాళ! తూ జ ఏక్ జగమాం ప్రతిపాళ ॥

2. అత్రనసూయ కరి నిమిత్త ! ప్రగట్యో జగకారణ నిశ్చిత ॥

భావము 1::జయయోగీశ్వర దత్త దయళు!

సంసారము నుంచి తరింప జేయ పాలకులు మీరు!!

భావం::2 హే!యోగీశ్వర దత్త దయాళు ప్రభూ!మీకు జయం జయము. ఈ జగత్తు నుంచి రక్షించువారు మీరు ఒక్కరే!అత్రి ఋషి,అనసూయలకు  నిమిత్త మాత్రంగా జగత్తులో కారణ భూతులై ప్రకటం అయ్యారు.

3. బ్రహ్మాహరిహరనో అవతార, శరణాగతనో తారణహార ॥

భావం :: మీరు బ్రహ్మ,విష్ణు,శంకరుల అవతారం.శరణాగతులకు తారకులు.

4. అంతర్యామి సతచితసుఖ! బహార సద్గురు ద్విభుజ సుముఖ॥

భావము::అంతర్యామి!సత్,చిత్,సుఖములు మిరే!బయటకు ద్వి భుజ,చిరునవ్వు మోముతో సద్గురు రూపంలో వున్నారు.

5. ఝోళీ అన్నపూర్ణ కరమాహ్య! శాంతి కమండల కర సోహాయ ॥

భావము:: మీ భుజమున వున్న జోలె సాక్షాత్ అన్నపూర్ణ దేవియే!మీ చేతి కమండలం శాంతికి ప్రతీక.

6. క్యాయ చతుర్భుజ షడ్భుజ సార!అనంతబాహూ తు నిర్ధార ॥

భావము:: మీరు 4 భుజములు,6 భుజములు కలిగినా కూడా అంతరం లోపల అనేక స్వరూపాలుగా ప్రకటం అవుతున్నారు.

7. ఆవ్యో శరణే బాల అజాణ! ఉఠ దిగంబర చాల్యా ప్రాణ ॥

భా::అమాయక బాలుడిని అయిన నేను మిమ్మల్ని శరణు వేడుతున్నాను. హే!దిగంబరా!నా ప్రాణములు పోయేలా ఉన్నాయి. త్వరపడండి స్వామి.

8. సుణీ అర్జున కేరో సాద! రిఝ్యో పుర్వే తు సాక్షాత్ ॥

9. దిధీ రిద్ధి సిద్ధి అపార్!అంతే ముక్తి మహాపద సార ॥

8&9 భా::పూర్వం మీరు సహస్ర అర్జునునికి ప్రార్ధన కు ప్రసన్నలై రిద్ది, సిద్ధి శక్తులను ప్రసాదించారు.తర్వాత ముక్తిని ప్రసాదించారు.మహపద యోగం ప్రసాదించారు.

10. కిధో ఆజే కేమ విలంబ!తుజవిన ముజనే నా ఆలంబ ॥

భా ::మరి నా ప్రార్ధన పట్ల ఎందుకు ఆలస్యం చేస్తున్నారు. నాకు మీరు తప్ప వేరే ఆధారం లేదు కదా!

11. విష్ణుశర్మ ద్విజ తార్యో ఏమ! జమ్యో శ్రాద్ ధ్యాం దేఖీ ప్రేమ ॥

భా::విష్ణు శర్మ అనే బ్రాహ్మణుని ఇంట ప్రేమతో శ్రాద్ధ భోజనం చేసి వారిని ఉద్ధరించారు.

12. జంభదైత్యథీ త్రాస్యా దేవ!కిధీ హ్మేర తె త్యాం తతఖేవ॥

13. విస్తారీ మాయా దితి సుత! ఇంద్ర కరే హణాబ్యో తుర్త ॥

12.&13. భా:: జంభా రాక్షసుడు దేవతలను ఓడించినప్పుడు దేవతల స్త్రోత్రములకు సంతృప్తి చెంది రక్షించారు.అప్పడు మీ మయాతో ఇంద్రునికి రాక్షసులను జయించుటకు ప్రేరణ ఇచ్చారు.

14. ఏవీ లీలా క ఇ క ఇ సర్వ! కిధీ వర్ణవే కో తే శర్వ॥

భా::ఈ విధంగా అనేక లీలలు శంకర రూపంలో చేశారు. మీ లీలలు ఎవరు వర్ణించగలరు.

15. దోడ్యో ఆయు సుతనే కామ!కిధో ఏనే తే నిష్కామ ॥

భా::ఆయరాజు పుత్రుని రక్షించిఅతనికి కోరికలు లేని స్థితి ప్రసాదించారు.

16. బోధ్యా యదునే పరశురామ!సాధ్యదేవ ప్రహ్లాద అకామ ॥

భా::యదురాజు,పరశురాముడు,సాధ్యాదేవ,మరియు ప్రహ్లాదుని కి ఉపదేశం చేశారు.

17. ఏవీ తారీ కృపా అగాధ! కేమ సునే నా మారో సాద ॥

భా:: అలా అపారాకృపతో నన్ను క్షణాల్లో తరింపక ఎందుకు ఉపేక్షిస్తున్నారు?

18. దోడ అంత నా దేఖ అనంత!మా కర అధవచ శిశునే అంత ॥

భా:: హే!అనంత!త్వరగా రండి,సాధనలో గల ఈ బాలుని యొక్క ఆశలు దయచేసి అంతం చెయ్యద్దు.

19. జోఇ ద్విజ స్త్రీ కేరో స్నేహ! థయో పుత్ర తు నిస్సందేహ ॥

భా:: బ్రాహ్మణ స్త్రీ ప్రార్ధన మేరకు మిరే స్వయంగా ఆమెకు పుత్రుని గా జన్మించారు.

20. స్మతృగామీ కలికాళ కృపాళ! తార్యో ధోబి ఛేక గమార ॥

భా:: కలియుగంలో తలచిన వెంటనే ప్రత్యక్షం అయ్యే కృపాళ!సంసార కష్ట, నష్టాలు నివారించేందుకు రండి

21. పేట పిడథీ తార్యో విప్ర!బ్రాహ్మణ శేర ఉగార్యో క్షిప్ర ॥

భా:: ఉదర శూల రోగ గ్రస్థుడిని మీరు ఉద్దరించారు. వ్యాపార నిమిత్తం వచ్చిన బ్రాహ్మణుడిని కరుణించారు.

22. కరే కేమ నా మారో వ్హార!జో ఆణి గమ ఏకజ వార ॥

భా:: మరి దేవా! నన్ను ఎందుకు ఉద్ధరించడం లేదు, ఒక్కసారి మీ కరుణా పూరిత దృష్టి నాపై ప్రసరింపజేయండి

23. శుష్క కాష్ఠణే అంణ్యా పాత్ర! యథో కేమ ఉదాసిన అత్ర ॥

భా:: ఎండు పుల్లని చిగురింప జేసిన మీరు అఖండులు. నన్ను ఎందుకు ఉపేక్షిస్తున్నారు.

24.జర్జర వంధ్యా కేరాం స్వప్న !కార్య సఫల తే సుతనా కృత్స్న ॥

భా::హే దేవా !వృద్ధ వంధ్య స్త్రీకి పుత్రుని ప్రసాదించి ఆమె మనోరధం తీర్చారు. నాకు ఎందుకు తీరడం లేదు.

25. కరి దుర బ్రాహ్మణనో కోఢ !కిధా పురణ ఏనా కోడ ॥

భా::దత్తాత్రేయ ప్రభో !బ్రాహ్మణ స్త్రీ సంతానం ప్రసాదించి ఆమె కోరిక తీర్చారు.

26. వంధ్యా భైంస్ దుఝవీ దేవ !హర్యు దరిద్రయ తే తతఖేవ ॥

భా:: కుష్ఠు రోగుకి విముక్తి కలిగించారు. గొడ్డు బఱ్ఱె కు పాలు ప్రసాదించి,అతని దరిద్రం దూరం చేశారు.

27. ఝూలర ఖాయీ రిఝుయే ఏమ !దీధో సువర్ణ ఘట సప్రేమ్ ॥

భా::బ్రాహ్మణుడిని ఇంట్లో భోజనం చేసి చిక్కుడు పాదు పీకి లంకె బిందె ప్రసాదించి అతనికి ఐశ్వర్యం ప్రసాదించారు.

28. బ్రాహ్మణ స్త్రీణో మృత భరతార !కిధో సంజీవన తే నిర్ధార్ ॥

భా ::బ్రాహ్మణ స్త్రీ కి మృతి చెందిన భర్తను జీవింప చేశారు.

29. పిశాచ పిడా కిధీ దూర !విప్రపుత్ర ఉఠాడ్యో శుర ॥

భా:: పిశాచ పడను దూరం చేసి,మృత బ్రాహ్మణడిని పునః జీవింప జేశారు

30. హరి విప్ర మజ అంత్యజ హాథ! రక్షో భక్తి త్రివిక్రమ తాత ॥

భా:: హే !మహాత్మా !చదువురాని వాని నోట వేదం పాలికించి, త్రివిక్రమ భారతి ని రక్షించారు

31. నిమేష మాత్రే తంతుక ఏక! పహోచ్యాడో శ్రీశైల దేఖ ॥

భా:: తంతకుడు అనే భక్తునికి క్షణ కాలంలో శ్రీ శైల యాత్ర దర్శింప జేశారు

32. ఏకీ సాథే ఆఠ స్వరూప ! ధరి దేవ బహురూప అరూప ॥

33. సంతోష్యా నిజభక్త సుజాత! ఆపి పరచాఓ సాక్షాత్ ॥

32.&33.భా:: హే ప్రభో !మీరు నిర్గుణులు.ఏ రూపము లేకపోయినా ఎనిమిది రూపములు ధరించి, ఒకే సమయంలో 8 భక్తుల ఇళ్లలో దర్శనం ప్రసాదించి ఆశీర్వదించారు.

34. యవనరాజని టాళీ పీడ! జాతపాతని తనే న చీడ ॥

భా:: హే దేవా !యవనుని శరీర వ్యాధిని దూరం చేసిన మీరు జాతి భేదం లేని శ్రేష్ఠులు. గొప్ప, తక్కువ అనే తారతమ్యం చూపని మహానుభావులు.

35. రామకృష్ణ రూపే తే ఏమ! కిథి లిలాఓ కయీా తేమ ॥

భా:: హే దత్త దిగంబరా !మీరు రామ, కృష్ణ అవతరాలలో అనేక లీలలు చూపారు

36. తార్యా పత్థర గణికా వ్యాధ! పశుపంఖిపణ తుజనే సాధ ॥

భా:: దత్తాత్రేయ ప్రభో!మీరు చర, అచర,పశు,పక్షాదులను ఉద్ధరించిన దయామయులు.

37. అధమ ఓధారణ తారూ నామ!గాత సరే న శా శా కామ ॥

భా:: మీ నామస్మరణ పాపులను పతితులుగా, అసాధ్యం ను సుసాధ్యం గా చేస్తుంది. కాని పని లేదు.

38. ఆధి వ్యాధి ఉపాధి సర్వ! టళే స్మరణమాత్రథీ శర్వ ॥

భా:: హే!శివ శంకర!మా అది,వ్యాధి,సర్వ కష్టాలు మీ నామస్మరణ తో తొలగిపోతాయి.

39. ముఠ చోట నా లాగే జాణ!పామే నర స్మరణే నిర్వాణ ॥

భా:: మీ నామస్మరణ తో దుష్ట శక్తి పనిచేయదు.

40. డాకణ శాకణ భైంసాసుర! భుత పిశాచో జంద అసుర ॥

41. నాసో మురీ దయీన తుర్త!దత్త ధున సంభాళతా ముర్త ॥

40&41 భా:: మీ నామము స్మరించి నంతనే శాఖినీ,డాకిని,మహిషాసుర, భూత,ప్రేత,పిశాచ, ఆసురులు ఏమి చెయ్యలేరు.

42. కరీ ధూప్ గాయే జే ఏమ!దత్తబావనీ ఆ సప్రేమ్ ॥

43. సుధరే తేణా బన్నే లోక!రహే న తేనే క్యాంయే శోక ॥

44. దాసి సిద్ధి తేనీ థాయ!దుఃఖ దారిద్రయ తేనా జాయ ॥

42,43,44 భా:: ఎవరు ప్రేమగా దీప,ధూప,నైవేద్యంతో దత్త బావనిని శ్రద్ధగా పఠిస్తారో వారికి ఈ లోకంలో ఆనందం,మోక్షం లభిస్తాయి.వారికి జీవితం దుఃఖ రాహిత్యం కలుగుతుంది. సిద్ధులు దాసులవుతాయి.దారిద్ర్యం ప్రాప్తించదు.

45. బావన గురు వారే నితి నేమ!కరే పాఠ బావన సప్రేమ ॥

46. యథావకాశే నిత్య నియమ!తేణే కధి నా దండే యమ ॥

45&46 భా:: మొత్తం 52 గురువారాలు నియమంతో 52 శ్లోకాలు ఎవరు తప్పక పఠిస్తారో వారికి అకాల మృత్యువు ఉండదు.

దత్తాత్రేయ ప్రభో!కిరాతకుడికి కూడా ముక్తి లభిస్తుంది.

47. అనేక రూపే ఏజ అభంగ! భజతా నడే న మాయా రంగ ॥

భా:: హే దత్తాత్రేయ దిగంబరా!మీరు అనేక స్వరూపాలలో కనపడుతున్నప్పటికిని మూల స్వరూపం ఒక్కటే. దత్త ప్రభో!మీ ఉపాసన మాయ,మోహము లను నాశనం చేస్తుంది

48. సహస్ర నామే నామి ఏక! దత్త దిగంబర అసంగ ఛేక్ ॥

భా:: దత్తాత్రేయ మీరు అనేక నామా లతో పిలవబడుతున్న కూడా మీరు ఒక్కరే,మరియు మాయా, మోహముల నుంచి స్వతంత్రులే.

49. వందూ తుజనే వారంవార! వేద శ్వాస తారా నిర్ధార ॥

భా :: హే ప్రభో !నేను మీకు మరల,మరల నమస్కరించు చున్నాను.నాలుగు వేదాలు మీ శ్వాస ద్వారానే ప్రకటమవుతున్నాయి.

50. థాకే వర్ణవతాం జ్యాం శేష !కోణ రాంక హుం బహుకృత వేష ॥

భా:: వెయ్యి నాలుకలు గల శేషుడే మీ కీర్తిని పొగడలేక అలసిపోయాడు. నేను ఎంత?

51. అనుభవ తృప్తిని ఉద్గార ! సుణి హంశే తే ఖాశే మార

భా:: దత్తబావని చదివిన ఆధ్యాత్మిక అనుభవం కలుగుతుంది.  నకారాత్మక దృష్టి తో చూసిన వాటి ఫలితాలు అనుభవించవలసిందే.

52. తపసి తత్వమసి ఏ దేవా! బోలో జయ జయ శ్రీ గురు దేవ ॥

॥ అవధూత చింతన గురుదేవ దత్త ॥

భా:: తపస్వి,నిర్గుణ, బ్రహ్మ స్వరూపుడు,దత్తాత్రేయుడు మాత్రమే. అందుకే జై దత్త !జై దత్త ! శ్రీ గురుదేవ దత్త అని స్వామిని స్మరిద్దాము.

## శ్రీ దత్తాత్రేయ ప్రాతః స్మరణం

1. ప్రాతః స్మరామి కరుణా వరుణా లయంతం!  శ్రీ దత్త మార్త వరదం వర దండహస్తం!
   సంతం నిజార్తి శమనం దమనం వినీత! స్వాంతర్గ తాఖిలమలం విమలం ప్రశాంతం ॥
2. ప్రాతర్భజామి భజదిష్ట వరప్రదంతం దత్త ప్రసాద సదనం వర హీరదంతం |
   కాంతం ముదాత్రి తనయం భవ మోక్ష హేతుం, సేతుం వృషస్య పరమం జగ దాది హేతుం॥
3. ప్రాతర్నమామి ప్రయతో నసూయా, పుత్రం స్వ మిత్రం యమితో నసూయా ,
   భూయాంస ఆప్తాప్త మిహార్త బంధుం, కారుణ్యసింధుం ప్రణమామి భక్త్యా॥
   లోకత్రయ గురోర్యస్తు ,  శ్లోకత్రయ మిదం పఠేత్,  శ్రీ దత్తాత్రేయ దేవస్య, తస్య సంసార ధీ! కుతః॥

ఇతి శ్రీ పప! శ్రీ వాసుదేవానంద సరస్వతి విరచితం

## మేలుకొలుపు

మేలుకో శ్రీ దత్త ! మేలుకో గురుదత్త మేలుకో! సద్గురు నాధమేలుకో |

శ్రీ కాశీ క్షేత్రమున మణికర్ణికా ఘట్టమున స్నానమునకు వేళాయెను లేరా | దత్తా తెల్లవారవచ్చేను ॥

నరసోబాపుర మందు నాణ్యముగ వెలసిన | ఔదంబర వాసా లేరా |

కోరి నీ భక్తులు సేవకొచ్చియున్నారు సేవ మాకివ్వను లేరా ... ॥దత్తా॥

గాణుగాపుర వాస | కొల్హాపురి భిక్షకొనుటకు నీవిపుడు లేరా !

స్వజనులు నీకు అభిషేకము చేతురు కరుణ బ్రోవను లేరా ॥దత్తా॥

త్రిమూర్తి రూపముతో త్రిగుణస్వభావముతో సిద్ధిదాయక నీవు లేరా

సాధువువై నీవు చక్కగ వెలిసితివి | సజ్జనకులతిలకా లేరా ॥దత్తా॥

శ్రీపాద శ్రీవల్లభ అవతారమెత్తి నీవు ! అభయ మొసగవలె లేరా

నర హరి నామముతో శాకవల్లి లాగి | భక్తులకు ఐశ్వర్యమొసగితివి లేరా॥దత్తా॥

నీ పాద సేవకు కాచి వేచియుండె | కరుణతో బ్రోవను లేరా

భక్తి, జ్ఞాన వైరాగ్యము లిచ్చి మము బ్రోవసమయమాయే లేరా ॥దత్తా॥

## హారతి

జయ దేవ జయదేవ జయ జయ సద్గురు దత్తా

హారతి ఇచ్చిన హరతి భవచింతా

త్రిగుణాత్మక దత్తా నీవే త్రిమూర్తి వి దత్తా,

తిభువన ఆధారా త్రిలోక దత్తా

నేతినేతి శబ్దమే సరియగు దత్తా

సుర మునియోగులు ధ్యానింతురు నిన్ను !!జయ దేవ!!

వెలుపల లోపల నీ వె కదా దత్తా

ఆభాగ్యులకు ఇది అందదు దత్తా

పరాత్పరుడవు పారమేది దత్తా

పుట్టు చావులు ఆంతమయ్యేను దత్తా ॥జయ దేవ!!

దత్త దత్త అనే ధ్యానము కలిగినది

మనసు హరించి ఉన్మ నమయ్యేను

నేను నువ్వు అనే భావం హరించిపోయే

జనార్దనుడు శ్రీదత్తుని ధ్యానమందు ఐక్యమాయే ॥జయ దేవ॥

1. జై జై హారతి శ్రీ ధరనే భయ హర మూర్తి గురువర నే

నయన మనోహర సుందర నే మాయా మోహవిమోచక నే !!జయదేవా!!

2. సత్యధర్మ పరిపాలననే నిత్య నిర్మల నిరంజవనే ||

దత్తరూప ప్రణవాత్మక నే నిత్యానంద చి దంబర నే॥ జై ॥

3. తుంగాతీర విహారకనే సంగరహిత యతిపుంగవనే

తుంగ మహిమ కరుణామయనే మంగళ శ్రీ చంద్రశేఖర నే!!జయదేవ!!

## హారతి తదుపరి ప్రార్థన

శాంతింపము శ్రీ గురుదత్తా

నా చిత్తము నింపుము శమతా

నీవే మాతవు నీవే జనతవు

సర్వ హితుడవు నీవే కదా

నీవే భ్రాతవు నీవే త్రాతవు

ఆప్తుడవు మా కెపుడుకదా ॥**శాంతింపుము**॥

భయం కర్తవు భయ హర్తవు

దండ దర్తవు రక్షకుండవు

కేవలము నీవే నా దిక్కు

ఆర్త జనుల ఆశ్రయ దాతా ॥**శాంతింపుము** ॥

ఆపరాధములెంచి గురునాధా

దండనము న్యాయమా గురునాధా

మీ గాథలను గురునాధా కోరిపాడెదము గురునాధా

కూరిమి మీదు పదనన్నిధిని శిరములనుంతుము గురునాధా॥ **శాంతింపుము**!!

ఆయనను దండన చేయగ ఎవరికి మొరవిడుదు గురునాధా

నీవు కాక ఇతరులెవరు గురునాధా బాధబాపెదరు గురునాధా

దత్తుడువినా త్రాత లేరు గురునాధా!!శాంతింపుము.!!

ఏప స్థలాలన్ మన సేగ బోవున్! ఆయా స్థలాలన్ నిజరూపు నీదే!!

నేనెక్కడన్ మస్త కముంచ నేర్తున్] ఆ చోటులలో సద్గురు పాద యుగ్మమ్!!

## దత్త స్తుతి

1. జో సత్య అహే పరిపూర్ణ ఆత్మ !

జో నిత్య రాహే ఉదిత ప్రభాత్మ!

జ్ఞానే జయాచ్య నర హో కృతార్ధ!

తో పూర్ణ ఆనంద గురు సమర్ధ!

భా : ఏది సత్యమైన పరిపూర్ణ ఆత్మ యో,ఏది నిత్యమైన పరిపూర్ణ తేజోమయమైన జ్యోతిస్వరూపమై జ్ఞానం ను తెలియజేసి కృతార్ధుడు చేయునట్టి వారే పూర్ణ ఆనంద గురు సమర్ధ.

2. అఖండ ఆత్మా అవినాషి దత్త!

తయా పది లాహిత జే స్వచ్చిత్త!

వీత్త భ్రమా సోడితి తే కృతార్ధ!

తో పూర్ణ ఆనంద గురు సమర్ధ!!

భా :.ఎవరు వినాశనం లేని అఖండ ఆత్మయో, ఎవరు వాని పాదముల మీద శ్రద్ధ,నమ్మకం ఉంటే వారికి ధనం ఇచ్చి,మాయాభ్రమ లను తొలగించి కృతార్థు లను చేస్తారో వారే ఆనంద గురు సమర్ధ.

3. జో జాగృతి స్వప్న సుషుప్తి సాక్షి!

జో నిర్వికారే సకలా నిరీక్షి!

వీక్షి పరి జ్యాసి నసే నిజార్ధ!

పూర్ణ ఆనంద గురు సమర్ధ.

భా :.ఎవరు జాగృతి, స్వప్న, సుశుప్తి అన్నింటిలో సాక్షిగా ఉండి,ఎవరు నిరకారుడై అందరిని సర్వదా నిస్వార్ధంగా గమనించు చున్నారో వారే

తో పూర్ణ ఆనంద గురు సమర్ధ

4. జలిం స్థలీ సర్వహి వాస్తు మాజీ!

వ్యాపునీ రాహెచీ తాయాసీ రాజీ!

జో లెవీ భావే నరహో కృతార్ధ!

తో పూర్ణ ఆనంద గురు సమర్ధ!

భా : జలము,స్థలములో సర్వం తనేఅయ్యి నివసిస్థూ, అంతటా వ్యాపించి ఉండి,వారికి హృదయ సమర్పణ చేసి భక్తి భావంతో ప్రార్థిస్తే తరిపజేస్తారో వారే పూర్ణ ఆనంద గురు సమర్ధ.

5. 5.జో దృశ్య తేరూప నసే జయచే!

దృశ్యంత రూప అవికారి జ్యంచే!

స్వరూప తే చీ అవినాషి అర్ధ!

తో పూర్ణ ఆనంద గురు సమర్ధ

భా :మనకు కనిపిస్తున్న ఏ దృశ్య రూపమును తెలుసుకోలేమో,ఎవరు నిర్వికారుడై,అవినాశనముగా కనపడుతున్నాడో వారే పూర్ణ ఆనంద గురు సమర్ధ.

6. ౬.దృష్యసి ఘోతా నచే ఘవే జో!

స్వరూప తత్ సత్ ప్రభుచెం స్వతేజే!

స్వయం ప్రకాశో జగిజో పదార్ధ!

తో పూర్ణ ఆనంద గురు సమర్ధ!

భా : ఎలా కనపుతున్న రూపమును తెలుసుకోలేమో,ఏ ఆకారం లేని వానికి అసలు అంతమే లేదో,స్వయం ప్రకాశకుడై ఈ జగత్తులో కేవలం పదార్ధంగా ఉన్నారో వారే పూర్ణ ఆనంద గురు సమర్ధ.

7. అసోనీ సవీత్ర గురు ప్రసాద!

వినాన లహే కారతాహి ఖాడా!

భేదాచి వాత్రే కరిజో అపార్ధ!

తో పూర్ణ ఆనంద గురు సమర్ధ!

భా : ఎవరు ప్రభువై సర్వత్రా తేజోమయమైన స్వయం ప్రకాశమమో, ఎవరు ద్వేషించినను భేద భావం ఎంచక కృప చూపువరో వారే పూర్ణ ఆనంద గురు సమర్ధ.

8. అనన్య భావే భజతా అనన్య!

లభ్య ప్రభు జో నచే హోతి అన్య!

సన్యా స్త సర్వోషణ తారణార్ధ !

తో పూర్ణ ఆనంద గురు సమర్ధ!

భా :ఎవరు అనన్య భావంతో భజింపబడు అనన్యుడో,ఎవరు వారు తప్ప అన్యులు లేని లాభమును ప్రసాదించే ప్రభువో, ఎవరు సంన్యాస రూప ధారణతో సర్వులను తరింపజేయుచున్నారో వారే పూర్ణ ఆనంద గురు సమర్ధ.

9. మాగే తుకరామా తయాసి దత్త!

హే వాసుదేవా కరునీ నిమిత్త!

హే స్త్రోత్ర చిన్మత్త పరా సమర్ధ!

ధ్యాయా హారాయ సకల ధ్యానార్ధ!

భా : హే దత్తా !తుకారాముడు అడుగుతున్నారు. ఈ వాసుదేవుడు నిమిత్త మాత్రముగా ఈ స్తోత్రం రచించి చదివిన వారికి చిన్మాత్రముగా కష్టములు హరించి,సకల సుఖములు ప్రసాదించుతాడు ఆ హరి.

10. గాణుగాపూరీ అఠరాసే సత్తా వసి సకావం!

వుదే లే స్తోత్ర హే అధి వ్యాధి హారి హరి కృధీ!!

భా : గాణుగాపురంలో శ. క.1827సంవత్సరం లో రచింపబడిన ఈ స్తోత్రం చదివిన ఆది, వ్యాధుల నుంచి ఆ శ్రీ హరి అయిన పండరినాధుడు కాపాడుతారు.

**శ్రీ వాసుదేవనంద సరస్వతి స్వామి విరచిత శ్రీ దత్త స్తుతి సంపూర్ణం.**

## దత్త నామ మహిమ

దత్తం,దత్తం పునార్దత్తం, యోవదే భక్తి సంయుత్త:

తస్య పాపాని సర్వాణీ క్షయం యాంతి న సంశయ:

( శ్రీ దత్తాత్రేయ పూర్వహృదయ )

దత్తా,దత్తా,పున పునః దత్తా అని ఎవరు భక్తి తో ఉచ్చరించదరోవారి సమస్త పాపములు క్షయం అగును. "దీని యందు ఏ సంశయము లేదు.

ఈ శ్లోకమందు శ్రీ దత్తాత్రేయ నామ మహిమ వర్ణింప బడినది. దత్తాత్రేయుడు స్మర్తృగామీ అనగా దత్తాత్రేయుడు స్మరణ మాత్రము నే వచ్చి రక్షించును, పిల్లలు ఏవిధంగా మాటిమాటికి అమ్మా అని పలుకుదురో అదే విధంగా మనము మాటిమాటికి దత్తుని నామమును నోటితో ఉచ్చరించిన యెడల, శ్రద్ధా భక్తితో స్మరించినయెడల దయామయుడైన అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన సర్వ జీవులను శిక్షించేవాడు మరియు రక్షించే వాడు అయిన మన ఆందరియందు అత్యంత సమీపమందు మనలో నే మన ఆత్మ అందుఉండే ఆ దత్త ప్రభువు తనను భుజించు వాడిని కరుణతో, దయతో తల్లి వాలే, తండ్రి వలే మమ్ములను రక్షించి సర్వకాల సర్వావస్థలయందును మమ్ములను వదలక రక్షించును, యీ నిశ్చయము ను మన హృదయమందు ఉంచుకొని మనము సదా సర్వదా సర్వకాలసర్వావస్థలయందును,, సుఖ,దుఃఖాది పరిస్థితులయందును, మరువక దత్త నామమును స్మరించుచుండవలెను. హే దత్త ప్రభో దత్తాత్రేయ, ఎల్లప్పడూ ఎల్లప్పడును నీ నామస్మరణ చేయు భాగ్యము మాకు అనుగ్రహింపుము అని శ్రద్ధ, భక్తితో ప్రార్థించుచుండవలెను.

## 💎నర్సోబా వాడి లో పాడే దత్త భజన💎

దత్త బ్రహ్మచారి ॥ రే బ్రహ్మచారి దత్త!!

త్రిభువనాంత తుఝి ఫేరీ దత్త

శేషాచలి ఆసన, మాహూరగడా నిద్రాస్థాన ॥దత్తా ॥

కాశీత స్నాన కరీ ॥ చందన లావీ పండరపురీం ॥దత్తా ॥

కోల్హాపురీ ఫిరే ఝోలీ ॥ భోజన కరీత పురీ పాంచాలీ॥దత్తా ॥

తులజా పురీ ధువీ హస్త ॥ మేరు శిఖరీ సమాధిస్థ !!దత్తా ॥

మాణిక సద్గురు నాథా॥ జగత్ వ్యాపక అత్రి సుత !!దత్తా ॥

**భావము::** దత్త బ్రహ్మచారి! బ్రహ్మచారి! త్రిభువనభులలో వ్యాపించిన దత్తా! సహ్యాద్రి లో ఉంటారు, మాహూర్ ఘడ్లో నిద్ర,కాశీలో స్నానం,చందనం ధరించేది పండరిపూర్,!!దత్తా!!కొల్హాపురంలో భిక్ష, భిక్ష స్వీకరించి తినేది పంచాలేశ్వర్,తుల్జాపూర్ లో చేయి కడిగి మేరు పర్వతం పై సమాధి స్థితి లో వుండి, మాణిక్య నగర్ లో సద్గురు స్థానంలో ఉండి జగత్వాపకుడైన అత్రి పుత్రుడు దత్తుడే.

💎💎💎💎💎

## 💎సూత మహాముని చేసిన దత్త స్తోత్రం💎

బ్రహ్మాండ పురాణం లోని శ్రీ దత్తాత్రేయ మహత్మ్యమ్ నందు అనేక అంతర్గత దత్త స్తోత్రములు ఉన్నాయి.. విష్ణుదత్తు ని దత్త స్తుతి, కార్తవీర్యార్జునుడు చేసిన దత్త న్ స్తుతి, అలర్క, యదుమహారాజు చేసిన దత్త స్తుతి, మొదలగు అనేక దత్త స్తుతులు ఉన్నాయి. వేటికవే మహా మహిమాన్వితమైనవి. దత్తాత్రేయుని దర్శించి చేసినవే. నైమిశారణ్యమున నివశించు మునులు, గురువులు, శౌనకాది మహర్షులు, దత్తుని వర్ణించ మని అడిగిన మీదట సూతుడు జగద్గురువగు దత్తాత్రేయునికి, మహేశ్వరునికి నమస్కారించి స్తోత్రం చేశారు. ఇది దత్త పురాణాంతర్గత సూత స్తవము.

1. **స్తోష్యేహం జగదాదిం తం! స్తుత్యర్హమఖిలేశ్వరమ్ !**

**హృషీకేశం హరిం హృద్యం! సర్వహృత్పద్మవాసినమ్ !**

భావము:: జగత్తుకు ఆది అయిన వాడు, స్తుతించుటకు తగినవాడు, లోకమునకు ప్రభువై,అందరిహృదయ పద్మములయందు నివసించునట్టి, హరిని ఎల్లప్పడూ స్తుతిస్తాను.

**2. నమః సహస్ర శిరసే! సహస్రాక్ష యు వేధసే!**

**సహస్ర చరణాయాస్తు! సహస్ర భుజశాలినే ॥**

భావము:: వేల శిరస్సులు, అనేక కన్నులు, అనేక పాదములు, అనేక భుజములు, కలిగి అన్నిటినీ నడిపించుచున్న హరికి నమస్కారం.

**౩. సహస్రోజ్జ్వల రత్నాగ్ర్యైః ఉల్లసద్రుక్మమౌలయే!**

**సహస్ర కరసాసస్రోద్దీపకాయ స్వయంభువే ॥**

భావము:: అనేకములగు శ్రేష్ఠ మైన రత్నములతో పొదగపడిన కిరీటకాంతులతో ప్రకాశించుచూ, సహస్ర సూర్యులను ప్రకాశింపచేయునట్టి స్వయంభువగు నీకు అనేక వేల నమస్కారములు.

**౪. సహస్రోదర సాహస్ర! నాభి పద్మాయ విష్ణవే!**

**చతురానన సాహస్రో! లసత్సాహస్ర మూర్తయే ॥**

భావము:: వేలకొలది ఉదరములతో, వేలకొలది నాభి పద్మములతో ప్రకాశించుచున్నట్టి, సర్వ వ్యాపకుడైనట్టి,వేలకొలది బ్రహ్మలతో విరాజిల్లునట్టి సహస్ర మూర్తి వైన నీకు నమస్కారము.

**౫. విశ్వరూప నమస్తేస్తు! విశ్వాధార జగద్గురో!!**

**విశ్వసంభవ విశ్వేశ !విశ్వ మూర్తి నమోస్తుతే॥**

భావము::విశ్వరూపా! విశ్వమునకు ఆధారమైనవాడా, జగత్తు నకు గురువైనవాడా, విశ్వేశ్వరుడా, విశ్వమూర్తీ, విశ్వమునందు అంతటా వున్నవాడా నీకు నమస్కారము.

**౬. అనంతానంత మాయేశ! గుణానంత్యావృతాఖిల!**

**అనంతాసురసంఘానాం! అంతకాయ నమోస్తుతే!!**

భావము:: అనంతములైన మాయలకు ప్రభువు, అనేకములైన గుణములచేత అవరింపబడిన ప్రపంచం కలవాడవు. అనంతులైన అసురులకు అంతకుడవై నట్టి నీకు నమస్కారము.

**౭. దత్తాత్రేయ నమస్తే స్తు! విష్ణవే ప్రభ విష్ణవే!**

**అనసూయాహృదానంద! దాయినే నందిరూపిణే!!**

భావము::సర్వ వ్యాపకుడవైన ఓ దత్తాత్రేయ, అనేక రూపములు ధరించినవాడా, ప్రభవు అయిన వాడా, ఆనంద శీలుడవు, అనసూయ హృదయమునకు ఆనందమును ఇచ్చునట్టి, సుఖస్వరూపుడవైనట్టి ఓ! దత్తాత్రేయ నీకు నమస్కారము.

**౮. శంకరాయ శశాంకాంక! ధారిణే త్ర్యంబకాయ చ!**

**నమః కుమారగురవే! గంగాధర నమోస్తుతే**

భావము:: చంద్రుని ధరించినవాడవు, మూడు కన్నులు కలిగినవాడవు, శంకరుడవు, కుమారస్వామికి తండ్రివి, గంగను శిరస్సున ధరించినట్టి నీకు నమస్కారము.

**౯. విష్ణవే శార్ఙ్గ చక్రాబ్జ! గదాహస్తాయ తే నమః!**

**శ్రీకాంత శ్రీధర శ్రీద! శ్రీదానతపదాంబుజ॥**

భావము::శంఖము, చక్రము, పద్మము, గద, చేతులందు ధరించినట్టి విష్ణువైన నీకు నమస్కారము. లక్ష్మీపతీ, శ్రీధరా, శ్రీని ఇచ్చువాడు, కుబేరుని చేత సేవింపబడిన పాదపద్మాలు కలవాడా నీకు నమస్కారము.

**10. పద్మోద్భవ జగత్స్రష్టే! విశ్వవంద్యాంఘ్రి పంకజ!**

**సురాసురవరాధ్యక్ష ! నమస్తే బ్రహ్మరూపిణే!!**

భావము:: పద్మము నందు పుట్టిన బ్రహ్మను, ప్రపంచమును, లోకములను సృజించి, అందరిచేత నమస్కరింపబడెడి పాదపద్మములు కల్గి,సురాసురులకు అధిపతివి అయి,బ్రహ్మ రూపివి అయిన నీకు నమస్కారము.

**11. నమః కర్పూర గౌరాయ! సాంద్రాంబుదనిభాయ చ!**

**జపారాగాయ దేవాయ! త్రివర్ణాయార్తిహారిణే!!**

భావము:: కర్పూరము వలె తెల్లని ప్రకాశించు దేహంతో, నీలమేఘము వలె నల్లనైనట్టియు, మంకెనపూవు వలె ఎర్రనైనట్టియు తెలుపు, నలుపు, ఎరుపు రంగులు కలిగి లోకములో పీడలు అపహరించునట్టి నీకు నమస్కారము.

**12.వ్యాఘ్రచర్మపరీతాయ ! దివ్యపీతాంబరాయ చ!**

**దివ్యశ్వేతాంశుకాయేదం ! నమస్కుర్మస్త్రి వాససే!!**

భావము; వ్యాఘ్రచర్మమును,దివ్యమైన పట్టు పీతాంబరమును, దివ్యమైన తెల్లని వస్త్రము అనే మూడు వస్త్రములను ధరించినట్టి నీకు నమస్కారము.

**13. నాగయజ్ఞోపవీతాయ! స్వర్ణయజ్ఞోపవీతినే!**

**బ్రహ్మసూత్ర ధరాయాస్తు! త్రిసూత్రాయ నమో నమః !!**

భావము: పామును యజ్ఞోపవీతముగా ధరించినట్టియూ, బంగారముతో చేసిన యజ్ఞోపవీతము ధరించినట్టియూ, బ్రహ్మసూత్రమును (యజ్ఞోపవీతము)ధరించినట్టియూ, ఇట్లు మూడు సూత్రములు ధరించిన వాడ వైన నీకు నమస్కారము.

**14. మహావృషభవాహాయ ! నమస్తే హంసవాహన!**

**నాగారివాహనాయాస్తు! వాసుదేవాయ తే నమః!!**

భావము::: ఒకప్పుడు ఎద్దు వాహనము, మరొకప్పుడు హంస వాహనము, మరొకప్పుడు గరుత్మంతుడు వాహనంగా ,ఇటువంటి మూడు వాహనాలు ఎక్కి తిరుగుచున్నట్టివాడవైన నీకు నమస్కారము.

**15. యస్య గంగాంభసి స్నానం! భైక్ష్యం లక్ష్మ్యాలయే సదా!**

**సహ్యాచలకృతావాసం! నమామి త్రియుగం హరిమ్!!**

భావము:. నిత్యము గంగాజలమునందు స్నానము, కొల్హాపురి లక్ష్మీ

ఆలయమున భిక్ష, సహ్యాద్రి పర్వతమున నిత్యనివాసము అయి ఆరు చేతులతో కూడి మూడు అవతారమూర్తులు కల దత్తాత్రేయునికి నమస్కారము.

**16. క్వచిద్బాల: క్వచిద్వృద్ధః! కుమార్తస్తరుణ: క్వచిత్!**

**జటీముండీ శిఖీ చాపి ! పానపాత్రధర: క్వచిత్!!**

భావము:: బాలుడుగానూ, వృద్ధుడుగాను, యువకుడుగానూ, జటాధారిగాను,సన్యాసి గానూ, శిఖ కలిగినవాడు గానూ, పానపాత్రను కలిగినవాడుగాను అనేక

విధములుగా నుండు నీకు నమస్కారము.

**17 దివ్యాంగనాలింగితవామభాగః !సురాసురేద్యో మదవిహ్వలాక్ష:!**

**విచిత్రమాల్యాంబరరుక్మదేహః మహానుభావః సమలంకృతాంగః!!**

భావము :: ఎడమ భాగమున అనఘా దేవిని కలిగి దేవతల చేత,రాక్షసుల చేత పొగడబడుతూ మదముతో వున్న నేత్రములు కలిగి,విచిత్రమైన మాలలతో బంగారు వర్ణపు దేహము కలిగిన, అలంకరించ బడియున్న శరీరముతో వున్నటువంటి, మహానుభావుడవైన నీకు నమస్కారం.

**18. క్వచిచ్చ మద్యాక్తతనుప్రదేశో | యస్యాంఘ్రిపద్మాసనమగ్నచిత్తః:!**

**కర్తైర్విహీనః కృతవీర్యపుత్రో! మహీప్రదేశే మధు పైర్వృతాంగ:!!**

భావము::: వేరొకచోట మద్యముతో పూయబడిన శరీరం కలవాడు గా,దత్తాత్రేయుని పాద పద్మముల మకరందము గ్రోలుట యందు మునిగిన తుమ్మెద లాంటి మనస్సు కలిగి చేతులు లేని కార్తవీర్యునిచే సేవింపబడినవాడును భూమియందు తుమ్మెదలనేత ఆవరించబడిన శరీరము కలవాడవైన నీకు నమస్కారము.

**19. దిగంబరో మత్తపిశాచవేష:! ప్రతీయతే ముగదృశాం కదాచిత్!**

**చతుర్భుజ స్తత్సమవాప్తకామః! సహస్రబాహుర్విబభౌ క్షణేన॥**

భావము::అమాయకులకు మాత్రము దిగంబరుడుగా, తాగినవాని వేషము, దయ్యపు వేషము తో కనిపించెడి నీకు నమస్కారము. అజ్ఞానంతో చూచు వారికి పలు విధముల తోచెడి నీకు నమస్కారము ఓ దత్తాత్రేయ! నీ వలన కోర్కెలను సఫలము చేసుకొనిన కార్తవీర్యుడు ఒక క్షణములో సహస్ర బాహువులు కలిగి ప్రకాశించెను గదా అట్టి నీకు నమస్కారము. బ్రహ్మ కూడా తన కోరికలను నీ వలన సఫలము చేసికొనినాడు.

**20. ద్వీపాన్నసింధూన ఖిలాన్మహౌజా! యోగీశ్వరో దివ్యధనుర్ద్వితీయః!**

**శశాస దివ్యాంబర చిత్రమాల్య:! సర్వాంతరోవాయురివాత్మసాక్షీ!!**

భావము:: సప్త సముద్రములతో కూడిన సప్త ద్వీపములకు యోగీశ్వరుడైన ధనువును రెండవదిగా చేసికొని తేజోవంతుడగు కార్తవీర్యార్జునుడు దివ్యవస్త్ర,దివ్యమాల్యాదులను ధరించి లోపల ప్రకాశించునట్టి వాయువు వలె ఆత్మసాక్షియై నీఅనుగ్రహముతో వెలిగినాడు.

**21. యద్వాక్యామృత పానపూర్ణచిత్తః! ప్రహ్లాద: సపది విశీర్ణమోహ:!**

**సంపన్న: పరమపదమనంతం! యోగీశం తమనిశమానతో స్మి!**

భావము:: ఓ దత్తాత్రేయ! నీ యొక్క బోధ అనెడి అమృతమును త్రాగుటచేత పరిపూర్ణమైన మనస్సు కలిగిన ప్రహ్లాదుడు అజ్ఞానమును పోగొట్టుకొని జ్ఞానియై విరాజిల్లినాడు.అట్టి పరమపద రూపుడవు, అనంతుడవు, యోగీశ్వరుడవైన నీకు నమస్తే.

**22. చరంతం క్వచిదేకాంతే ! దిగంబరవపుర్ధరమ్!**

**విలోక్య రాజశార్దూలో ! యదుః శరణమాగతః॥**

భావము:: ఒక చోట నిర్జన దేశమున దిగంబరుడవై పడియున్న నిన్ను చూచి యదు మహారాజు నిన్నుశరణు పొందినాడు.

**23 .కృతకృత్య: క్షణాదేవ ! సర్వజ్ఞ: సమపద్యత!**

**తమీశానం లోకగురుం ! వందే హం పురుషోత్తమమ్!!**

భావము: దత్తాత్రేయ! శరణు పొందిన ఆ క్షణములోనే కృత కృత్యుడై యదు మహారాజు సర్వజ్ఞుడయ్యెను. సర్వలోక గురువు పాలకుడవు. పురుషోత్తముడవైన నీకు నమస్కారము.

**24. తస్మాదశేషాత్మక మాదిదేవం! అతీతమస్మాదపి మానహీనమ్!**

**అద్వైతమానందనిధిం తమేకం! ప్రత్యంచమీశం ప్రణతోస్మి నిత్యమ్ ॥**

భావము:: ఆది దేవుడవు, అనంతుడవు, అతీతుడవు, అద్వైతుడవు, అనందనిధియై, అంతర్ దృష్టి కలిగిన ఇంద్రియాల ద్వారా తెలియబడేవాడవు, అగు దత్తాత్రేయా నీకు నిత్యము నమస్కారములు అర్పించెదను.

# 💎దత్తాత్రేయ అష్టోత్తర శతనామావళి💎

దత్తపరమైన జ్ఞానం చెప్పుకోవడం, వినడం అనే క్రియవల్ల అన్ని అమంగళములు నశించి పోతాయి అంటూ దత్తుడి మహిమ చెప్పుకోవడం వల్ల వచ్చే ఫలితం చెప్తూ వేదధర్ముడు దీపకునికి ఒక 108 అద్భుత దత్తనామములు చెప్తాడు. ఆ దత్తనామాలు నిత్యానుష్టానం చేసేవాడిని కవచంలా స్వామి కాపాడతాడు.

ఓం శ్రీ దత్తాయ నమః

ఓం దేవదత్తాయ నమః

ఓం బ్రహ్మదత్తాయ నమః

ఓం శివదత్తాయ నమః

ఓం విష్ణుదత్తాయ నమః

ఓం అత్రిదత్తాయ నమః

ఓం ఆత్రేయాయ నమః

ఓం అత్రివరదాయ నమః

ఓం అనసూయాయ నమః

ఓం అనసూయాసూనవే నమః 10

ఓం అవధూతాయ నమః

ఓం ధర్మాయ నమః

ఓం ధర్మపరాయణాయ నమః

ఓం ధర్మపతయే నమః

ఓం సిద్ధాయ నమః

ఓం సిద్ధిదాయ నమః

ఓం సిద్ధిపతయే నమః

ఓం సిద్ధసేవితాయ నమః

ఓం గురవే నమః

ఓం గురుగమ్యాయ నమః 20

ఓం గురోర్గురుతరాయ నమః

ఓం గరిష్ఠాయ నమః

ఓం వరిష్ఠాయ నమః

ఓం మహిష్ఠాయ నమః

ఓం మహాత్మనే నమః

ఓం యోగాయ నమః

ఓం యోగగమ్యాయ నమః

ఓం యోగాదేశకరాయ నమః

ఓం యోగపతయే నమః

ఓం యోగీశాయ నమః 30

ఓం యోగాధీశాయ నమః

ఓం యోగపరాయణాయ నమః

ఓం యోగిధ్యేయాంఘ్రి పంకజాయ నమః

ఓం దిగంబరాయ నమః

ఓం దివ్యాంబరాయ నమః

ఓం పీతాంబరాయ నమః

ఓం శ్వేతాంబరాయ నమః

ఓం చిత్రాంబరాయ నమః

ఓం బాలాయ నమః

ఓం బాలవీర్యాయ నమః 40

ఓం కుమారాయ నమః

ఓం కిశోరాయ నమః

ఓం కందర్ప మోహనాయ నమః

ఓం అర్ధాంగాలింగితాంగనాయ నమః

ఓం సురాగాయ నమః

ఓం వీరాగాయ నమః

ఓం వీతరాగాయ నమః
ఓం అమృతవర్షిణే నమః
ఓం ఉగ్రాయ నమః
ఓం అనుగ్రహరూపాయ నమః ౫౦
ఓం స్థవిరాయ నమః
ఓం స్థవీయసే నమః
ఓం శాంతాయ నమః
ఓం అఘోరాయ నమః
ఓం మూఢాయ నమః
ఓం ఊర్ధ్వరేతసే నమః
ఓం ఏకవక్త్రాయ నమః
ఓం అనేకవక్త్రాయ నమః
ఓం ద్వినేత్రాయ నమః
ఓం త్రినేత్రాయ నమః ౬౦
ఓం ద్విభుజాయ నమః
ఓం షడ్భుజాయ నమః
ఓం అక్షమాలినే నమః
ఓం కమండలధారిణే నమః
ఓం శూలినే నమః
ఓం శంఖినే నమః
ఓం గదినే నమః
ఓం ఢమరుధారిణే నమః
ఓం మునయే నమః
ఓం మౌనినే నమః ౭౦
ఓం శ్రీ విరూపాయ నమః
ఓం సర్వరూపాయ నమః
ఓం సహస్రశిరసే నమః
ఓం సహస్రాక్షాయ నమః
ఓం సహస్రబాహవే నమః

ఓం సహస్రాయుధాయ నమః
ఓం సహస్రపాదాయ నమః
ఓం సహస్రపద్మార్చితాయ నమః
ఓం పద్మహస్తాయ నమః
ఓం పద్మపాదాయ నమః ౮౦
ఓం పద్మనాభాయ నమః
ఓం పద్మమాలినే నమః
ఓం పద్మగర్భారుణాక్షాయ నమః
ఓం పద్మకింజల్కవర్చసే నమః
ఓం జ్ఞానినే నమః
ఓం జ్ఞానగమ్యాయ నమః
ఓం జ్ఞానవిజ్ఞానమూర్తయే నమః
ఓం ధ్యానినే నమః
ఓం ధ్యాననిష్ఠాయ నమః
ఓం ధ్యానస్థిమితమూర్తయే నమః ౯౦
ఓం ధూళిదూసరితాంగాయ నమః
ఓం చందనలిప్తమూర్తయే నమః
ఓం భస్మోద్ధూళితదేహాయ నమః
ఓం దివ్యగంధానులేపినే నమః
ఓం ప్రసన్నాయ నమః
ఓం ప్రమత్తాయ నమః
ఓం ప్రకృష్టార్థ ప్రదాయ నమః
ఓం అష్టైశ్వర్యప్రదాయ నమః
ఓం వరదాయ నమః
ఓం వరీయసే నమః ౧౦౦
ఓం బ్రహ్మణే నమః
ఓం బ్రహ్మరూపాయ నమః
ఓం విశ్వరూపిణే నమః
ఓం శంకరాయ నమః

ఓం ఆత్మనే నమః
ఓం అంతరాత్మనే నమః
ఓం పరమాత్మనే నమః

ఓం శ్రీ దత్తాత్రేయాయ పరబ్రహ్మణే
నమో నమః 108

ఓం శ్రీ దత్తాయనమః ఓం దేవదత్తాయనమః తో ప్రారంభమయ్యే ఈ దివ్య నామములు దివ్యదృష్టితో దత్తాత్రేయ స్వామి ని దర్శించి వేద ధర్ముడు దీపాకునికి చెప్పాడు. తరువాత ఈ నామములను కవచముగా ఎలా చేసుకొనవలెనో వివరించాడు. ఈ కవచమును ఉదయము, సాయంత్రం శ్రద్ధగా చదివిన పాపములనుంచి విముక్తి కలుగును అని శిష్యునకు కూడా చెప్పెను. ఈ నామములు ఆచార్య భరద్వాజ మాష్టరు గారు వ్రాసిన దత్తమహత్యం లో చివరలో కలవు.

## శ్రీ దత్త నామ కవచం

1. **ఓం కారాది నమోంతానం! నామ్నామష్టోత్తరం శతమ్!**
   **శ్రద్ధయా యః పఠేన్నిత్యం! త్రిసంధ్యం నియతః సుధీః॥**

భావము:: వేదధర్ముడు ఇలా చెప్పారు - ఓం కారంతో మొదలు పెట్టి నమః శబ్దమును చివర చేర్చి నూట ఎనిమిది నామములను విద్వాంసుడు ఏకాగ్రతతో మూడు సంధ్యా కాలములలో శ్రద్ధగా చదవాలి.

2. **సర్వపాప విముక్తాత్మా! జాయతే విమలాంతరః !**
   **భుక్త్వా యథేప్సితాన్భోగాన్! ప్రేత్య బ్రహ్మణి లీయతే ॥**

భావము:: ఈ నామములు పఠించిన చో పాపచింతనలనుండి విడివడి స్వచ్ఛమైన మనస్సు కలవాడై. కోరిన కోర్కెలు తీరి సమస్త సుఖములను అనుభవించును . పరలోకమున శ్రీ దత్తునియందు ఐక్యము చెందును.

3. **భక్తరక్షాక్షణో దేవః!స్మృతః సేవా స్వవేశ్మని!**
   **స్వభోజ్యస్యార్పణం దానం! ఫలమింద్రాది దుర్లభమ్ ॥**

భావము:: భక్తరక్షణ కొరకు ఎల్లప్పడూ దత్తుడు సిద్ధంగా వుండును. భక్తులను రక్షించుటయే ఆయనకు ఆనందం. మన ఇంట్లోనే వుండి ఆయనను తలచినా, భోజనమునకు ముందు ఆ స్వామికి భోజనం అర్పించి తినినా, మనకు దానఫలము లభింస్తుంది. ఇంద్రాది దేవతలకు కూడా దుర్లభమైన ఐశ్వర్యమును ఇచ్చును.

4. **య ఏతైర్నామభిర్దివ్యైః! కవచం ధారయేత్కృతీ!**
   **రాజవేశ్మని కాంతారే! దుర్గాదిషు మహాభయే ॥**

భావము:: ఈ అష్టోత్తర శతనామములు ఎవరు కవచముగా ధరించెదరో వారు కృతార్థులు అగుదురు. రాజభవనమునందు,అరణ్య ములందు,మహాభయములందు ఈ నామములతో కవచముగా ధరించిన విజయము పొందుతారు.

**5. శత్రుచోరభయాకీర్ణే! శ్మశానే ప్రేతదూషితే!**

**న భయం విద్యతే తస్య! దృష్ట్వా తం విద్రువేద్భయమ్॥**

భావము:: శత్రువులు, దొంగలు, శ్మశానములయందు,భయములువుండు చోట ఈ నామములు కవచముగా కలిగిన వానిని చూసి భయపడి అన్ని పారిపోవును.

**6. శిరో లలాటం నేత్రేచ! భ్రూమధ్యం చ భ్రువౌ తథా!**

**నాసే కర్ణౌ తథోష్ఠౌ చ! హనుః కంఠం కకుత్తథా ॥**

భావము:: శిరస్సు, నుదురు, నేత్రములు, కనుబొమల మధ్యభాగం,కనుబొమలు, ముక్కు, చెవులు, పెదవులు, దవడలు, కంఠము, ఈ  నామములు చెప్పచూ తాకవలెను. అక్కడ వున్న రోగములు పోతాయి.

**7. దౌతాంఘ్రిహస్త ఆచమ్య! స్మృత్వా దత్తం న్యసేత్సుధీః!**

**కరాంగన్యాసౌ విన్యస్య!షడ్భిః షడ్భిః తతః క్రమాత్ ॥**

భావము:: చేతులు, కాళ్ళు కడుగుకొని కేశవాది నామాలతో ఆచమనం చేసి దత్తాత్రేయుని స్మరించి ఈ అష్టోత్తర శతనామ కవచమును చదువుకొనవలెను. అంగన్యాస, కరన్యాసములు ఆరేసి నామములతో  చేయవలెను.

**8. జత్రుస్తనౌ చ చక్షుశ్చ! హృదయం నాభిరేవచ!**

**మూలాధార స్ఫిచావూరూ! జానుజంగాశ్చ గుల్ఫయోః ॥**

భావము:: మూపు సంధులు, వక్షస్థలము, నేత్రములు, నాభి, మూలాధార ము, పిరుదులు, కటిప్రదేశము,తొడలు, మోకాళ్ళు, పిక్కలు, గిలకలు.

**9. ప్రపదౌ పాదమూలాభ్యం ! తథా పాదతలే ఉభే!**

**పాదాగ్రాంగుష్ఠయో శ్చైవ ! హస్తాగ్రాభ్యాం తథైవ చ ॥**

భావము:: మోకాళ్ళు,పాదమూలములు ,పాదప్రదేశములు,బొటనవేళ్ళు,చేతుల యొక్క అగ్రభాగము లకు, నామములతో కవచము చేసుకొనవలెను.నామ ప్రభావముతో ఆయా అవయము ల రోగములు పోవును మరియు కవచము వలె రక్షణ ఇచ్చును.

**10. స్కంధయోర్బుజమూలాభ్యాం ! సంధిభ్యాం కరయోః పృథక్!**

**అంగుల్యం గుష్ఠయోశ్చైవ! హస్తాగ్రాభ్యాం తథైవ చ ॥**

భావము::భుజస్కంధముల యందు,భుజముల మూలలయందు,హస్తముల సందులయందు,వ్రేళ్ళయందు, హస్తాగ్రములయందు .

**11. హృదయాద్దస్త పాదాగ్ర! పర్యంతవ్యాపకం న్యసేత్!**

**దశేంద్రియాంతః కరణ! చతుష్టయధృతంన్యసేత్ ॥**

భావము:: హృదయము నుంచి హస్తాది పాదాగ్రముల వరకు ఈ నామకవచమును కప్పవలెను. పది ఇంద్రియాలందు, మనో,బుద్ధి, చిత్త, అహంకారముల యందు ఈ కవచమును ఉంచవలెను.

**12. రోమస్వకం చ హృదయం! స్పృష్ట్వా నామాని పంచ చ !**

**జేద్భక్త్యా స్మరన్దేవం! కృతకృత్యో భవేన్నరః ॥**

భావము:: రోమములయందు,హృదయము నందు స్పృశించి అయిదు నామములను చెప్పవలెను. ఇట్లు భక్తి తో తన అవయముల అన్నిటి అందును ఆ దేవదేవుని స్మరించుచూ ఆ స్వామి నామములను జపించవలెను.

**జపమునకు ముందు చేయవలసిన ధ్యాన శ్లోకం:::**

**పీతాంబరాలంకృత పృష్ఠభాగం! భస్మావగుంఠామలరుక్మ దేహమ్!**

**విద్యుత్సదాపింగ జటాభిరామం! శ్రీ దత్తయోగీశమహంనతోస్మి ॥**

భా:పట్టు వస్త్రాలు కట్టుకొన్న,విభుతితో పూయబడిన బంగారపు శరీరము కలవాడు,మెరుపు తీగ వలె పచ్చనైన జడలతో మనోహరమైన శ్రీ దత్తయోగీశ్వరునికి అన్నివేళలా వంగి వంగి నమస్కరిస్తాను.

## శ్రీదత్త ప్రతిష్ఠా స్తోత్రమ్

**1. శాలివాహనశకే భ్రపూర్గజక్ష్మామితే తపసి మాసే యోత్రిజః।**

**గౌతమీతట ఉపాగతో విభుర్దత్త ఏషస పునాతు నః ప్రభుః ॥**

భా: శాలివాహన శకమాఘ మాసమున రాజమహేంద్రవరములోని గౌతమీ తీరమున ఏ అత్రిపుత్రుడు వచ్చెనో, సర్వవ్యాపకుడునైన ఈ దత్తప్రభువు మమ్ములను పవిత్రులను గావించుగాక.

(అభ్రపూర్గజక్ష్మామితే అనే పదానికి అర్థం స్పష్టంగా తెలియటం లేదు. ప్రతిష్ఠ జరిగిన తెలుగు సంవత్సరానికి ఆ పదం అన్వయమైతే యుక్తంగా ఉంటుంది. అప్పుడు గౌతమీ తటముపాగతః అని ఉండాలి.)

**2. యోమ్బువేగవదవత్యనుద్ధతా న్నాశయత్యపి సుధీరథోద్ధతాన్।**

**దత్త ఏష పునాతు నః స్వకాన్ సేవకాంశ్చవిదధాత్వజో వ్యకాన్॥**

భా: దత్తప్రభువు శాంత చిత్తులైన తన భక్తులను నీటి ప్రవాహము వంటి తన కరుణా ప్రవాహంతో రక్షించును. అటుపిమ్మట జ్ఞానస్వరూపుడైన దత్తప్రభువు రజోతామసగుణములతో అహం కృతులైయున్న వారిని నశింపజేయును. ఈ దత్తప్రభువు తనవారిమైన మనలను పవిత్రులను గావించుగాక. పుట్టుకలేని దత్తప్రభువు తనను ద్వేషించువారిని సైతం తన సేవకులుగా చేయునుగాక.

**3. గౌతమ్యా నివసతి పూర్వకూల ఆంధ్రే**

**దేశే యో నిజభజకేష్ట కృన్మహీంద్రే ।**

**4. సహ్యాఖ్యే మహతి యథా తథా నణీయ!**

**యస్యాస్తే జగతి కథా ప్రహర్షణీయమ్ ॥**

భా :తనను సేవించువారి కోరికలను నెరవేర్చునట్టి (ఏ) దత్తప్రభువు గోదావరికి తూర్పునయున్న ఆంధ్రదేశమందలి రాజమహేంద్రవరమున నివసించుచుండెను. మహత్త్వపూర్ణమైన సహ్యాఖ్య పర్వతము నందు ఏ ప్రకారముగా (ఏ) దత్తప్రభువు యొక్క ప్రశస్తమైన కథ యుండెనో ఆ ప్రకారముగనే లోకమున ఈ కథ ఆనందపూర్ణమై యుండెను. (ఈ శ్లోకంలోని ఆనణీయ అనే పదాన్ని కూడ పెద్దలు పరిశీలించవలసియున్నది)

**5. యో మాఘే మాసిరాకాయాం శుక్రవారే ప్రతిష్ఠితః ।**

**బ్రహ్మానందేన గౌతమ్యాం శ్రీదత్తో భక్తవత్సలః ॥**

భా:బ్రహ్మానందస్వామిచే గౌతమీతీరమున భక్తవత్సలుడైన శ్రీదత్తప్రభువు మాఘమాస పూర్ణిమా శుక్రవారమున ప్రతిష్ఠింపబడెను. ఆ దత్తప్రభువు మనలను కాపాడుగాక.

**ఇతి శ్రీ పరమహంస ప్రజివాకచార్య శ్రీ వాసుదేవానంద సరస్వతీ స్వామి వారు రచించిన శ్రీ దత్త ప్రతిష్ఠా స్తోత్రం సంపూర్ణం.**

## శ్రీ దత్తాత్రేయ ధ్యాన శ్లోకం

**ఔదుంబరః కల్పవృక్షః కామధేనుశ్చ సంగమః!**

**చింతామణి గురోః పాదౌ దుర్లభౌ భువనత్రయే!!**

## శ్రీ దత్తాత్రేయ ధ్యాన శ్లోకం

**అనసూయాత్మజం చంద్రానుజం దుర్వాస సోజగ్రజం!**

**నారాయణం మహావిష్ణుం దత్తాత్రేయం నమామ్యహం!!**

# దత్త పురాణాంతర్గత దత్త స్తోత్రం

(ఆయురాజు, భార్య ఇందుమతి చేసిన దత్త స్తుతి )

1. నమః పరస్మై పురుషాయ వేధసే! షడింద్రియజ్ఞాన విదూరవర్త్మనే !
   పరాత్మనే హంకృతిదూషితాత్మానం !గుణాత్మనాం సంసృతి హేతుకేతవే ॥

భావము:: పురుషోత్తముడు అన్నింటిని చేయువాడు పరమాత్మ, షడింద్రియములజ్ఞానములచే తెలియబడనివాడు, అంతర్యామి అయిన ఆ దత్తాత్రేయునకు నమస్కారం. అహంకారము వలన తనను తాను మరచిన వారికి, గుణములకు వశమైన వారికి, పరమాత్ముడై , అజ్ఞానమును ధ్వంసం చేయు స్వామికి అనేక వందనములు.

2. నమోస్తు తస్మై పరిశుద్ధ బుద్ధయే!విశుద్ధ విజ్ఞానఘనాయ సాక్షిణే!
   ద్విజాయ దేవాయ చ హేతవే!మునీశ్వరాయాత్రిసుతాయ యోగినే ॥

భావము:: పరిశుద్ధ బుద్ధికి, సర్వసాక్షికి, ద్విజునకు, అత్రి తనయునకు, ఈశ్వరుడైన వానికి, యోగీశ్వరునకు, మునీశ్వరునకు, దేవతలందరికీ మూలమైన దేవదేవునకు నమస్కారములు.

3. వృజినజలధిపారం ప్రాపయేద్యః ప్రపన్నాన్!
   స్తుత మభరసుతాభంయోదదద్దత్తదేవః ॥

4. తదహమమర పూజ్యం సిద్ధవంద్యం శరణ్యం!
   పురుషమృషభమాద్యం త్వాం ప్రపన్నోస్మి భూయః ॥

భావము:: శరణు అని ఆశ్రయించిన వారిని పాపసముద్రము నుంచి బయటపడవేసే మహనీయుడు ఎవరో, ఎవరు మాకు సత్పుత్రుని ప్రసాదించెనో ఆ దత్త దేవుని కి నమస్కారములు. దేవతలచే పూజింపబడేవాడు,యోగులచే నమస్కారించ బడేవాడు, పురుషులలో శ్రేష్ఠమైనవాడు, ఆదిపురుషుడైనట్టి ఓ దత్తాత్రేయ స్వామి! నిన్ను శరణు వేడుతున్నాను.

5. యో మే దదుత్సుతం దివ్యం!విభుతేజోపబృంహితమ్ !
   స పాతు సర్వదా పుత్రం!సర్వదేశే చ యద్గతిః ॥

భావము:: ఏ దత్తాత్రేయుడు తేజస్సు తో ఉట్టిపడే దివ్యమైన కుమారుని నాకు వరముగా ఇచ్చెనో ఆ దత్తాత్రేయుడు నా పుత్రుని ఎల్లప్పడూ సంరక్షించును గాక. ఈ జగత్తుకు, అన్ని స్థానములకు,అందరికీ ఏ మహనీయుడు దిక్కో ఆ స్వామికి నమస్కరించుచున్నాను.

6. యస్య ప్రసాదజో బ్రహ్మ! రుద్రతేజః సముద్భవః!
   కింకరా యే సురా యస్య!స మాం పాతు సదా హరిః ॥

భావము:: ఎవరి అనుగ్రహం వలన బ్రహ్మదేవుడు ఉద్భవించెనో, రుద్రని తేజస్సు పుట్టెనో, దేవతలందరూ ఏ మహానుభావునికి సేవకులో అట్టి హరి నన్ను, నా బిడ్డను సంరక్షించుగాక.

7. **నమోస్తే పురుషాధ్యక్ష!ఏకాధ్యక్ష జగద్గురో ॥**

**దత్తాత్రేయ సురేశాన! పాహి మాం భవసంకటాత్ ॥**

భావము:: ఓ జగద్గురు!పురుషాధ్యక్షా!జగత్తును నడిపేవాడా!దేవతలకు నాయకుడా, దత్తాత్రేయా నన్ను ఈ సంసార సంకటములనుంచి సంరక్షింపుము.

8. **త్వత్ప్రసాదేన దేవేశ!సర్వం సౌఖ్యమవాప్తవాన్!**

**గతిం మే దేహి పాదాబ్జే! నాన్య మిచ్ఛామ్యహం ప్రభో ॥**

భావము:: ఓ స్వామి!ప్రభూ!నీ అనుగ్రహం వలన సౌఖ్యములను పొందితిని. ఓ ప్రభో! నీ పాదములే మాకు దిక్కు. మరొకటి ఏమీ కోరము. మాకు నీవే గతి.

## సర్వ రోగములు హరించు శ్రీ వాసుదేవనంద సరస్వతి. స్వామి రచించిన కొన్ని శ్లోకాలు.

- **శ్లో. జటాధరం పాండురంగం శూలహస్తం కృపానిధిం | సర్వరోగహరం దేవం దత్తాత్రేయ మహం భజే ||**

భా. ధవళవర్ణ శరీరముతో, జటలు ధరించి, చేతిలో శూలము ధరించిన కృపాకర్ కృపాసింధువు, సర్వరోగములు హరించు శ్రీ దత్తాత్రేయుడు నమస్కారం.

- **దద్రు స్ఫోటక కుష్ఠాది మహామారి విషూచికా | నశ్యంన్త్యన్యేపి రోగాశ్చ దత్తాత్రేయం నమామి తమ్!!**

భా. స్ఫోటకం, గడ్డలు, కుష్టురోగాలు, మహామారి విషరోగాలు, అసాధ్యమైన రోగాలు ఎవరి కృపవలన నశిస్తాయో అట్టి దత్తాత్రేయునికి నమస్కారములు.

- **సంగజా దేశకాలోత్థా అపి సాంక్రమికా గదాః !**

  **శామ్యంతి యత్ స్మరణతో దత్తాత్రేయ నమామి తమ్!!**

భా!! అంటురోగాలు, సంక్రమిక వ్యాధులు, ఋతువులను బట్టి వచ్చే వ్యాధులు, దేశమంతా వ్యాపించు అంటురోగములు ఎవని స్మరణమాత్రమున అంతం అవుతాయో దత్తాత్రేయునకు నమస్కారములు.

# అలర్కుడు చేసిన దత్తస్తోత్రం

1. **నమో నమః కారణవిగ్రహాయ! స్వరూపతుచ్ఛీకృత విగ్రహాయ!**

   **విజ్ఞానధామ్నే సురసిద్ధసాధ్య!నిషేవితాంఘ్రి నుగ్రహాణ భక్తాన్!!**

భావము:: ఓ దత్త ప్రభో! నీవు కారణశరీరుడవు. యోగ శరీరము ధరించిన నీకు నమస్కారం. జ్ఞానవిజ్ఞానములకు స్థానమైనవాడా, దేవతలచేత, సిద్ధుల చేత, యోగులచే సేవించబడే పాదములు కలవాడా ఓ దత్తదేవా! నీకు నమస్కారము. మమ్మల్ని అనుగ్రహించవలసినది.

2. **అణోరణిమ్నే మహతో మహిమ్నే! విశాలదేహాయ చ సూక్ష్మశక్తయే!**

   **దిగంబరాయాస్తు నమో మదీయం! విచిత్ర దివ్యాంబరధారిణే చ.॥**

భావము:: అణువు కంటే సూక్ష్మమైనవాడా,నీకు నమస్కారం. విశాలమైన దేహము కలిగిన నీకు నమస్కారం. సూక్ష్మమైన శక్తి తో అందరియందు నిండి వున్న వాడా నీకు నమస్కారం. దిగంబరుడైన వాడా నీకు నమస్కారం. విచిత్రమైన, దివ్యమైన వస్త్రములు ధరించిన వాడా నీకు నమస్కారం.

3. **యోగీశవంద్యాయ సురాయ హంత్రే! మహానుభావాయా నమః పరస్మై!**

   **వృద్ధాయ బాలాయ వయస్తమాయ! కాంతాసమాలింగిత విగ్రహాయ ॥**

భావము:: యోగులచే నమస్కారింపతగిన దేవుడవు, అసుర నాశకుడవు, మహానుభావుడవు, వృద్ధుడవు, బాలుడవు, మిక్కిలి వయసు కలవాడవు, కాంతతో కూడిన వాడిలాగా కనిపించే శరీరము కలవాడు అగు నీకు నమస్కారము.

4. **ధ్యాయంతి యద్భవభియోభునయస్సమాధౌ! తత్వం సదా జితమరున్మనసోవిరాగః!**

   **తద్వై భవాన్ సదసతః పరమాత్మ దైవం! యస్మిన్నిమగ్న న విదుర్ద్వితీయమ్ ॥**

భావము:: సంసారభయము కలిగిన మునులు మనోవృత్తులను అణిచి, వైరాగ్యం కలవారై సమాధి స్థితి యందు నిన్ను ధ్యానించుచుందురు. ఎవరు నిన్ను ఆత్మగా తలచెదరో, ఎవరియందు మనస్సు నిమగ్నమైన రెండవది కనపడదో అట్టి నీకు నమస్కారం.

5. **యద్బ్రహ్మ పరమం దివ్యం! విజ్ఞానఘనమవ్యమ్!**

   **సత్యం సాక్షాత్పరంజ్యోతిః ! నిత్యసిద్ధం సనాతనమ్ ॥**

భావము:: ఏది నిత్యసత్యమో, దివ్యమో, విజ్ఞానఘనమో, నాశరహితమో,బ్రహ్మ మో అట్టి నీకు నమస్కారం. నీవు పరంజ్యోతివి, నిత్యసిద్ధ స్వరూపుడివి, సనాతనుడివి.

6. **నమస్తే సర్వ దేవాయ! నమస్తే పురుషోత్తమ!**

   **నమో గిరాం విదూరాయ! చేతసో నిర్గుణాత్మనే ॥**

భావము:: సర్వదేవ స్వరూపుడవు, పురుషోత్తముడు, వాక్కులకు అగోచరమై, మనస్సుకు అందనట్టి నిర్గుణస్వరూపమైన నీకు నమస్కారము.

**7. నారాయణ నమస్తేస్తు! పద్మనాభ నమోస్తుతే!**

**సర్వస్మై సర్వ బీజాయ! వాచ్యవాచక శక్తయే ॥**

భావము:: ఓ నారాయణ!పద్మనాభ!నీకు నమస్కారము. సర్వ కారణస్వరూపుడు, వాక్కులు వాటి యొక్క అర్థములలో నిండియున్న శక్తి

యోగి స్వరూపుడవైన నీకు నమస్కారము.

**8. నమః ప్రణతపాలాయా! శరణాగతవత్సల!**

**నమస్తే పూర్ణ బోధాయ!యోగీశాయ నమో నమః ॥**

భావము:: భక్తులను పరిపాలించి,శరణాగతులను రక్షించే, సంపూర్ణ జ్ఞాన స్వరూపుడవైన, యోగులకు ప్రభువైన నీకు నమస్కారము.

**9. విశ్వంభర నమస్తేస్తు! నమో నాగారికేతన!**

**అజ్ఞానాజగరగ్రస్తం! విశ్వముద్ధర గోపతే ॥**

భావము:: ప్రపంచమును పోషించువాడా, గరుడకేతనా నీకు నమస్కారము. ఓ దత్త ప్రభో! అజ్ఞానమనే కొండచిలువతో మింగుపడిన ఈ ప్రపంచాన్ని నీవు తప్ప ఎవర ఉద్ధరించగలరు ?

**10.శ్రీ పతే భూపతే దేవ! శాస్త్రయోనే నమోస్తుతే!**

**నమో వేదాంత వేద్యాయ!మానాతిగ నమోస్తు తే ॥**

భావము:: ఓ శ్రీపతి!భూపతి!ఓ శాస్త్రములకు గమ్యమైనవాడా నీకు నమస్కారము. ఉపనిషత్తులచే తెలుసుకొనదగిన వాడా, అహంకారమును అతిక్రమించిన వాడా నీకు నమస్కారము.

**11.అజ్ఞాన తిమిరాంధస్య! జనస్యా మూఢచేతసః!**

**జ్ఞానచక్షుః ప్రదాయాస్తు! నమస్తే యోగ భాస్కర ॥**

భావము:: ఓ దత్త ప్రభో! అజ్ఞానమనే చీకటి లో చిక్కిన మూఢులైన జనులకు జ్ఞాననేత్రమును ప్రసాదించు యోగ భాస్కరుడైన నీకు నమస్కారము.

**12. బ్రహ్మ వంశ ప్రసూతాయ! మునయే మౌనశాలినే!**

**అనసూయాసుతాయాస్తు! నమస్తే మునిసూనవే॥**

భావము:: ఓ దత్త ప్రభో! బ్రహ్మ వంశమునందు పుట్టిన, మౌనముతో కూడినట్టి మునియైన, అత్రి అనసూయ పుత్రుడవై అవతరించిన నీకు నమస్కారము.

**13. నమః స్వేచ్ఛావిహారాయ! వర్ణాశ్రమ వివర్జిత!**

**ద్విజ లింగాయ దేవాయ! నమో లింగాయ యోగినే॥**

భావము:: వర్ణాశ్రమములను విడిచి పెట్టి స్వేచ్ఛా విహారము చేయు నీకు నమస్కారము. బ్రాహ్మణ వేషములో వున్న దేవుడైనట్టి, ఏ వేషమూ లేని యోగివైన నీకు నమస్కారము.

**14.బ్రహ్మ బ్రాహ్మణ పాలాయ! నమస్తే కైటభార్దన!**

**వైకుంఠోత్కంఠితాశేష! విధ్వంసక వినాశన ॥**

భావము:: ఓ దత్త ప్రభో! బ్రహ్మను, బ్రాహ్మణులను పాలించెడి వాడా, కైటభుని చంపినవాడా, వైకుంఠమునందు ఉత్సాహం కలవాడా, సమస్తమును వినాశనము చేశెడివాడా నీకు నమస్కారము.

**15.మురారతే నమస్తేస్తు !నమస్తే కేశిసూదన!**

**కంసవిధ్వంసినే చేదం! నమః కృష్ణాయ చాసకృత్ ॥**

భావము:: మురుడు, కేశి, కంసుడు లాంటి రాక్షసులను చంపినవాడా, కృష్ణుడైనట్టి నీకు పలుమార్లు నమస్కారము.

## దీపకుని గురుప్రశంస

విష్ణువు వరము కోరుకొనమగా, ఈ విధముగా అడిగెను

**1. వేదవేదాంగ తర్కాంశ్చ !పఠిత్వా సువిచారితమ్!**

**అయమేవ పరో దేవో! హ్యయమేవ పరం తపః॥**

భావము:: వేదవేదాంగములు, తర్కశాస్త్రములు, దర్శనములు చదివి విచారణ చేసిన తరువాత గురువే శ్రేష్ఠుడు, గురవే దేవుడు, గురువే తపస్సు ,గురువు కంటే సేవింప తగినది మరొకటి లేదని తెలుసుకొంటిని.

**2. అయమేవ పరం తీర్థం! యత్ప్రసాదాన్మయేక్షితమ్!**

**జ్ఞానం సర్వాత్మకం శుద్ధం! పరమానందదాయకమ్॥**

భావము:: గురువే గొప్ప తీర్థం. ఆయన యొక్క అనుగ్రహం వలననే పరమానందాన్ని ఇచ్చే శుద్ధ జ్ఞానమును పొందకలిగితిని, మరియు చూడకలిగితిని.

**3. అతో గురుం విహాయాన్యత్! ప్రార్థయే న కథంచన!**

**యది దేయో వరో మహ్యం!గురుభక్తిం ప్రయచ్ఛమే ॥**

భావము:: కనుక గురువును విడిచి వేరొక దానిని కోరను, ఒకవేళ నాకు వరము ఇవ్వదలచినచో గురుభక్తినే వరముగా ఇవ్వవలసినది.

**4. తవ ప్రసాదాద్దేవేశ!నారాయణ కృపానిధే!**

**గురు స్వరూపం జానామి! యథా తదుపదిశ్యతామ్ ॥**

భావము:: ఓ దేవా!నారాయణ! ఓ కృపానిధే! నీ అనుగ్రహం వలన గురుస్వరూపమును తెలుసుకొను జ్ఞానమును ఉపదేశింపుము. నాలో గురుభక్తి ప్రకాశించునట్లుగా చేయుము.

## అథ శ్రీ వాసుదేవ నామసుధా

(శ్రీ రంగవధూత విరచిత)

శ్రీ శ్రీ శ్రీ పరమహంస శ్రీ పరివజ్రాచార్య వాసుదేవనంద సరస్వతి స్వామి జీవిత చరిత్ర కొన్ని శ్లోకాలలో వివరించారు. మాకు దొరికిన శ్లోకాలు ను తెలుగు అనువాదం చేశాము.

1. **వాసుదేవ యశః క్వేదమ్ బుద్ధే క్వేయమ్ మమాల్పతా**

   **మేరున్మలనమడగుల్యా ఆరభే మోహతా ధృవం ॥**

భావము:: ప్రాణికోటి లో నివసిస్తూ అంతటినీ ప్రకాశింప చేస్తున్న వాసుదేవానంద సరస్వతీ స్వామి వారి పావనము మరియు అనంతమైన యశస్సు ఎక్కడ? మరి నా యొక్క అల్పబుద్ధి ఎక్కడ? నిజానికి మేరుపర్వతం లాంటి శ్రీ ప.ప.వాసుదేవానంద సరస్వతీ స్వామి వారి ఖ్యాతిని తవ్వడానికి నా వేలుతో తవ్వడానికి మూర్ఖంగా ప్రయత్నిస్తున్నాను.

2. **శేషో పి భగ్నతా యాయాత్మా కథా మర్త్య జన్మనః**

   **తథాపి వాకత మోహత్యే కుర్వే సాహస మీద్రశమ్ ॥**

భావము:: సాక్షాత్తూ వేయిపడగలు కలిగిన శేషుడే మీ గుణగానం చేయలేక అలిసిపోయాడు. నా లాంటి మానవమాత్రునికి సాధ్యమా. నా వాక్కు లోని జడత్వమును దూరం చేసుకొనుటకు మాత్రమే ఈ ప్రయత్నం చేస్తున్నాను.

3. **మానగ్రామే జనిర్యస్య టెంబే నామ్ని సువంశకే**

   **అత్రిగోత్ర త్రధిశాత్మన వాసుదేవ నామో స్తుతే ॥**

భావము:: సావంతవాడీ సంస్థానంలోని మాణేగావ్ లో, టెంబే పేరుకల గొప్ప వంశంలో అత్రి గోత్రంలో పుట్టిన త్రిమూర్తి రూపా, ఆత్మస్వరూపమైన వాసుదేవా! నీకు నమస్కారము.

4. **గణేశో యతపితా సాధూర్మాతా సాధ్వీ పతివ్రత**

   **రమాబాయిటీ విఖ్యాత వాసుదేవ నమోస్తుతే ॥**

భావము:: వీరి తండ్రి సాధుచరిత్ర కలిగిన గణేశ్ భట్టు, తల్లి పతివ్రత అయి రమాబాయి పేరుతో ప్రఖ్యాతి చెందారు. అటువంటి వాసుదేవ! నీకు నమస్కారము.

5. **ఛాత్రోపాన తిరస్కారద బాల్యేపీ వ్రతగౌరవాత్**

   **తపః సిద్ధిః స్వయం నేమే వాసుదేవ నమోస్తుతే ॥**

భావము:: చిన్నతనంలో బాల్యం నందు వ్రతగౌరవం కొరకు గొడుగు మరియు పాదుకలు త్యాగం చేశిన కారణం చేత, దాని వలన లభించిన తపః శక్తియే సేవలందించినటువంటి వాసుదేవునికి నమస్కారిస్తున్నాను.

6. **వర్ణాశ్రమ క్రమే నైవ లీలా విగ్రహవాన్ ప్రభుః**
   **ధర్మసంస్థా చకారయే వాసుదేవ నమోస్తుతే ॥**

భావము:: అవతార మూర్తి అయిన ఏ ప్రభువు వర్ణాశ్రమ ధర్మములు పాటించడం ద్వారా భారతదేశం లో ధర్మమును స్థాపించారో అటువంటి వాసుదేవునికి నమస్కరిస్తున్నాను.

7. **ఆశ్రమాదాశ్రమ గచ్ఛ లోకశిక్షణ కాంక్ష్యయా**
   **పాదచారేణ బభ్రామ వాసుదేవ నమోస్తుతే ॥**

8. **పున్నానా బాలవృద్ధమ చ ఆసేతు నగరాజకమ్**
   **ఉపసంనాననుగ్రహాన్ వాసుదేవ నమోస్తుతే ॥**

భావము::బ్రహ్మచర్య, గృహస్థ,వానప్రస్థ,సన్యాస ఆశ్రమాలని క్రమంగా స్వీకరించి, ధర్మసంస్థాపన కోసం రామేశ్వరం నుంచి హిమాలయాల వరకు కాలినడకన యాత్ర చేస్తూ దారిలో బాల, వృద్దులను, అందరినీ పునీతులని చేస్తూ, శరణాగతులను దయతో అనుగ్రహిస్తూ నడిచినటువంటి వాసుదేవునికి నమస్కరిస్తున్నాను.

9. **అనేకే లేభిరే ముక్తి భుక్తి చాన్యే తథైవ చ**
   **దర్శనాత్ సేవాయ వాసుదేవ నమోస్తుతే ॥**

భావము::ఎవరి దర్శనం, సేవా మాత్రం చేతనే భక్తులకు ముక్తి లభిస్తుందో ,ఎంతోమందికి ఇహలోక సుఖములు కూడా లభించాయో అటువంటి వాసుదేవా! నీకు నమస్కారము.

10. **యోగాది సిద్ధి ప్రాకత్యమ్ బాల్యా దేవ చకార యః**
    **దుర్గతానామ దదోం ముక్తి వాసుదేవ నమోస్తుతే ॥**

భావము::ఎవరయితే తమ యోగ సిద్ధులను బాల్యంలోనే చూపించి భక్తులను దుర్గతులనుంచి రక్షించారో అటువంటి వాసుదేవా!నీకు నమస్కారము.

11. **దుదోహ దుష్టం గాం శీఘ్రమ్ మంత్ర యోగేన శైశవే**
    **ఉన్మత్తాం వినీతా చక్రే వాసుదేవ నమోస్తుతే ॥**

భావము:: చిన్నతనంలో నే ఎవరినీ దగ్గరకు రానీయని మొండి ఆవును తన మంత్ర ప్రభావం చేత సాధు జంతువుగా మార్చి,మరియు దాని పాలు పితికిన ఓ వాసుదేవా! నీకు నమస్కారము.

12. **యత్పాదకంజ తీర్థేన కుష్ఠా ధ్యాతి క్షతి గతా**
    **అనేకేషాం చ స్త్రీ పుంసాం వాసుదేవ నమోస్తుతే ॥**

భావము:: ఎవరి చరణములు తీర్థం సేవించినంతనే, అనేక మంది స్త్రీ, పురుషులకు కుష్టు మొదలగు భయంకరమైన వ్యాధులు నయం అయ్యాయో అటువంటి వాసుదేవా! నీకు నమస్కారము.

13. **వృక్షే దేవత్మమానాయ దివాకరమ్ శిక్షయత్**

**కులధర్మాదరణం జ్ఞో వాసుదేవ నమోస్తుతే** ॥

భావము:: దివాకరుడు అను పేరుగల ద్విజునకు పరంపరాగతమైన కులధర్మము నందు శిక్షణ ఇచ్చి, వృక్షములలో కూడా దైవత్వమును ప్రకటించారో అటువంటి వాసుదేవా! నీకు నమస్కారము.

14. **అనేకాం నాస్తికానాశు శ్రద్ధాయుక్తాస్చకారయ యః**

**కౌతుకమ్ వివిధం కుర్వన్ వాసుదేవ నమోస్తుతే** ॥

భావము:: తన మహిమ చేత అనేకమంది నాస్తిక ప్రజలను ఆస్తికులుగా, శ్రద్ధ, భక్తి కలవారిగా మార్చిన వాసుదేవా! నీకు నమస్కారము.

15. **మూర్తిదమ్ స్వర్ణకారమ్ యో ముమోచ యద్ రాజ రోశతః**

**సద్ధర్మే ప్రేర్యమస వాసుదేవ నమోస్తుతే**॥

భావము:: విగ్రహములు తయారుచేయు స్వర్ణకారుడిని రాజాగ్రహం నుంచి రక్షించి, మరియు సద్ధర్మం చేయుటయందు ప్రేరణ కలిగించిన ఓ వాసుదేవా!నీకు నమస్కారము.

16. **శూద్రమ్ విఠ్ఠల నామానమ్ కుష్ట ముక్త చకారయః**

**స్నాన పూజాది యోగేన వాసుదేవ నమోస్తుతే** ॥

భావము:: విఠ్ఠల్ అనే పేరుగల అంత్యజునికి నిర్మాలా నదిలో స్నానం చేయించి ,పూజల ద్వారా కుష్టు రోగమును పోగొట్టిన ఓ వాసుదేవా! నీకు నమస్కారము.

17. **ప్రేతం మాతుల పక్ష్యస్య సార్ధాబదవయసమ్ సుతమ్**

**దృష్టి మాత్రేన జీవయధ్యో వాసుదేవ నమోస్తుతే** ॥

భావము:: మాతుల్ అనే ప్రదేశంలో 11/2 సంవత్సరాల బాలుడిని తన దృష్టిపడిన మాత్రం చేతనే సజీవుడిని చేసిన హే వాసుదేవా! నీకు నమస్కారము.

18. **సిద్ధోపాసన యోగేన భక్తిమార్గ ప్రయత్న తః**

**అనేకాన్ ప్రేరయామాస వాసుదేవ నమోస్తుతే** ॥

భావము:: ఎవరి యొక్క ఉపాసనా సిద్ధి ద్వారా అనేక మంది శుష్క వేదాంతులు భక్తి మార్గం లోకి ప్రేరేపించ బడ్డారో అటువంటి వాసుదేవా!నీకు నమస్కారము.

19. **తత్త్వజ్ఞానం ఉపాదిశ్య పత్ని మాతర మేవచ**

**ఉద్ధార త్వనేకాన్యాం వాసుదేవ నమోస్తుతే** ॥

భావము:: తన యొక్క పత్ని, తల్లి మరియు ఎంతోమంది ప్రజలకు తత్త్వజ్ఞానం ఉపదేశించుట ద్వారా వారిని ఉద్ధరించారో అటువంటి ఓ వాసుదేవా! నీకు నమస్కారము.

20. **గోదాతీరే దధారదౌ యతి దీక్షామ్ సుమంగళమ్**

**దండం ఉజ్జైన్యామ్ క్షేత్రే వా సుదేవ నమోస్తుతే ॥**

21. **అనిరుద్ధ సుశిష్యద్యో నారాయణ మునే స్వయం**

**దత్తదేవాజ్ఞయా ప్రాజ్ఞో వాసుదేవ నమోస్తుతే॥**

భావము:: గోదావరి తీరంలోని గంగాఖేడ్ గ్రామంలో మొదటి సారి మంగళకరమైన యతిదీక్ష స్వీకరించి, ఉజ్జయినీ క్షేత్రంలో దత్త భగవానుని ఆజ్ఞ మేరకు జ్ఞాని అయిన అనిరుద్ధ స్వామి శిష్యుడైన నారాయణ స్వామి వారి చేత దండము స్వీకరించినటువంటి ఓ వాసుదేవా! నీకు నమస్కారము.

22. **మధుకరమ్ సమాహుత్యమ్ క్షుద్రోగస్య నివారణం**

**యస్చకారజ్ఞ శిక్షార్థ వాసుదేవ నమోస్తుతే॥**

భావము:: అజ్ఞానంలో వున్న ప్రజలకు జ్ఞానం బోధించుటకు మధుకరం చేసుకుని తన ఆకలి అనే బాధను నివారించుకున్నారో అటువంటి వాసుదేవా!నీకు నమస్కారము.

23. **కేశవం ధార్మికమ్ చక్రే షట్కర్మా పరి శిక్షణాత్**

**తద్దైవం నామ జహారాస్మాద్ వాసుదేవ నమోస్తుతే ॥**

భావము:: కేశవ అనే పేరు గల నాస్తిక బ్రాహ్మణునికి షట్కర్మలు నేర్పించి, అతనిని ధర్మ మార్గంలోకి ప్రేరేపించి, అతను ఆచరించిన తరువాతనే అతని దగ్గర భిక్ష తీసుకున్న ఓ వాసుదేవా!నీకు నమస్కారము.

24. **అపస్మారాకులమ్ విప్రం పిథోరాస్థం చ భాస్కరం**

**చక్రే పిశాచాతో ముక్తం వాసుదేవ నమోస్తుతే ॥**

భావము:: పిథోరా గ్రామంలో అపస్మారాకంతో బాధపడుతున్న భాస్కర్ అనే పేరుగల విప్రునికి రోగము నుంచి, భూత పిశాచముల నుంచి ముక్తుడిని చేసిన ఓ వాసుదేవా!నీకు నమస్కారము.

25. **బాలవేషమ్ ప్రభుం స్వానకే ధృత్వా క్రీడా చకారయః**

**నరసీ గ్రామే నదీతీరే వాసుదేవ నమోస్తుతే ॥**

భావము:: కయాధూ నదీతీరంలోని నరసీ గ్రామంలో (కరుణా త్రిపది రాసిన చోటు),బాల దత్త భగవానుని ఒడిలో పెట్టుకుని ఆనందపడుతున్నటువంటి ఓ వాసుదేవా! నీకు నమస్కారము.

26. **భాష్యాదీ శ్రవయా మాస భావికాగ్జాల్వనే చ యః**

**దాసబోధ రహస్యం చ వాసుదేవ నమోస్తుతే ॥**

భావము::జాల్వన్ అనే ప్రదేశంలో పండితుల యొక్క సంస్కృత మీద అభిమానాన్ని దూరం చేయుటకు, సామాన్య ప్రజలకోసం వారికి అర్థం అయ్యేటట్టు దాసబోధకు భాష్యం రాసిన ఓ.వాసుదేవా! నీకు నమస్కారము.

27. **బలవంతం సిషేవె యః సేవాభక్తి చ దర్శయన్**

**లఘుత్వం సాధుతాములమ్ వాసుదేవ నమోస్తుతే ॥**

భావము::దీనులకు, దుఃఖితులకు సేవ చేయటం నిజమైన భక్తి అని, తనను తాను తక్కువగా చెపుకొనుట వినయమని భావించి, బద్రినాథ్ యాత్ర సమయంలో బాలోద్ అనే వూరిలో రోగంతో బాధపడుతున్న బల్వంత్ అనే శిష్యుని గుడ్డలు ఉతికి సేవ చేసిన ఓ వాసుదేవా! నీకు నమస్కారము.

# దత్త స్తోత్రం

శ్రీ ప.ప.వాసుదేవానంద సరస్వతీ స్వామి వారు సంస్కృతములో 3500 శ్లోకములతో శ్రీ దత్తపురాణం అనే మహాగ్రంధము వ్రాశారు. అందులోని దత్త స్తోత్రం....

1. **లీలాత్మనా యో అత్రి గృహే అవతీర్ణో ఉన్మత్తపిశాచవద్యః !**

**బాలో యువా క్వాపి జరన్ జటాభృత్ క్వచిదృషిర్వ్యక్తపరీక్షితశ్చ ॥**

భావము:: లీలామానుషవిగ్రహుడుగా,దత్తాత్రేయ నామధేయుడుగా అత్రి మహర్షి జన్మించెనో అటువంటి దత్తుడు, బాలుడుగా, వృద్ధునిగా, యువకునిగా, పిచ్చివాడుగా, పిశాచము పట్టినవానిగా జడలు ధరించిన ఋషిలాగా, ఎప్పుడైనా, ఎక్కడైనా తిరుగుచుండును.

2. **త్యాగీ సుభోగీ క్వచిదస్తి సంగీ యోగీ సువాసాః క్వచిదస్తి నగ్నః!**

**తుష్టః కృశః పుష్ట ఇహ క్వచిద్యోదండీ చ భిక్షుః క్వచిదస్తి వర్ణీ ॥**

భావము:: సర్వమును త్యజించినవాడు, భోగములను చక్కగా అనుభవించువాడు, అన్నిటితో సంబంధము వున్న వాడు, యోగీ, చక్కని వస్త్రములు ధరించినవాడు, దింగరుడుగా తిరుగువాడు, నిత్యతృప్తుడు, బక్కచిక్కినవాడు, పుష్టిగా వున్న వాడు, లోకమున సంన్యాసి,యతి, బ్రహ్మచారి అయిన వాడు ఒకడున్నాడు.

3. **గృహీ వనీ వర్ణవిరుద్ధచేష్టః క్వచిచ్చ వర్ణాశ్రమ ధర్మయుక్తః!**

**ఇత్యాదయో యస్య విచిత్రచేష్టా దేవర్షిహృద్వాగయనం వ్యతీతాః ॥**

భావము:: గృహస్థు, వానప్రస్థుడు, వర్ణాశ్రమ ధర్మములకు వ్యతిరేకంగా ప్రవర్తించే వాడు, మరియు ఆచరించేవాడు ఒకడున్నాడు..ఎవని విచిత్రమైన చర్యలు దేవతల యొక్క మరియు ఋషులయొక్క హృదయము లకు సైతం అందవో ,

4. **యో భక్తారక్షాక్షణ ఏవ యస్య వై సేవా స్మృతిర్భోజ్య నివేదనం ధియా**

**పూజాఫలం యో అర్పతీహ దుర్లభం భక్తస్మృతౌ సన్నిధి కృత్ క్షణే క్షణే ॥**

భావము:: ఎవరికి తన భక్తులను రక్షించుటయందు ఉత్సాహము వుండునో, ఎవరికి తమ సేవ, తలంపు, బుద్ధి, నివేదన, పూజా ఫలము అర్పించిన దుర్లభమైన ఫలితమైనను లభించునో, ఎవరు ఈ లోకమున భక్తుడు స్మరించినంతనే ప్రత్యక్షమగునో ,

5. **యస్యాస్తి మాహురే నిద్రా నివాసః సహ్యపర్వతే**

**భాగీరథ్యాం సదా స్నానం ధ్యానం గంధర్వ పత్తనే ॥**

భావము:: ఎవరికి నిద్ర మాహూర్ నందు, నివాసం సహ్యాద్రి పైనో, స్నానం గంగలో, గంధర్వ పట్టణంలో ధ్యానమో,

**౬. కురుక్షేత్రే చాచమనం ధూతపాపేశ్వరే తథా**

**విభూతి ధారణం సంధ్యా కరహాటే శ్రియః పురే ॥**

భావము:: ఆచమనం కురుక్షేత్రము లోనో, అటులనే ఎవరు ధూతపాపేశ్వరంలో విభుతి ధరించునో, శ్రీ పురమున కరహాడలో సంధ్యావందనము చేయునో,

**7. భిక్షా విఠలపుర్యస్య సుగన్ధిద్రవ్యధారణమ్**

**భుక్తిః సారపురే సాయం సంధ్యా పశ్చిమ సాగరే ॥**

భావము:: ఎననియొక్క భిక్షాటనము విఠలపురిలోనో, సుగంధమును ధరించుట, భోజనము సారపురములోనో,సాయంకాలం సంధ్యావందనము పడమటి సముద్ర తీరం లోనో

**౮. స ఏష భగవాన్ దతః సదా వసతు మే హృది**

**హృద్దీన్ద్రియాది వ్యాపారే సదా తత్ స్మృతిరస్తు మే ॥**

భావము:: అటువంటి ఆ దత్త భగవానుడు ఎల్లప్పడూ నా హృదయము నందు నివసించును గాక! నా హృదయము నందు,బుద్ధి యందు, ఇంద్రియములందు జరుగు కార్యలాపములలో ఎల్లప్పడూ ఆ దత్తుని స్మరణే నాకు కలుగు గాక!

# 💎సూతునికి దత్త సాక్షాత్కరం💎

1. **ప్రాణానాయమ్య మనసా!ధ్యాన స్తిమిత లోచన!**

   **దేవదేవం మహాత్మానాం! యథాశ్రుతమచింతయత్॥**

భావము:: ప్రాణవాయువు బిగబట్టి, కనులు మూసుకుని, ఆ దేవదేవుడిని హృదయము నందు నిలిపి శాస్త్రీయంగా చింతించుచూ ధ్యానించుండెను.

2. **ధ్యాయతః స్వపదాంభోజం!యోగి వంద్య పదాంబుజః!**

   **ప్రాదురాసీద్ధృదంభోజే! దత్తాత్రేయస్త్రిమూర్తి ధృక్ ॥**

భావము:: యోగులచే నమస్కరింపబడే పాదపద్మాలు కలిగిన దత్తాత్రేయుడు, తన పాదపద్మములను ధ్యానించుచున్న సూతుని హృదయపద్మమున త్రిమూర్తిధారిగా సాక్షాత్కరించెను.

3. **ప్రఫుల్ల వదనాంభోజః!కరుణార్ద్రహృదంబుజః!**

   **విద్యుత్పింగజటాభారః! చంద్ర సూర్యాగ్ని లోచనః ॥**

భావము:: చిరునవ్వుతో  వికసించిన ముఖ పద్మము కలవాడై, దయతో తడిసిన హృదయము కలవాడై, మెరుపు తీగల వలె జడలు కలిగినవాడై,చంద్ర సూర్యాగ్నులు నేత్రములుగా కలవాడైన దత్తుడు కనపడెను.

4. **దివ్య పీతాంబర ధరః! షడ్భుజైరుపలక్షితః!**

   **స్వపాద నఖ చంద్రాంశు!ధ్వంసితా జ్ఞానకశ్మలః॥**

భావము:: దివ్యమైన పట్టువస్త్రములు ధరించి ఆరు భుజములతో ప్రకాశించుచూ, చల్లని చంద్రకిరణముల వంటి కాలిగోళ్ల నుంచి వచ్చు కిరణములతో అజ్ఞానమును నాశనము చేయు దత్తాత్రేయుడు ప్రత్యక్షమయ్యెను.

5. **వరదోస్మీత్యువాచైనం!సూనృతా మంద్ర యాగిరా!**

   **సూతః ప్రసన్న వదనో!హృషితాంగరుహైర్బభౌ ॥**

భావము:: నీకు వరము ఇచ్చుటకు వచ్చితిని అని శుభముగా మంద్రస్వరము తో స్వామి పలికెను. స్వామిని చూడగానే సూతునకు ఆనందము కలగగా పులకించిన ముఖము కలవాడై ప్రకాశించెను. ఇట్లు సూతుడు దత్త సాక్షాత్కరముతో పరమానందమును పొందెను. అప్పుడు దత్తాత్రేయుడు సూతునితో నీవు చేసిన స్తోత్రం చదివిన వారికి మనస్సు లోని కోరికలు సిద్ధించి, పాపమనే కవచము వదిలి, చివరికి దివ్యమైన దత్తలోకమును పొందెదరు అని ఆశీర్వదించెను.

💎 💎 💎 💎 💎

# హారబంధము

శ్రీ గుళవణీ మహరాజ్ గారు వేసిన శ్రీ వాసుదేవానంద సరస్వతీ స్వామి వారిది హారబంధము తో అలంకరించబడిన చిత్రపటం ...

मेशं केशं सुशंभुं भुवनवनवहं मारहं रत्नरत्नम्
वंदे श्रीदेवदेवं सुगुणगुरुगुरुं श्रीकरं  कञ्ज कञ्जम्।
मामज्ञं मत्तमर्भं भवदव सुवहं वासना सर्वसङ्घ
मातः पातः सुतस्ते वहरहसिहरे देशिके शिष्य शिष्यम्॥

శ్రీ వాసుదేవానంద సరస్వతీ స్వామి వారికి వేసిన హారబంధం గురించి ..

పైన ఇవ్వబడిన దేవనాగరి లిపి శ్లోకానికి తెలుగు లిపిలో...

**శ్లో:: మేశం కేశం సుశంభుం భువనవనవహం మారహం రత్నరత్నమ్**

**వందే శ్రీ దేవదేవం సుగుణగురుగుహం శ్రీకరం కంజకంజమ్**

**మామజ్ఞం మత్తమర్భం భవదవ సువహం వాసనా సర్వ సంఘ**

**మాతః పాతః సుతస్తే వహరహసిహరే దేశికే శిష్య శిష్యమ్ ॥**

ఈ చిత్రపటాన్ని శ్రీ నృసింహ సరస్వతీ (దీక్షిత్) మహరాజ్ గారి కోరిక మేరకు వేస్తారు. 1913లో, వైశాఖమాసంలో గరుడేశ్వర్ లో వున్న శ్రీ వాసుదేవానంద సరస్వతీ స్వామి వారిని కలుసుకోవడానికి వెళ్లినప్పుడు వారికి చూపించి వారి పాదాల దగ్గర పెట్టి నమస్కారం చేస్తారు. అప్పుడు స్వామి వారు ఆ చిత్రపటాన్ని చూసి, దీనిని దాని యజమానికి (దీక్షిత్ మహరాజ్),ఇవ్వు అని ఆజ్ఞాపిస్తారు. ఆ చిత్రపటం క్రింద ఇవ్వడం జరిగింది.


TOP LETTER - MIDDLE LETTER
SIDE LETTER- MIDDLE LETTER
MIDDLE LETTER - RIGHT LETTER
MIDDLE LETTER- BOTTOM LETTER
THIS IS THE ORDER OF EACH
PUSHPA AND FOUR PETALS.

## హారబంధ శ్లోక దత్తాత్రేయ చిత్రపటం

వామన్ రావ్ గుళవణీ మహరాజ్ గారు ముంబయి లో చదువుకునేటప్పుడు, దీపావళి శెలవులకు ఇంటికి బయలుదేరి దారిలో కోల్హాపురంలో ఆగుతారు. అప్పుడు శ్రీ వాసుదేవానంద సరస్వతీ స్వామి వారు వాడీలో వున్నారు. గుళవణీ మహరాజ్ గారిని వాడీకి రమ్మని, వారి అన్నగారితో కబురు పంపారు. గుళవణీ మహరాజ్ గారు వాడీ వెళ్లి స్వామి దర్శనం చేసుకున్నారు. అప్పుడు స్వామి వారు,నీవు మంచి చిత్రకారుడని విన్నాను. ఒక అందమైన దత్తాత్రేయుని చిత్రం దండ వేసుకుని వున్నది చిత్రించమన్నారు. అది మామూలు పూలదండ కాదు. ఒక అందమైన శ్లోకం పూలబదులు అల్లబడి వుంటుంది. ఆ శ్లోకములోని అక్షరాలతో పూలదండ లాగా చేసి దత్తాత్రేయుని చిత్రపటం వేయమని ఆ శ్లోకం వ్రాసి ఇచ్చారు.

**శ్లోకం:: వందేఽహం దేవదేవం ధృతిమతిగతిదం సాంయోగప్రగమ్యం**

**పారావారాభరాగాద్యరికరిహరిమాస్లాదకం దత్త దక్షమ్**

**జేయజ్ఞం యజ్ఞ్యయజ్ఞం సురవరవరదం పారదం రమ్యరమ్యం**

**పాతారం తారాతారం ఖలబలదలనం శ్రీ వరం వక్రవక్రమ్ ॥**

భావము-{ ధైర్యం, జ్ఞానం, బుద్ధి, ప్రసాదించు దేవదేవునికి నమస్కారం. కామ,క్రోధ,మాత్సర్యములనే గజాల మీదికి గర్జించే సింహం లాగా దూకి వాటిని వెళ్లగొట్టి రక్షించే వాడు, పరమానందాన్ని కలిగించేవాడు, కరుణాసముద్రుడు, శుద్ధ జ్ఞాని, త్యాగి, ఇంద్రపదవి కన్నా గొప్పదైన స్థానము ఇచ్చువాడు, జనన మరణ చక్రములనుంచి రక్షించే వాడు, యోగులకు మోక్షమును ఇచ్చువాడు, అద్భుతమైన అందము కలవాడు, దుర్మార్గులను శిక్షించేవాడు, లక్ష్మీపతి, చెడును నాశనము చేయువాడు అయిన దత్త దేవునికి వంగి నమస్కరించెదను.


ఈ శ్లోకం 'స్రగ్ధరా ',అనే ఛందస్సులో వ్రాయబడింది. దీనిని చిత్రరూపంలో (క్రింద ఇవ్వడం జరిగింది) క్రమపద్ధతిలో వుంచితే దానిని హారబంధ్ అంటారు. ప్రతి పాదంలోని అక్షరాలను విడగొట్టి పువ్వులాంటి పద్ధతిలో అమరుస్తారు. క్రింద ఫోటోలో విధంగా. ఆ విధముగా అమర్చిన పన్నెండు పూలను, 'హారబంధం'లో అమరుస్తారు. శ్లోకం యొక్క దేవనాగరి లిపి కూడా ఇవ్వబడింది.

శ్రీ వామన్ రావ్ గుళవణీ మహరాజ్ గారు శ్రద్ధా భక్తులతో స్వామి వారు చెప్పిన విధంగా చిత్రం గీశారు. ఒక గురుద్వాదశి నాడు ఆ చిత్రపటాన్ని స్వామి వారికి సమర్పించి సాష్టాంగ దండ ప్రణామం చేశారు. ఆ చిత్రపటాన్ని చూసిన స్వామి వారు చాలా సంతోషించి, ఒక మంత్ర పూరితమైన యంత్రాన్ని పవిత్ర పరచి, చిన్న వెండి తాయెత్తులో వుంచి గుళవణీ మహరాజ్ గారి చేతికి కట్టారు.

**TOP LETTER (వం) + MIDLE LETTER (దే) + LEFT LETTER (హం) (MAKES ONE WORD) (వందేహం)**

**MIDDLE LETTER + RIGHT LETTER+MIDDLE LETTER +BOTTOM LETTER (MAKES ONE WORD) (దేవదేవం)**

## హారబంధ శ్లోక దత్తాత్రేయ చిత్రపటం



## శ్రీ ప.ప.శ్రీ వాసుదేవానంద సరస్వతీ స్వామి వారి హారతి

(శ్రీ పరమహంస పరివ్రాజకాచార్య నృసింహ సరస్వతీ స్వామి (దీక్షిత్))

జయ జయ శ్రీ మద్గురువర స్వామిన్ పరమాత్మన్ హంసా!

వాసుదేవానంద సరస్వతీ ఆరతి తద హంసా!!

1. సోహం హంసః పక్ష్యాభ్యాం సంచరసి హ్యాకాశే!
   వాసస్తే ఖలు లోకే సత్యే క్రీడా తవ మనసే ॥జయ జయ ॥
2. ముక్తాహారో బ్రహ్మవాహకో వైరాడ్ రూపధర!
   భక్తరాజ హృద్ ధ్వాంత తమోహృత స్వీకరు మాం చ హర ॥జయ జయ ॥
3. పక్షస్యైకే వాతేనైతే భీతాః కాకాద్యా!
   పలాయితాస్తే ద్రుతం ప్రభావాత్ భవంతి చా దృశ్యాః ॥జయ జయ ॥
4. ఏవం సతి ఖలు బాలస్తేహం గ్రసితా కామాద్యైః!
   మాతస్త్వరయా చోద్ధర కృపయా ప్రేషిత శాంత్యాద్యైః ॥జయ జయ ॥
5. దాసస్తే నరసింహసరస్వతీ యాచే శ్రీ చరణమ్ !
   భక్తి శ్రద్ధే వాసస్తే హృది సతతం మే శరణమ్ ॥జయ జయ ॥

# 💎 శ్రీ స్వామి సమర్థ కృపా తీర్థ తారక మంత్రం 💎

1. **నిశంక హోయి రే మనా!,నిర్భయ హోయి రే మన!**

   **ప్రచండ స్వామి వళ పాఠిశీ నిత్య అహే రే మన!**

   **అతర్క్య అవధూత హే స్మరణ గామి!**

   **అసఖ్య హిసఖ్య కరతీల స్వామి||**

భా||◆ని శంకుడవై, నిర్భయుడివై,ఓ మనసా!ప్రచండ మైన(చాలా ఎక్కువ)స్వామి శక్తి బలము నీ వెనుకే ఉంది.అందరి భావనకు అందని అవధూత ను ఎవరు స్మరిస్తారో వారి దుర్భర మైన పనులు సుగమం అయేట్టు చూస్తారు స్వామి.

2. **జేతే స్వామి చరణ తితే న్యూన కాయ!**

   **స్వయే భక్త ప్రారబ్ధ ఘూడవీహి మాయ!**

   **ఆదేవిణా. కాలాహి హినేహి త్యాలా!**

   **పరలోకి హీనా భీతి త్యాలా!!""అసఖ్య"!!**

భా◆ఎక్కడ స్వామి చరణలు కలవో అక్కడ ఏది తక్కువ కాదు.స్వయంగా స్వామి తన భక్తుల ప్రారబ్ధం లిఖిస్తారు.స్వామి ఆజ్ఞ లేకుండా మనకు మరణం కూడా జరగదు.స్వామి భక్తులను పరలోకంలో కూడా రక్షిస్తారు.

3. **ఉగాచి బీతోసి భయహే పడో తే**

   **విశి అంతరి స్వామి శక్తి కళోదే**

   **జగీ ,జన్మ మృత్యు ఆసే ఖేల్ జ్యంచా!**

   **నాకో గబరూతూ అసే బాలే త్యాంచా!!"అసఖ్య"!!**

భా◆||స్వామి శక్తిని చూస్తే కామం భయం తో పారిపోతుంది అని అర్ధం అవుతుంది. ఈ జగత్తు లో జన్మ,మృత్యు ఆట ఎవరు రాస్తారో వారి పిల్లలం మనం.

4. **ఖరా హోఈ జాగా శ్రద్ధే సహిత!**

   **కసా హోసి త్యవీణ తూ స్వామి భక్త!**

   **ఆఠవకి దా దిలా నీచ త్యాం నిచసాతా,**

   **నాకో డగమనిక గు స్వామి దేతీల హత!!!!""అసఖ్య"!!**

భా||◆నీ మనస్సు లో శ్రద్ధ ఉంటే ఈ జగత్తు మాయ అని తెలుస్తుంది. అది తెలియక పోతే నువ్వు స్వామి భక్తులు ఎలా అవుతావు.నీవు కష్టములలో ఉన్నప్పుడు స్వామి నీకు చేయి ఇచ్చి కాపాడుతారు. చలించవద్దు.స్వామి నీకు తోడుగా వున్నారు.

5. **విభూది నమన నామ ధ్యానాది తీర్ధ!**

**స్వామి చయా పంచ ప్రణామృతాత్**

**హే తీర్ధ ,హే ఆ ర వీరే ,ప్రచితి,**

**న సోడి తీతయ  జయ స్వామి కె తి హోతి.!! !!""అసఖ్య"!!**

భా||◆విభూధి,నామం,స్మరణ,ధ్యానం, వారి తీర్ధం లను తీసుకొనేవారు స్వామి ఆ ఐదు అమృతాలలో వున్నారు అని గుర్తు పెట్టుకున్న వారికి స్వామి మన కర్మలను వీరి చేతిలో కి తీసుకొని ఎప్పడూ వరద హస్తంను,ఆశీస్సులు ఎప్పడూ ఇస్తారు, వదలరు.

## మాణిక్య ప్రభు స్త్రోత్రం

బయా,హర నాయక పుత్రా ప్రియ దత్త,వెంకమ్మ మోక్ష ప్రదాత ప్రియ ప్రభో !

మత సామరస్య బోధ ప్రియ దత్త, వేద గాన,వేద శాస్త్ర చర్చ ప్రియ ప్రభో!

నృత్య,గీతాది శాస్త్ర పోషిత ప్రియ దత్త,అక్కల్కోట స్వరూపస్య  ప్రియ ప్రభో !

గురుచరిత్ర గ్రంధ మహా ప్రియ దత్త, దత్త సింహాసన అధిపత ప్రియ ప్రభో!

విరజా-గురు సంగమ గంగ ప్రియ దత్త,దివ్యఆత్మ  స్వరూప ప్రియ ప్రభో!

గత రాగ ద్వేష,మంత్ర సిద్ధ ప్రదాత దత్త కళ్యాణవాస ప్రియ ప్రభో!

జన్మ వినాశ కర అష్టోత్తర ప్రియ దత్త,మోక్ష ప్రదాత,కరుణా ప్రియ ప్రభో!

దత్త గదీ అలంకర ప్రియ దత్త,దు:ఖ సంహార,అభయ ప్రదాత ప్రియ ప్రభో!

ఋణాను బంధ విమోచక ప్రియ దత్త,శ్రీ దాదా సోదర ప్రియ ప్రభో!

శంకరాచార్య స్త్రోత్ర ప్రియ దత్త,శ్రీ భుమాబాయి సంతాన ప్రాప్తి ప్రియ ప్రభో!

ఆశా గుణ గ్రాహక ప్రియ దత్త,దత్త స్వరూప సేవిత ప్రియ ప్రభో !

సకల కళ్యాణ ప్రధాన ప్రియ దత్త,యోగ దండ సంరక్షక ప్రియ ప్రభో!

సర్వత్రంత్ర మాణిక్ ప్రభు ప్రియ దత్త,గంధర్వ సుర మోక్ష ప్రదాత ప్రియ ప్రభో !

అన్నదాన సంతుష్ఠ ప్రియ దత్త,వేద అధ్యయన గురు శిష్య సేవిత ప్రభో !

అర్త కల్పతరు,కామధేను ప్రియ దత్త,నిజ భక్త కళ్యాణ కర ప్రియ ప్రభో !

వైకుంఠ, శ్రేష్ఠ ముని ఆనంద ప్రియ దత్త,మంగళ శోభాగ్య భక్త జన ప్రియ ప్రభో!

దమలీయ శుద్ధ ప్రశాంతతత ప్రియ దత్త,చైతన్య అతి పుణ్య మాయ ప్రియ ప్రభో !

సాక్షి మనోహర అలోకికక శక్తీ ప్రియ దత్త,అంధవికలాంగ వాత్సల్యప్రియ ప్రభో!

భక్త కార్య కల్పతరు,మోక్ష ప్రదాత  ప్రియ దత్త,ధర్మాచరణ,ధర్మ నిరత ప్రియ ప్రభో,!

బ్రహ్మజ్ఞాన సంపన్న ప్రియ దత్త,విశ్వ రూప ప్రేమ,కారుణ్య ప్రియ దత్త

అధ్భూత లీల ప్రదర్శనాయ,ధర్మ దండ, పాద ముద్ర ప్రసాదిత దత్త ప్రభో.

## వాసుదేవనంద సరస్వతి స్వామి విరచిత- శ్రీ దత్త హారతి

**1. కరితో ప్రేమే తుజ నిరంజన్ స్థిర వూని యామన!**

**దత్తాత్రేయా సద్గురువర్యా భావార్ధే కరూణ!!1!!**

భా!!.హే దత్తాత్రేయ, సద్గురువర్య, మీకు దోష,మాయ రహిత జ్యోతి తో మా మనస్సు స్థిరపడునట్లు హారతి ఇస్తాము.

**2. ధరణీవర నర పీడిత ఝాలే భవరోగే సర్వ!**

**కామ క్రోధాది కరిపువర్గే వ్యాపుని సగర్వ!!**

భా!!.ఈ భూమిపై అందరూ రోగములచే పిడితులు అయ్యారు.కామ, క్రోధ,రిపు మొదలగు షట్ రూపాలు ఈ జగత్తును వ్యాపించి ఉన్నాయి.

**3. యోగ,యాగ, తప, దాన్ నేణతీ అసతాంహి అపూర్వ!**

**సులభపణే నిజ భజనే త్యాంసి ఉద్దరిజో శర్వ!!**

యోగ,యాగ,తపస్సు,దినములు ఉన్నప్పటికిని, సహజ,సులభం అయిన నిజమైన భజన చే మాత్రమే ఉద్ధరింపబడతారు.

**4. అత్రిమునీచ్యా సదని తీనీ దేవ భుకేం యోతీ ।భిక్షుక్**

**హోవుని అనసూయే ప్రతి బోలతి త్రయమూర్తి!!**

భా!!,అత్రి మహాముని ఆశ్రమం కు త్రి మూర్తులు భిక్ష తీసుకోవటానికి వచ్చారు.భిక్షుకులై అనసూయ మాతను భోజనం అడిగారు.

**5. నగ్న హోఉని ఆహ్మంప్రతి ద్యా అన్న అసే వదతి ।**

**పరిసుని హోవుని నగ్న అన్న దె తంవ తే శిశు హోతీ॥**

భా!!.నగ్నంగా వద్దయించమన్న అనసూయ మాతబిడ్డలు గా భావించి భోజనం పెట్టదలచింది. అనసూయ మాత సంకల్పంతో శిశువులు గా మారారు.

**6. దుర్వాసాభిద మౌని జాహలా శంభు ప్రథమేంద్ర ।**

**బ్రహ్మ దేవ తో జాహలా చంద్రా జాహలా తో ఉపేంద్ర!**

**దత్తాత్రేయ జో వీత నిద్ర తో తారక యోగీంద్ర !**

**వాసుదేవ యచ్చరణ చింతునీ హో నిత్య అతంద్ర!**

భా!!.దుర్వాస ఋషి దగ్గర మౌనం దాల్చి (శాపం తీసుకొని)శంభుని ముందు ఉపేంద్ర గా,బ్రహ్మ దేవుడు చంద్రుడుగా,దత్తాత్రేయ వితనిద్ర ని తరించ గల యోగేంద్ర గా మారారు.వాసుదేవనంద సరస్వతి నిత్యం జాగురూపులై మీ చరణ చింతన లో వున్నారు.

**కరితో ప్రేమే తుజ నిరంజన్ స్థిరవూని యామన**

**దత్తాత్రేయా సద్గురువర్యా భావర్ధ కరూన॥**

# గురు ప్రదక్షిణ

**1.ధన్య ధన్య హో ప్రదక్షిణా సద్గురురాయాచీ!**

**ఝాలీ త్వరా సురవరా విమాన ఉతరాయాచి॥ 1॥**

భా!!.సద్గురురాయునికి ప్రదక్షిణ చేయడం వలన జన్మ ధన్యం అవుతుంది.స్వర్గం నుంచి వచ్చిన దేవతలు ప్రదక్షిణ కోసం విమానం దిగడానికి త్వర పడుతున్నారు.

**2.పదోపదీ అపార జ్యాల్యా పుణ్యాచ్యా రాశీ**

**సకలహి తీర్థే ఘడలి అహ్మా ఆదికరూని కాశీ ॥2॥**

భా!!.ప్రదక్షిణ లో ప్రతి అడుగుకు,సకల తీర్థాలు,కాశీ కంటే ఇప్పుడు అధిక పుణ్యం సద్గురు పాదాలలో లభిస్తోంది.

**3.మృదంగ తాళ ఘోష భక్త భావార్థే గాతీ**

**నామసంకీర్తనీ నిత్యా నందే నాచతీ॥3॥**

భా!!.మృదంగ, తాళ, ఘోష లతో భక్తులు భావ,అర్థంల గానం తో పాటు,అనంతం అయిన ఆనందంతో నామ సంకీర్తన లతో కలిపి నృత్యం చేస్తున్నారు.

**4. కోటీ బ్రహ్మహత్యా హరతీ కరితా దండవత।**

**లోటాంగణ ఘలితా మోక్ష లోళే పాయత ॥4॥**

భా!!కోటి బ్రహ్మ హత్య పాపం కేవలం సద్గురురాయునికి సాష్టాంగ నమస్కరించడం తో,సద్గురువు పాదముల చిన్న ప్రాంగణం లోనే మన పాపం తీసుకొని మోక్షం ఇస్తారు.

**:5..గురుభజనాచా మహిమా న కళే ఆగమ నిగమాసీ**

**అనుభవ తే జాణతీ జె గురుపదించే అభిలాషీ ॥5॥**

భా!!.సద్గురు భజన యొక్క మహిమ ఎవరికి తెలియనప్పటికి శ్రద్ధ,గురు ఆశీస్సులు ఉన్న వారికి మాత్రమే గురు పాదముల మీద అభిలాష కలుగుతుంది.(అర్థం అవుతుంది)

**6.ప్రదక్షిణా కరూనీ దేహభావే వాహిలా**

**శ్రీ రంగాత్మజ విఠ్ఠల పుడే ఉభా రాహిలా॥6॥**

భా!!ప్రదక్షిణ చేస్తూ దేహ భావన నశించి ఆత్మ సమర్పిస్తున్నారు.విష్ణువు నే శ్రీ రంగడు అయి వారి ముందు ప్రత్యక్షంగా నిలబడి వున్నారు.

**దత్త దిగంబరా యహో! స్వామి!మాలా భేటు జాయాహో**

**దిగంబరా దిగంబరా శ్రీ పాద వల్లభ దిగంబర.**

## ధ్యానాష్టకం

**త్రిభువన, పూర్ణ ప్రకాశ, సర్వేశ్వర, జగదీశ, దత్తాత్రేయ,**

**దత్తాత్రేయ జయ, త్రైలోక పతే ,**

**పరమాత్మ ,పరంజ్యోతి ,సద్గురు శ్రీ త్రైమూర్తి,**

**మునిజన, మానస చంద్రా, గురువర, ధైర్యసముద్ర ,**

**నిర్గుణ, నిర్వికార, పూర్ణానందావతారా,**

**అవతార శ్రీ వల్లభ, నరహరీ, త్రిభువనీ, దుర్లభ ,**

**కరుణానిధి, కమలాక్షా, త్రిగుణాత్మక ,యతిదక్షా,**

**దండ కమండలు, కరధర, షడ్ విధ ఆయుధ ,పరికర,**

**కిరీట, కుండల, మండిత, షడ్భుజమూర్తి ,విరాజిత,**

**కృష్ణా సంగమీ, తరువర శ్రీ మత్సాహ్యాయక, గురువర,**

**దుష్కృత కృత ,గురుభక్త ,పదీం తవ కృత ముక్త**

## స్వామి సమర్థ

**1.సద్గురు నాథా హాత జోడీతో అంత నకో పాహూ!**

**ఊకలునీ మనీచే హితగుజ సారే వద కవణ్యా దావూ ॥**

భా!!ఓ!సద్గురు నాథా! నన్ను మరవద్దు అని చేతులు జోడించి వేడుకుంటున్నాను. నా హృదయం లో వ్యక్తం అవుతున్న భావనలు ఎవరికి విన్నవించను!

**2.నిశీదినీ శ్రీమసి మమ హితార్థ తూ కితీ తుజ శీణ దేఊ!**

**హృదయీ వససి పరీ నచ దిససీ కైసే తుజ పాహూ ॥**

భా!!రాత్రి,పగలు మా హితం,ఉన్నతి కోసం మీరు ఎంతో శ్రమ తో కష్టపడుతున్నారు. నా హృదయంలోనే నివసించే మీరు నాకు ప్రత్యక్షం దయతో అవ్వండి.

**3.ఉత్తీర్ణ నహ్వే తుజ ఉపకార జరీ తను తుజ వాహూ!**

**బోధుని దావిసీ ఇహపర నశ్వర మనీ ఉరలా బాఊ ॥**

భా!!నాకు ఆధ్యాత్మికం గా ఉత్తీర్ణం అనే ఉపకారం చేసే మీకు నా శరీరం సమర్పిస్తున్నాను.నాకు ఇహ పరములు,శరీరం అశాశ్వతం అనే జ్ఞానమును నాకు భోధించండి.

**4.కోణ కురీల మీ కవణ కార్య మమ జనీ కైసా రాహూ!**

**కరీ మజ ఏసా నిర్భయ నిశ్చల సమ సకలా పాహూ ॥**

భా!!నేను ఎవరో,ఎక్కడి నుంచి వచ్చానో,ఏ కార్యం చేయాలో కూడా తెలియదు. నాకు నిర్భయ,నిశ్చలం ప్రసాదించి అన్నింటినీ అనుగ్రహించండి.

**5.అజాణ హతబల భ్రమిత మనిచీ తలమల కశీ సాహూ!**

**నిరసూన మాయా దావీ అనుభవ ప్రచితీ నకో పాహూ ॥**

భా!!నేను ఏమితెలియని అమాయక, బలంలేని,చపల చిత్త ఏమి తెలియని బాలుడను.నా భ్రమ అనే మాయని నశింపజేసి నా ఓర్పును పరీక్షించకుండా దయచేసి సుమార్గం తెలియజేయండి.

## శ్రీ స్వామి సమర్ధ అష్టోత్తర శతనామావళి స్తోత్రం

1. నృసింహః కాశ్యపో యోగీ స్వామినాధో యతీశ్వరః
ప్రజ్ఞాపుర నివాసీ చ చిరంజీవీ దిగంబరః
2. కౌపీనధారీ సన్యాసీ సమర్ధో జ్ఞానభాస్కరః
నారాయణ స్వరూపీ చ ధనదారా వివర్జితః
3. సర్వసంగ పరిత్యాగీ భక్తానాం జ్ఞానదో గురుః
బ్రహ్మేంద్రో బ్రాహ్మణో జ్ఞానీ క్షేత్రజ్ఞః సురవందితః
4. వందనీయః పూజనీయో ద్వంద్వాతీతో జగద్గురుః
సర్వజ్ఞః సర్వసాక్షీ చ సర్వాతీతః సురేశ్వరః
5. లంబోదరో విశాలాక్షో గోపాలో ధర్మ రక్షకః
ఆజానుబాహుర్ దర్మజ్ఞః శీఘ్రగామీ మలాంతకః
6. వేదాంతీ తత్వవేత్తా చ వేద వేదాంగ పారంగః
ధర్మాచార్యో గురుశ్రేష్టః పండితానాం శిరోమణిః
7. ప్రసన్న వదనః ప్రవ్రాణ్ ప్రాజ్ఞః ప్రజ్ఞాపురేశ్వరః
కామజిత్ క్రోధజిత్ త్యాగీ నిత్యముక్త స్సదాశివః
8. మాయాతీతో మహాబాహుర్ మహాయోగీ మహేశ్వరః
కాషాయ వస్త్ర కామారిః దంభాహంకార వర్జితః
9. ముండీ తుర్యాశ్రమీ హంసో ధ్యాన యోగ పరాయణః
ధ్యానయోగీ ధ్యానసిద్ధో నిర్వికల్పో నిరంజనః
10. గీతా పుస్తకధారీ గీతా పాఠ ప్రవక్తః
గీతాశాస్త్ర విశేషజ్ఞో గీతా శాస్త్ర వివర్ధనః
11. శివః శివకరః శైవః బ్రహ్మవిష్ణు శివాత్మకః
హరప్రియో హరిరూపః పాండురంగ సఖస్తధా
12. జగద్రూపో జగద్వంద్యో జగత్పూజ్యో జగత్సుఖః
జగద్బంధు జగత్పుత్రో జగన్మాతా జగత్పితా
13. ముక్తసంగః సదాముక్తో మునిః మౌన పారాయణః

గోవిందో గోవిందాం శ్రేష్ఠో మహాసిద్ధో మహామునిః

14. త్రిదండీ దండరహితో వర్ణాశ్రమ వివర్జితః

మంత్రకర్తా మంత్రవేత్తా జపయోగీ జపప్రియః

15. అక్రోధః సాత్త్వికః శాంతో జ్ఞానముద్రా ప్రదర్శకః

భక్తానాం వరదాతా చ భక్తానాం మార్గ దర్శకః

ఏతాని మధునామాని స్వామిరాజ మహాత్మనః యో నరః పఠతే స సుఖం చిరమశ్నుతే.

దిగంబరా దిగంబరా శ్రీ స్వామి సమర్థ దిగంబరా

## శ్రీ పాద వల్లభ స్తోత్రం

1. శ్రీ పాద వల్లభ గురో: వదనారవిందం
2. వైరాగ్యదీప్తి ప్రమోజ్వలమద్వితీయం
3. మందస్మితం సుమధురం కరుణార్ద్ర నేత్రం
4. సంసార తాపహరణం సతతం స్మరామి||
5. శ్రీ పాద వల్లభ గురో: కరకల్పవృక్షం
6. భక్తేష్ట దాననిరతం రిపుసంక్షయంవై
7. సంస్మరణ మాత్రచితి జాగరణం సుభద్రం
8. సంసార భీతి శమనం సతతం భజామి||
9. శ్రీ పాద వల్లభ గురో: పరమేశ్వరస్య
10. యోగీశ్వరస్య శివశక్తి సమన్వితస్య
11. శ్రీ పర్వతస్య శిఖరం ఖలు సన్నివిష్టం
12. త్రైలోక్య పావన పదాబ్జ మహం నమామి||
13. |దత్త దిగంబర దత్త దిగంబర శ్రీ పాద వల్లభ
    దత్త దిగంబర|
14. ||శ్రీ పాద రాజం శరణం ప్రపద్యే||

**శ్లో : కృతే జనార్ధనో దేవః త్రేతాయాం రఘునందనః**

**ద్వాపరే రామకృష్ణాచ కలౌ శ్రీపాద వల్లభః**

భా : కృత యుగములో జనార్ధనుడు,త్రేతా యుగములో రాముడు ద్వాపర యుగములో కృష్ణుడు,కలి యుగములో శ్రీపాద శ్రీవల్లభుడు, అవతార పురుషులని ఆది గురువు వేదవ్యాస మహర్షి తమ భవిష్యపురాణంలోప్రస్తావించారు.

## దత్తాత్రేయ తత్వం

**శాండిల్యోపనిషత్తు ఈ విధంగా దత్తాత్రేయ తత్వం వివరిస్తోంది**

దత్తాత్రేయం శివం శాంతం! ఇంద్రనీల నిభం ప్రభుం!! ఆత్మామాయారతం దేవం! అవధూత దిగంబరం !! భస్మోద్ధూళిత సర్వాంగం! జటాజూట ధరం విభుం!! చతుర్బాహుం ఉదారాంగం! ప్రఫుల్ల కమలేక్షణం!! జ్ఞానయోగనిధిం విశ్వగురుం! యోగి జన ప్రియం!! భక్తాను కంపినం ! సర్వ సాక్షిణం!! సిద్ధ సేవితం!! ఏవం యత్సతతం ధ్యాయేత్! దేవదేవం సనాతనం!!

ప్రముక్త స్సర్వపాపేభ్యో! నిశ్రేయస మవాప్నుయాత్ || "

## సులభ దత్త స్తోత్రం

1. భుక్తి,ముక్తి ప్రదాత త్రిమూర్తి దత్త, నీ పాద స్థానేమే మాకు ఆశ్రయము,గతి
2. సద్గురు పరబ్రహ్మ పర మాత్మ దత్త, నీ పాద స్థానమే మాకు ఆశ్రమము,గతి
3. ధర్మ,సత్య ప్రియ,వేద శాస్త్ర రూప, నీ పాద స్థానమే మాకు ఆశ్రమము,గతి
4. నిర్గర్వ రూప,త్రిమూర్తి రూప, నీ పాద స్థానమే మాకు ఆశ్రమము,గతి
5. శ్రీ పాద వల్లభ, శ్రీ నృసింహ, నీ పాద స్థానమే మాకు ఆశ్రమము,గతి
6. మాణిక్య ప్రభువా,అక్కలకోట స్వామి, నీ పాద స్థానమే మాకు ఆశ్రమము,గతి
7. అనసూయ తనయ,జ్ఞాన ప్రబోధ, నీ పాద స్థానమే మాకు ఆశ్రమము,గతి
8. త్రిశుల ధారి,త్రి గుణా తీత, నీ పాద స్థానమే మాకు ఆశ్రమము,గతి.
9. వాసుదేవ ప్రియ,తేజో స్వరూప, నీ పాద స్థానమే మాకు ఆశ్రమము,గతి
10. చిన్మయానంద చిత్స్వరూప దత్త, నీ పాద స్థానమే మాకు ఆశ్రమము,గతి.

## దత్త భజన

1. అనసూయత్రి సుకుమారా శ్రీపాద వల్లభ దిగంబర
2. దత్త దాయాఘన దాయావరా !!శ్రీ పాద!!
3. పద్మ కమండలు గదా ధారా !!శ్రీ పాద!!
4. త్రిశుల హే శోభకార !!శ్రీ పాద!!
5. షట్ విధ ఆయుధ పరికరా !!శ్రీ పాద!!
6. పూర్ణానంద అవతారా !!శ్రీ పాద!!
7. శుభ స్మర రుద్ర క్ష ఆభరణా !!శ్రీ పాద!!
8. భావ భయ దుఃఖ నివారణ !!శ్రీ పాద!!
9. కాషాయంబర వాసన ధర !!శ్రీ పాద!!
10. శ్రీ మేఘశ్యామ సుందర !!శ్రీ పాద!!
11. అవధూత హే గిరి వర !!శ్రీ పాద!!
12. ఓజో స్థే జో ద్యుతిధారా !!శ్రీ పాద!!
13. షట్ భుజ మూర్తి విరజితా !!శ్రీ పాద!!
14. విశ్వరూప హే విశ్వంభరా !!శ్రీ పాద!!
15. భక్త ప్రియ వజ్ర పింజర !!శ్రీ పాద!!
16. దీనాంచా ఉద్ధార కర !!శ్రీ పాద!!
17. దత్తాత్రేయ అవతార !!శ్రీ పాద!!
18. శ్రీ పాద నరసింహ అవతార

!!శ్రీ పాద!!

19.నిత్య నిరంజన్ ఓంకారా

!!శ్రీ పాద!!

20.కలియుగ యే సి

అవతార

!!శ్రీ పాద!!

21.జన్మ ఘే సితూ పిఠాపుర

!!శ్రీ పాద!!

22.సత్ చిత్ ఘనతూ

దిగంబర

!!శ్రీ పాద!!

23.శాశ్వత పావన తపోవర

!!శ్రీ పాద!!

24.శబ్ధ దావిసి ఓం కార

!!శ్రీ పాద!!

25.కృష్ణ సంగమి తారు వర

!!శ్రీ పాద!!

26.నిత్య విసే ఔ దుంబర

!!శ్రీ పాద!!

27.విప్ర రూప వైరాగ్య ధర

!!శ్రీ పాద!!

28.ప్రియజన హే

పరమేశ్వర

!!శ్రీ పాద!!

29.హే ముని జన మానస

చంద్ర

!!శ్రీ పాద!!

30.ఓ గురు ధైర్య సముద్ర

!!శ్రీ పాద!!

31.జగదీశ జగధ్ధోధార

!!శ్రీ పాద!!

32.ఉద్ధారి మాజీ గురు వర

!!శ్రీ పాద!!

33.కరుణానిధి కారుణాకర

!!శ్రీ పాద!!

34.నిర్గుణ హే నిర్వికార

!!శ్రీ పాద!!

35.గురురాయ కల్యాణ్ కర

!!శ్రీ పాద!!

36.నిజానిధి ధృఢ కర

!!శ్రీ పాద!!

37.చిన్మయ చిత్ ఖన

చిదంబర

!!శ్రీ పాద!!

38.అంతర్ యోగి

అగోచరా

!!శ్రీ పాద!!

39.బ్రహ్మ విష్ణు మహేశ్వరా

!!శ్రీ పాద!!

40.స్వామి సమర్ధ కృపాకర

!!శ్రీ పాద!!

41.దిగంబర దిగంబర

శ్రీపాద వల్లభ దిగంబర.

# శ్రీ దత్తాత్రేయ వజ్రకవచ స్తోత్రం

అస్య శ్రీదత్తాత్రేయ వజ్రకవచస్తోత్ర మంత్రస్య,

కిరాతరూపీ మహారుద్ర ఋషిః, అనుష్టుప్ ఛందః,

శ్రీదత్తాత్రేయో దేవతా, ద్రాం బీజం, ఆం శక్తిః, క్రౌం కీలకమ్,

ఓం ఆత్మనే నమః,ఓం ద్రీం మనసే నమః, ఓం ఆం ద్రీం శ్రీం సౌః, ఓం క్లాం క్లీం క్లూం క్లైం క్లౌం క్లః

శ్రీ దత్తాత్రేయ ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగః.

## ధ్యానమ్

జగదంకురకందాయ సచ్చిదానందమూర్తయే |

దత్తాత్రేయాయ యోగీంద్రచంద్రాయ పరమాత్మనే ||

కదా యోగీ కదా భోగీ కదా నగ్నః పిశాచవత్ |

దత్తాత్రేయో హరిః సాక్షాద్ భుక్తిముక్తి ప్రదాయకః ||

దిగంబరం భస్మసుగంధ లేపనం చక్ర త్రిశూలం డమరుం గదాయుధమ్ |

పద్మాసనం యోగిమునీంద్రవందితం దత్తేతినామస్మరణేన నిత్యమ్ ||

## అథ వజ్రకవచమ్

ఓం దత్తాత్రేయః శిరః పాతు సహస్రాబ్జేషు సంస్థితః |

భాలం పాత్వానసూయేయశ్చంద్రమండలమధ్యగః ||

కూర్చం మనోమయః పాతు హం క్షం ద్విదలపద్మభూః |

జ్యోతీరూపోఽక్షిణీ పాతు పాతు శబ్దాత్మకః శ్రుతీ ||

నాసికాం పాతు గంధాత్మా ముఖం పాతు రసాత్మకః |

జిహ్వాం వేదాత్మకః పాతు దంతోష్ఠౌ పాతు ధార్మికః ||

కపోలావత్రిభూః పాతు పా త్వశేషం మమాత్మవిత్ |

సర్వాత్మా షోడశారాబ్జస్థితః స్వాత్మాఽవతాద్ గలమ్ ||

స్కంధౌ చంద్రానుజః పాతు భుజౌ పాతు కృతాదిభూః |

జత్రుణీ శత్రుజిత్ పాతు పాతు వక్షఃస్థలం హరిః ||

కాదిఠాంతద్వాదశారపద్మగో మరుదాత్మకః |

యోగీశ్వరేశ్వరః పాతు హృదయం హృదయస్థితః ||

పార్శ్వే హరిః పార్శ్వవర్తీ పాతు పార్శ్వస్థితః స్మృతః |
హఠయోగాది యోగజ్ఞః కుక్షిం పాతు కృపానిధిః ||

డకారాదిఫకారాంత దశారసరసీరుహే |
నాభిస్థలే వర్తమానో నాభిం వహ్న్యాత్మకోఽవతు ||

వహ్నితత్వమయో యోగీ రక్షతాన్మణిపూరకమ్ |
కటిం కటిస్థబ్రహ్మాండవాసుదేవాత్మకోఽవతు ||

బకారాదిలకారాంత షట్పత్రాంబుజబోధకః |
జలతత్వమయో యోగీ స్వాధిష్ఠానం మమావతు ||

సిద్ధాసన సమాసీన ఊరూ సిద్ధేశ్వరోఽవతు |
వాదిసాంతచతుష్పత్రసరోరుహనిబోధకః ||

మూలాధారం మహీరూపో రక్షతాద్ వీర్యనిగ్రహీ |
పృష్ఠం చ సర్వతః పాతు జానున్యస్తకరాంబుజః ||

జంఘే పాత్వవధూతేంద్రః పాత్వంఘ్రీ తీర్థపావనః |
సర్వాంగం పాతు సర్వాత్మా రోమాణ్యవతు కేశవః ||

చర్మం చర్మాంబరః పాతు రక్తం భక్తిప్రియోఽవతు |
మాంసం మాంసకరః పాతు మజ్జాం మజ్జాత్మకోఽవతు ||

అస్థీని స్థిరధీః పాయాన్మేధాం వేధాః ప్రపాలయేత్ |
శుక్రం సుఖకరః పాతు చిత్తం పాతు దృఢాకృతిః ||

మనోబుద్ధిమహంకారం హృషీకేశాత్మకోఽవతు |
కర్మేంద్రియాణి పాత్వీశః పాతు జ్ఞానేంద్రియాణ్యజః ||

బంధూన్ బంధూత్తమః పాయాచ్ఛత్రుభ్యః పాతు శత్రుజిత్ |
గృహారామధనక్షేత్రపుత్రాదీన్ శంకరోఽవతు ||

భార్యాం ప్రకృతివిత్ పాతు పశ్వాదీన్ పాతు శార్‌ఙ్గభృత్ |
ప్రాణాన్ పాతు ప్రధానజ్ఞో భక్ష్యాదీన్ పాతు భాస్కరః ||

సుఖం చంద్రాత్మకః పాతు దుఃఖాత్ పాతు పురాంతకః |
పశూన్ పశుపతిః పాతు భూతిం భూతేశ్వరో మమ ||

ప్రాచ్యాం విషహరః పాతు పాత్వాగ్నేయ్యాం మఖాత్మకః |
యామ్యాం ధర్మాత్మకః పాతు నైరృత్యాం సర్వవైరిహృత్ ||

వరాహః పాతు వారుణ్యాం వాయవ్యాం ప్రాణదోఽవతు |
కౌబేర్యాం ధనదః పాతు పాత్వైశాన్యాం మహాగురుః ||

ఊర్ధ్వం పాతు మహాసిద్ధః పాత్వధస్తాజ్జటాధరః |
రక్షాహీనం తు యత్ స్థానం రక్షత్వాదిమునీశ్వరః ||

ఇతి శ్రీ రుద్రయామళే హిమవత్ఖండే మంత్రశాస్త్రే ఉమామహేశ్వరసంవాదే

## శ్రీ దత్తాత్రేయ వజ్రకవచమ్ - తాత్పర్యం

పూర్వం వేదవ్యాస మహర్షిని సంకల్పసిద్ధి పొందే ఉపాయం చెప్పమని ఋషులు అడిగిరి. అందుకు వేదవ్యాస మహర్షి, ఒక్కసారి చదివితే చాలు సంకల్పాన్ని సిద్ధింపచేసేది, భోగమోక్షాలను ప్రసాదించేది చెపుతాను, అందరూ వినండి అంటూ ఉపక్రమించాడు.

హిమవత్పర్వత గౌరీశృంగంపై రత్నసింహాసనం మీద ఆసీనుడై ఉన్న పరమేశ్వరునితో ఒకనాడు పార్వతీ దేవి, "ఓ లోక శంకరా! నీవల్ల అనేక మంత్రాలను, యంత్రాలను, తంత్రాలను తెలుసుకున్నాను. ఇప్పుడు మహీతలాన్ని దర్శించాలని కోరుకుంటున్నాను" అని పలికింది. పార్వతి కోరికను సంతోషంతో అంగీకరించిన పరమేశ్వరుడు వృషభవాహనం పై బయలు దేరి భూలోక వింతలు చూపించసాగాడు. వారు వింధ్య పర్వత ప్రాంతంలోని ఒక దుర్గమమైన అరణ్యానికి చేరుకున్నారు. అక్కడ వారికి గొడ్డలి ధరించి సమిధలను సేకరిస్తున్న ఒక కిరాతుడు కనిపించాడు. అతని శరీరం వజ్రము వలె ధృఢముగా ఉన్నది. ఇంతలో ఒక పెద్ద పులి అతని పై దాడి చేయుటకు వేగముగా వచ్చినది. అయితే దానిని చూచిన కిరాతుడు తనను రక్షించుకొనుటకు ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. పైగా సంతోషముతో నిర్భయముగా నిలబడి ఉన్నాడు. అదే సమయములో ఒక లేడి పరిగెత్తుకుంటూ అక్కడకు రాగా దానిని చూచిన పులి బెదిరి పారిపోయింది.

ఈ వింతను చూసిన పార్వతి శంకరునితో "ఏమాశ్చర్యం! ప్రభూ, ఎదురుగా చూడు" అన్నది. దానికి పరమేశ్వరుడు "దేవీ! మేము చూడనిదంటూ లోకంలో ఏ కొంచమూ లేదు. వాక్కులకు, మనస్సుకు అందని అద్భుతం నీకు చెబుతాను, విను" అంటూ చెప్పనారంభించాడు.

ఈ భిల్లుని పేరు దూరశ్రవుడు. పరమ ధార్మికుడు. ప్రతీరోజూ అడవికి వెళ్ళి కష్టపడి సమిధలూ, దర్భలూ, పుష్పాలూ, కందమూల ఫలాలూ తెచ్చి మునీంద్రులకిస్తాడు. ప్రతిఫలంగా తానేమీ కోరడు. ఆ మునులందరూ కూడా అతని పట్ల దయతో ఉంటారు.

అక్కడే దలాదనుడను మహాయోగి ఉన్నాడు. ఒకనాడు దలాదనుడు, "దత్తాత్రేయుడు స్మర్తృగామి (స్మరించినవారి వద్దకు తక్షణమే వెళతాడు)" అని విన్న కథను తలుచుకొని, దత్తుని స్మరించాడు. మరుక్షణంలో దత్త యోగీంద్రుడు అక్కడ ప్రత్యక్షమయ్యాడు. దలాదన మహర్షి ఆశ్చర్యానందాలు పెల్లుబికగా ఆయనను పూజించి, "ఓ దత్తాత్రేయ మహామునీ! నా ఆహ్వానం విని నీవు విచ్చేశావు. స్మర్తృగామివని విని, కేవలం పరీక్షించడానికే నిన్ను స్మరించాను. నా అపరాధం మన్నించు." అన్నాడు. అందుకు దత్త భగవానుడు ఆ మునితో "నా ప్రకృతి ఇటువంటిది. భక్తితోగాని, భక్తి లేకుండా కాని అనన్యచిత్తంతో నన్ను స్మరించిన వారి వద్దకు వెళ్ళి వారి కోరికలు తీరుస్తాను" అని చెప్పాడు. "నీవు తలచుకున్నందుకు వచ్చాను గదా, నీకు ఏమి కావాలో కోరుకో" అని దత్తుడు అడుగగా, దలాదుడు, "ఓ మునిపుంగవా! నేనేమీ అడగను. నీ మనస్సులో ఉన్నది, నాకు శ్రేయస్కరమైనది నాకు ప్రసాదింపుము" అన్నాడు.

శ్రీ దత్తాత్రేయుడు, "నా వజ్రకవచం ఉన్నది, తీసుకో" అని చెప్పగా, దలాదుడు అంగీకరించాడు. దత్తుడు తన వజ్రకవచమునకు సంబంధించిన ఋషినీ, ఛందస్సునూ చెప్పి, న్యాసం, ధ్యానం, ప్రయోజనము అన్నీ వివరించి చెప్పాడు.

**దత్తాత్రేయ ధ్యానమ్ :**

జగత్తు అనే మొక్కకు దుంప వంటి వాడు, సచ్చిదానంద మూర్తి, యోగీంద్రచంద్రుడు, పరమాత్మ అయిన దత్తాత్రేయునికి నమస్కారము. ఒకప్పుడు యోగి, ఒకప్పుడు భోగి, ఒకప్పుడు నగ్నంగా పిశాచి వలె ఉండే దత్తాత్రేయుడు ప్రత్యక్ష హరి స్వరూపుడు. భుక్తి ముక్తి ప్రదాయకుడు. ఆయన ప్రతిదినమూ వారణాసిలో స్నానము, కొల్హాపురంలో జపము, మాహురీపురంలో భిక్ష స్వీకరించి, సహ్యాద్రిపై శయనిస్తాడు. ఆయన శరీరం ఇంద్రనీలమణి వలె, కాంతి వెన్నెల వలె, జటలు వైఢూర్యం వలే ఉంటాయి. కన్నులు తెల్లగా మైత్రితో, కనుపాపలు చాలా నీలంగా ఉంటాయి. కనుబొమలూ, గుండెలపై రోమాలూ, గెడ్డమూ, మీసాలూ నల్లగా ఉంటాయి. నవ్వు పొగమంచు కంటే చల్లగా, కంఠం

శంఖం కంటే అందంగా ఉంటాయి. భుజాలు పుష్టిగా ఉంటాయి. బాహువులు పొడవుగా, చేతులు చిగుళ్ళ కంటే కోమలంగా ఉంటాయి. వక్షస్థలం విశాలంగా బలిసి ఉంటుంది. పలుచటి ఉదరంతో, విశాలమైన పిరుదులతో, అందంగా ఉంటాడు. కటి స్థలం విశాలంగా, తొడలు అరటిబోదెల వలె ఉంటాయి. చక్కటి మోకాళ్ళు, పిక్కలూ కలిగి ఉంటాడు. చీలమండలు గూఢంగా ఉంటాయి. పాదాల పైభాగాలు తాబేటి డిప్పల వలె ఉంటాయి. అరికాళ్ళు ఎర్ర తామర పువ్వుల వలె అందంగా ఉంటాయి.

ఆయన మృగచర్మమును వస్త్రంగా ధరిస్తాడు. ప్రతీక్షణమూ తనను తలచుకున్న వారి వద్దకు వెళుతుంటాడు. జ్ఞానోపదేశం చేయటమంటే ఇష్టం. ఆపదలు తొలగించటం ఆయన దీక్ష. సిద్ధాసనంలో నిటారుగా కూర్చుని ఉంటాడు. నవ్వు ముఖం. ఎడమచేత వరదముద్ర, కుడిచేత అభయ ముద్ర. బాలురు, ఉన్మత్తులు, పిశాచాలతో కలిసి తిరుగుతుంటాడు. త్యాగి. భోగి. మహాయోగి. నిత్యానందుడు. నిరంజనుడు, సర్వరూపి, సర్వదాత, సర్వగామి. సర్వకామదుడు. భస్మోద్ధూళిత శరీరుడు. మహాపాతకాలను నాశనం చేసేవాడు. భోగ మోక్ష ప్రదాయకుడు.

"ఇలా ధ్యానం చేసి అనన్యచిత్తంతో నా వజ్రకవచాన్ని పఠించాలి. సర్వత్రా నన్నే దర్శిస్తూ, నాతో సంచరించాలి" అని దత్తుడు తెలిపాడు.

దత్తుడు దిగంబరుడు, భస్మ సుగంధం పూసుకున్నవాడు. చక్రం, త్రిశూలం, డమరువు, గద అనే ఆయుధాలు ధరించినవాడు. పద్మాసనుడు. యోగీంద్రులూ, మునీంద్రులూ నిత్యమూ ఆయనను "దత్తా, దత్తా" అంటూ నమస్కరిస్తూంటారు.

**దత్తాత్రేయ వజ్రకవచమ్ :**

ఓం, దత్తాత్రేయుడు సహస్రార కమలంలో ఉండి, శిరస్సును రక్షించుగాక. అనసూయేయుడు చంద్రమండల మధ్యభాగంలో ఉండి ఫాలాన్ని కాపాడుగాక. మనోమయుడు హం క్షం ద్విదళ పద్మభవుడై భ్రూమధ్యమును రక్షించుగాక. జ్యోతిరూపుడు రెండు కన్నులను, శబ్ద స్వరూపుడు రెండు చెవులను, గంధ స్వరూపుడు ముక్కును, రస స్వరూపుడు నోటిని, వేద స్వరూపుడు నాలుకను, ధర్మ స్వరూపుడు దంతాలను మరియూ రెండు పెదవులను కాపాడుగాక. అత్రిభవుడు నా చెక్కిళ్ళను, ఆ తత్వవేత్త నా ముఖమంతటినీ కాపాడుగాక. సర్వస్వరూపుడు, నా ఆత్మలో ఉండేవాడు షోడశారకమలంలో ఉండి, నా కంఠాన్ని రక్షించుగాక. చంద్రానుజుడు నా భుజ శిరస్సులను, కృతాదిభవుడు నా భుజాలను, శత్రుజిత్తు కొంకులను, హరి వక్షస్థలాన్ని కాపాడుగాక. కకారాది ఠకారాంతమైన ద్వాదశారకమలంలో ఉన్న వాయు స్వరూపుడు యోగీశ్వరేశ్వరుడు నా హృదయాన్ని రక్షించుగాక. పార్శ్వస్థితుడనే హరి నా పార్శ్వాలను, హఠయోగాది యోగజ్ఞుడు మరియు కృపానిధి నా

కుక్షినీ కాపాడుగాక. డకారాది ఫకారాంతం కల దశారకమలంలో ఉండే అగ్ని స్వరూపుడు నా నాభిని, వహ్నితత్త్వమయుడైన యోగి నా మణిపూరకాన్ని రక్షించుగాక. కటిలోని బ్రహ్మాండ వాసుదేవ స్వరూపుడు నా కటిని కాపాడుగాక. బకారాది లకారాంతమైన షట్పత్రకమలాన్ని వికసింపచేసే జలతత్త్వమయుడైన యోగి నా స్వాధిష్ఠాన చక్రాన్ని రక్షించుగాక. సిద్ధాసనంలో కూర్చున్న సిద్ధేశ్వరుడు నా ఊరువులను కాపాడుగాక. వకారాది సకారాంతమైన నాలుగు రేకుల కమలాన్ని వికసింపచేసే మహీరూపుడైన వీర్యనిగ్రహశాలి, మోకాళ్ళపై హస్తపద్మాలు పెట్టుకున్నవాడు నా మూలాధార చక్రాన్ని, ఇంకా అన్ని వైపులనుండీ నా పృష్ఠాన్ని రక్షించుగాక. అవధూతేంద్రుడు నా పిక్కలను, తీర్థపావనుడు నా రెండు పాదాలను, సర్వాత్ముడు నా సర్వాంగాలను కాపాడుగాక.

కేశవుడు నా రోమాలను రక్షించుగాక. చర్మాంబరుడు నా చర్మాన్ని, భక్తిప్రియుడు నా రక్తాన్ని, మాంసకరుడు నా మాంసాన్ని, మజ్జాస్వరూపుడు నా మజ్జను, స్థిరబుద్ధి గలవాడు నా అస్థులను, వేధ నా మేధను, సుఖకరుడు నా శుక్రాన్ని కాపాడుగాక. దృఢాకృతి నా చిత్తాన్ని, హృషీకేశాత్మకుడు నా మనస్సును, బుద్ధిని, అహంకారాన్ని, ఈశుడు నా కర్మేంద్రియాలను, అజుడు నా జ్ఞానేంద్రియాలను రక్షించుగాక. బంధూత్తముడు నా బంధువులను కాపాడుగాక. శత్రుజిత్తు నన్ను శత్రువులనుండి కాపాడుగాక. శంకరుడు నా ఇల్లు, తోట, ధనం, పొలం, పుత్రులు మొదలైనవి రక్షించుగాక. ప్రకృతివిదుడు నా భార్యను కాపాడుగాక. శార్ జ్గభృత్తు నా పశువులను రక్షించుగాక. ప్రధానజ్ఞుడు నా ప్రాణాలను, భాస్కరుడు నా భక్ష్యాదులను, చంద్రాత్మకుడు నా సుఖాన్ని పాలించుగాక. పురాంతకుడు నన్ను దుఃఖం నుండి రక్షించుగాక. పశుపతి నా పశువులను, భూతేశ్వరుడు నా ఐశ్వర్యాన్ని పాలించుగాక.

విషహరుడు తూర్పున, యజ్ఞస్వరూపుడు ఆగ్నేయాన, ధర్మాత్మకుడు దక్షిణాన, సర్వవైరిహృత్ నైరృతి మూల, వరాహుడు పడమటి దిక్కున, ప్రాణదుడు వాయువ్యపు మూల, ధనదుడు ఉత్తరాన, మహాగురుడు ఈశాన్యాన, మహాసిద్ధుడు ఊర్ధ్వదిక్కున, జటాధరుడు అధోదిశన రక్షించాలి. ఆది మునీశ్వరుడు ఏ దిక్కు రక్షణ లేకుండా ఉంటే ఆ దిక్కును కాపాడాలి.

"ఈ నా వజ్రకవచాన్ని ఎవడు చదివినా విన్నా వాడు వజ్రకాయుడు చిరంజీవి కాగలడు. అతడు త్యాగి, భోగి, మహాయోగి, సుఖ దుఃఖ రహితుడు, సర్వత్ర సిద్ధసంకల్పుడు, జీవన్ముక్తుడు అయి వర్తమానంలో ఉంటాడు." అని చెప్పి దత్తాత్రేయ యోగి అంతర్ధానం చెందాడు. దలాదుడు కూడా అది జపించి జీవన్ముక్తుడైనాడు. దూరశ్రవుడు అనే భిల్లుడు అప్పుడు దీనిని విన్నాడు. ఒక్కసారి విన్నంతనే వజ్రకాయుడయ్యాడు.

దత్తాత్రేయ కవచమంతా శివుని నోట విన్న పార్వతి, "ఈ కవచం మహత్మ్యమూ, ఉపయోగించే విధానమూ తెలియచేయ"మని అన్నది. వినయంగా అడిగిన పార్వతి ప్రశ్నకు, "ఓ పార్వతీ ఏకాగ్రతతో విను. ధర్మార్థకామ మోక్షాలకు ఇదే ఆధారం"

"ఇది ఏనుగులనూ, గుర్రాలనూ, రథాలనూ, కాలిబంట్లనూ, సర్వైశ్వర్యాన్ని ఇస్తుంది. పుత్ర మిత్ర కళత్రాది సర్వసంతోష సాధనము. వేదశాస్త్రాది విద్యలకు నిధానము. సంగీత, శాస్త్ర సాహిత్య, సత్కవిత్వాలను ప్రసాదిస్తుంది. బుద్ధిని, విద్యను, తలపును, ప్రజ్ఞను, మతిని, నేర్పును ఇస్తుంది. శత్రువులను శీఘ్రమే సంహరిస్తుంది. యశస్సును, కీర్తినీ పెంచుతుంది."

"దీనిని వెయ్యి సార్లు జపిస్తే ఎనిమిది మహారోగాలూ, పదమూడు సన్నిపాతాలూ, తొంభై ఆరు కంటిజబ్బులూ, ఇరవై మేహ రోగాలూ, పద్దెనిమిది కుష్ఠు రోగాలూ, ఎనిమిది విధాల గుల్మాలూ, ఎనభై వాత రోగాలూ, నలభై పైత్య రోగాలూ, ఇరవై శ్లేష్మ రోగాలూ, క్షయ, చాతుర్థికం మొదలైనవీ, మంత్ర యంత్ర, కుత్సిత యోగాదులూ, కల్పతంత్రాదుల వల్ల కలిగించినవీ, బ్రహ్మరాక్షసులూ, భేతాళులూ, కూష్మాండాది గ్రహాలూ, వీటి వల్ల కలిగినవీ, ఆయా దేశకాలాలలో ఉన్నవీ, తాపత్రయం వల్ల కలిగినవీ, నవగ్రహాల వల్ల ఏర్పడినవీ, మహాపాతకాల వల్ల కలిగినవీ, అన్ని రోగాలూ పూర్తిగా నశిస్తాయి. ఇది నిశ్చయం."

"పది వేలసార్లు జపిస్తే గొడ్రాలు పుత్రవతి అవుతుంది. ఇరవై వేలసార్లు జపిస్తే అపమృత్యుజయం లభిస్తుంది. ముప్పై వేల సార్లు జపిస్తే ఆకాశ సంచారం అలవడుతుంది. కోటిమార్లు జపిస్తే సర్వకార్యాలు సాధ్యమవుతాయి. లక్ష సార్లకే కార్యసిద్ధి కలుగుతుంది. సంశయం లేదు."

"విషముష్టి చెట్టు మొదట దక్షిణాభిముఖంగా ఒక్క నెల జపిస్తే శత్రువు వికలేంద్రియుడవుతాడు. వృద్ధికి మేడి చెట్టు మొదటా, సిరి కోసం లక్ష్మీ బిల్వం మొదటా, అరిష్టాదుల శాంతికి చింతచెట్టు మొదటా, ఓజస్సు కోసం రావి చెట్టు మొదటా, భార్య కొరకై తీయ మామిడి చెట్టు మొదటా, జ్ఞానార్థం తులసి చెంతా జపించాలి. సంతతి కావాలనుకొనేవారు గర్భగృహంలో, ధనార్థులు మంచి క్షేత్రాలలో, పశువులు కోసం గోశాలలో, ఏ కోరిక గలవరైనా దేవాలయంలోనూ జపించాలి."
"బొడ్డులోతు నీటిలో నిలబడి సూర్యుని చూస్తూ వేయిసార్లు జపించినవాడు యుద్ధంలోగానీ, శాస్త్రవాదంలో గానీ జయిస్తాడు. గొంతులోతు నీటిలో రాత్రిపూట కవచం పఠిస్తే, జ్వరం, అపస్మారం, కుష్ఠు మొదలైన రోగాలూ తాపజ్వరాలూ తొలిగిపోతాయి."

"ఏది ఏది ఎక్కడ స్థిరంగా ఉంటుందో, ఏది ఏది ప్రసన్నమైతే అది నివారణమౌతుందో దాని కొరకు అక్కడ జపిస్తే సిద్ధి కలుగుతుంది. ఇది నిశ్చయం."

అని శివుడు చెప్పాడు. ఈ వజ్రకవచాన్ని పఠించినవాడు దత్తాత్రేయ సమానుడౌతాడు. ఈ విధంగా దత్తాత్రేయుడు దలాదునికి చెప్పినది, శివుడు పార్వతికి తెలియచేశాడు. ఈ కవచమును పఠించినవాడు ఈ లోకంలో దత్తుని వలె యోగి, చిరాయుష్మంతుడు అయి చరిస్తాడు.

**శ్రీ దత్తాత్రేయ వజ్రకవచ స్తోత్రం సంపూర్ణం**

## శ్రీ దత్త స్తోత్రము

ప్రథమంతు మహాయోగీ, ద్వితీయం ప్రభురీశ్వర:

త్రుతీయంతు త్రిమూర్తి శ్చ, చతుర్థం జ్ఞానసాగర://

పంచమం జ్ఞానవిజ్ఞాన: షష్ఠమం సర్వమంగళ:

సప్తమం పుండరీకాక్షో, అష్టమం దేవవల్లభ://

నవమం దేవదేవేక్ష, దశమో నందదాయక:

ఏకాదశం మహారుద్రో, ద్వాదశం కరుణాకర://

ఏవం ద్వాదశనామాని దత్తాత్రేయమహామునే: కీర్తియన్ పురుషో లోకే

సర్వపాపై: ప్రముచ్యతే// సర్వపాపై: ప్రముచ్యతే//

## శ్రీ దత్త హారతి

1. త్రిగుణాత్మకత్రైమూర్తి దత్తహాజణా, త్రిగుణీ అవతారా త్రైలోక్యరాణా ||1||

నేతినేతి శబ్దనాయే అనుమానా, సురవర మునిజన యోగి సమాధి నయేధ్యావా .

జయదేవ జయదేవ జయశ్రీ గురుదత్త హారతి -ఓవాళిత హారతి భవచింత

2. సబాహ్యాభ్యాంతరీ తూ ఏకదత్త, ఆభ్యాగానీ కైంచీ కళ్ల హిమాతా | పరాహీపరతలీ తేదౌ

కైంచాహాహేతా, జన్మమరణచా పురలాసే అంతా || జయ||

3. దత్తాయేఉనియా ఉభారాకలా, సద్భావే సాష్టాంగే ప్రణిపాతకేలా || ప్రసన్నహోఉని ఆశీర్వాద

దిధలా, జన్మ మరణాంచా పేరాచుకవీలా || జయ||

4 దత్తా దత్తా ఐసే లాంగలే ధ్యానా, హారాపాలే మనలో ఉన్ననా | మీతు పణాచీ మూవీ చోలవణా,

ఏకజనార్దనీ శ్రీ దత్తధ్యానా || జయ||

# శ్రీదత్త స్తవరాజః

శ్రీశుక ఉవాచ

మహాదేవ! మహాదేవ! దేవదేవ! మహేశ్వర!

దేవదేవ స్తవం దివ్యం శ్రోతుమిశ్చామ్యహం ప్రభో!! 1 !!

దత్తస్య వద మాహాత్మ్యం దేవదేవ దయానిధే1

దత్తాత్పరతరం నాస్తి  పురా వ్యాసేన కీర్తితమ్!! 2 !!

జగద్గురుర్జగన్నాథో గీయతే నారదాదిభిః!

తత్స్వ్యం బ్రూహి మే దేవ! కరుణాకర!శంకర!! 3 !!

శ్రీమహాదేవ ఉవాచ

శృణు దివ్యం వ్యాసపుత్ర! గుహ్యాద్గుహ్యతరం మహత్!

యస్య స్మరణమాత్రేణ ముత్యతే సర్వబంధనాత్!! 4 !!

సత్తం సనాతనం బ్రహ్మ నిర్వికారం నిరంజనం!

ఆదిదేవం నిరాకారం వ్యక్తంగుణావివాఋుఋుటాంఆ!! 5 !!

నామరూపక్రియాతీతం నిస్సంగం దేవవందితమ్!

నారాయణం శివం శుద్ధం దృశ్యదర్శనవందితమ్!! 6 !!

పరేశం పార్వతీకాంతం రమాధీశం దిగంబరమ్!

నిర్మలో నిత్యతృప్తాత్మా నిత్యానందో మహేశ్వరః!! 7 !!

బ్రహ్మా విష్ణుశ్శివస్సాక్షాత్ గోవిందో గతిదాయకః!

పీతాంబరధరో దేవో మాధవస్సురసేవితః!! 8 !!

మృత్యుంజయో మహారుద్రః కార్తవీర్యవరప్రదః!

ఓమిత్యేకాక్షరం బీజం క్షరాక్షరపదం హరిమ్!! 9 !!

గయాకాశీకురుక్షేత్రం ప్రయాగం బదర్యాశ్రమమ్!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 10 !!

గౌతమీ జాహ్నవీ భీమా గండకీ చ సరస్వతీ!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 11 !!

సరయూ తుంగభద్రా చ యమునా జలవాహినీ!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 12 !!

తామ్రపర్ణీ ప్ర్4అణీతా చ గోమతీ తాపనాశినీ!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 13 !!

నర్మదా సింధు కావేరీ కృష్ణవేణీ తథైవ చ!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 14 !!

అవంతీ ద్వారకా మాయా మల్లినాథస్య దర్శనమ్!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 15 !!

అయోధ్యా మధుకాంచీ రేణూకా సేతుబంధనమ్!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 16 !!

ద్వాదశ జ్యోతిర్లింగాని వారాహే పుష్కరే తథా!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 17 !!

జ్వాలాముఖీ హింగులా చ సప్తశృంగా తథైవ చ!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 18 !!

అహోబిలం త్రిపథగాం గంగా సాగరమేవ చ!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 19 !!

కరవీరం మహాస్థానం రంగనాథస్తథైవ చ!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 20 !!

శాకంబరీ చ మూకాంబా కార్తికస్వామి దర్శనమ్!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 21 !!

ఏకాదశీవ్రతం చైవ అష్టాంగం యోగసాధనమ్!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 22 !!

వ్రతం నిష్ఠా తపో దానం సామగానం తథైవ చ!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 23 !!

ముక్తిక్షేత్రం చ కామాక్షీ తులజా సిద్ధదేవతా!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 24 !!

అన్నహోమాదికం దానం మేదిన్యాశ్చ గజో వృషః!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 25 !!

మాఘకార్తికయోస్నానం సన్న్యాసం బ్రహ్మచర్యకమ్!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 26 !!

అశ్వమేధసహస్రాణి మాతాపితృప్రోషణమ్!

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయమ్!! 27 !!

అమితం పోషణం పుణ్యముపకారం తథైవ చ, !

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయం !! 28 !!

జగన్నాథం చ గోకర్ణం పాండురంగం తథైవ చ, !

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయం !! 29 !!

సర్వదేవనమస్కారః సర్వయజ్ఞాః ప్రకీర్తితాః, !

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయం !! 30 !!

షట్చాస్త్రాణి పురాణాని అష్టవ్యాకరణాని చ, !

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయం !! 31 !!

సావిత్రీం ప్రణవం జప్త్వా చతుర్వేదాంశ్చ పారగా, !

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయం !! 32 !!

కన్యాదానాని పుణ్యాని వానప్రస్థస్య పోషణం, !

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయం !! 33 !!

వాపీకూపతటాకాని కాననారోహణాని చ, !

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయం !! 34 !!

అశ్వత్థం తులసీం ధాత్రీం సేవతే యో నరస్సదా, !

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయం !! 35 !!

శివం  విష్ణుం గనేశం చ, శక్తిం సూర్యం చ పూజనం, !

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయం !! 36 !!

గోహత్యాదిసహస్రాణి బ్రహ్మహత్యాస్తథైవ చ, !

ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షరద్వయం !! 37 !!

స్వర్ణస్తేయం సురాపానం  మాతుర్గమనకిల్బిషం, !

ముత్యతే సర్వపాపేభ్యో దత్త ఇత్యక్షరద్వయం, !! 38 !!

స్త్రీహత్యాదికృతం పాపం బాలహత్యాస్తథైవ చ, !

ముత్యతే సర్వపాపేభ్యో దత్త ఇత్యక్షరద్వయం, !! 39 !!

ప్రాయశ్చిత్తం కృతం తేన సర్వపాపప్రణాశనం, !

బ్రహ్మత్వం లభతే జ్ఞానం దత్త ఇత్యక్షరద్వయం, !! 40 !!

కలిదోషవినాశార్థం జపేదేకాగ్రమానసః, !

శ్రీగురుం పరమానందం దత్త ఇత్యక్షరద్వయం, !! 41 !!

దత్త దత్త ఇదం వాక్యం తారకం సర్వదేహినాం, !

శ్రద్ధాయుక్తో జపేన్నిత్యం దత్త దత్త ఇత్యక్షరద్వయం, !! 42 !!

కేశవం మాధవం విష్ణుం గోవిందం గోపతిం హరిం, !

గురూణాం పశ్యతే విద్వానేతత్సర్వం శుభావహం, !! 43 !!

నిరంజనం నిరాకారం దేవదేవం జనార్ధనం, !

మాయాయుక్తం జపేన్నిత్యం పావనం సర్వదేహినాం. !! 44 !!

ఆదినాథం సురశ్రేష్ఠం కృష్ణం శ్యామం జగద్గురుం, !

సిద్ధరాజం గుణాతీతం రామం రాజీవలోచనం. !! 45 !!

నారాయణం పరంబ్రహ్మ లక్ష్మీకాంతం పరాత్పరం, !

అప్రమేయం సురానందం నమో దత్తం దిగంబరం. !! 46 !!

యోగిరాజో అత్రివరదః సురాధ్యక్షో గుణాంతకః, !

అనసూయాత్మజో దేవో దేవతాగతిదాయకః.  !! 47 !!

గోపనీయః ప్రయత్నేన అయం సురమునీశ్వరైః, !

సమస్త ఋషిభిస్సర్వైః భక్త్యా స్తుత్యా మహాత్మభిః. !! 48 !!

నారదేన సురేంద్రేణ్ సనకాద్యైర్మహాత్మభిః, !

గౌతమేన చ గర్గేణ వ్యాసేన కపిలేన చ. !! 49 !!

వాసుదేవేన దక్షేణ్ అత్రిభార్గవముద్గలైః, !

వసిష్ఠప్రముఖైస్సర్వైర్గీయతే సర్వమాదరాత్. !! 50 !!

వినాయకేన రుద్రేణ స్వామినా కార్తికేన చ, !

మార్కండేయేన ధౌమ్యేన కీర్తితం స్తవముత్తమం. !! 51 !!

మరీచ్యాదిమునీంద్రైశ్చ శుకకర్దమసత్తమైః, !

అంగిరాకృత్స్న పౌలస్త్య భృగుకశ్యపజైమినిః. !! 52 !!

గురోః స్తవ మధీయానో విజయీ సర్వదా భవేత్,!

గురుసాయుజ్యమాప్నోతి గురునామ పఠేద్బుధః. !! 53 !!

గురోః పరతరం నాస్తి సత్యం సత్యం న సంశయః, !

గురోః పాదోదకం పీత్వా గురోర్నామ సదా జపేత్. !! 54 !!

తే పి సన్న్యాసినో జ్ఞేయా ఇతరే వేషధారిణః. !

గంగాద్యాస్సరితః సర్వా గురుపాదాంబుజం సదా. !! 55 !!

గురుస్తవం న జానాతి గురునామ ముఖే న హి, !

పశుతుల్యం విజానీయాత్ సత్యం సత్యం మహామునే. !! 56 !!

ఇదం స్తోత్రం మహద్దివ్యం స్తవరాజం మనోహరం. !

పఠనాచ్ఛ్రవణాద్ధ్యానాత్ సర్వాన్ కామానవాప్నుయాత్. !! 57 !!

**ఇతి శ్రీరుద్రయామళే శుక ఈశ్వర సంవాదే దత్తాత్రేయ స్తవరాజస్తోత్రం**

## శ్రీ దత్తాత్రేయ అర్ఘ్యం మంత్రాలు

1. అమాయా యాత్మరూపాయ కాలాగ్ని శమనాయ చ |

తోయతత్త్వ నివాసాయ కర్మణార్ఘ్యం దదామ్యహం ||

2. జ్ఞానానందైక దీపాయ అనసూయా నందనాయ చ |

భక్తారిష్ట వినాశాయ కర్మణార్ఘ్యం దదామ్యహం ||

3. నిర్వికల్పాయ శుద్ధాయ సిద్ధాయ పరమాత్మనే |

మాయాగుణవిముక్తాయ కర్మణార్ఘ్యం దదామ్యహం ||

4. సర్వత్రాజ్ఞాన నాశాయ గురవే పరమాత్మనే |

దత్తాత్రేయాయ దేవాయ కర్మణార్ఘ్యం దదామ్యహం ||

5. చిదాత్మ జ్ఞాన దీపాయ గురవే బ్రహ్మ రూపిణే |

దత్తాత్రేయాయ దేవాయ కర్మణార్ఘ్యం దదామ్యహం ||

6. 6. సర్వాపరాధ నాశాయ సచ్చిదానంద రూపిణే |

దత్తాత్రేయాయ దేవాయ కర్మణార్ఘ్యం దదామ్యహం ||

7. సంసార దుఃఖ నాశాయ శివాయ పరమాత్మనే |

దత్తాత్రేయాయ దేవాయ కర్మణార్ఘ్యం దదామ్యహం ||

8. భేద తాప వినాశాయ ముఖ్య బింబాయ చాత్మనే |

శివాయ గురవే తుభ్యం కర్మణార్ఘ్యం దదామ్యహం ||

9. సర్వత్రాభేద రూపాయ సర్వత్ర విమలాయ తే |

సర్వదానంద రూపాయ కర్మణార్ఘ్యం దదామ్యహం ||

**పై మంత్రాలను నిత్యం పఠించుట వలన అన్ని పాపాలు, దుఃఖాలు దూరమై మనశ్శాంతి లభిస్తుంది.**

# శ్రీదత్త అథర్వశీర్ష

1. ఓం నమో భగవతే దత్తాత్రేయాయ అవధూతాయ దిగంబరాయవిధిహరిహరాయ ఆదితత్త్వాయ ఆదిశక్తయే !!
2. త్వం చరాచరాత్మకః సర్వవ్యాపీ సర్వసాక్షీ త్వం దిక్కాలాతీతః త్వం ద్వంద్వాతీతః !!
3. త్వం విశ్వాత్మకః త్వం విశ్వాధారః విశ్వేశః విశ్వనాథః త్వం విశ్వనాటకసూత్రధారః త్వమేవ కేవలం కర్తాసి త్వం అకర్తాసి చ నిత్యం !!
4. త్వం ఆనందమయః ధ్యానగమ్యః త్వం ఆత్మానందః త్వం పరమానందః త్వం సచ్చిదానందః త్వమేవ చైతన్యః చైతన్యదత్తాత్రేయః ఓం చైతన్యదత్తాత్రేయాయ నమః !!
5. త్వం భక్తవత్సలః భక్తతారకః భక్తరక్షకః దయాఘనః భజనప్రియః త్వం పతితపావనః కరుణాకరః భవభయహరః !!
6. త్వం భక్తకారణసంభూతః అత్రిసుతః అనసూయాత్మజః త్వం శ్రీపాదశ్రీవల్లభః త్వం గాణగగ్రామనివాసీ శ్రీమన్నృసింహసరస్వతీ త్వం శ్రీనృసింహభానః అక్కలకోటనివాసీ శ్రీస్వామీసమర్థః త్వం కరవీరనివాసీ పరమసద్గురు శ్రీకృష్ణసరస్వతీ త్వం శ్రీసద్గురు మాధవసరస్వతీ !!
7. త్వం స్మర్తృగామీ శ్రీగురూదత్తః శరణాగతోఽస్మి త్వాం! దీనే ఆర్తే మయి దయాం కురు తవ ఏకమాత్రదృష్టిక్షేపః దురితక్షయకారకః ! హే భగవన్, వరదదత్తాత్రేయ, మాముద్ధర, మాముద్ధర, మాముద్ధర ఇతి ప్రార్థయామి !! ఓం ద్రాం దత్తాత్రేయాయ నమః !!

**ఓం దిగంబరాయ విద్మహే అవధూతాయ ధీమహి తన్నో దత్తః ప్రచోదయాత్!!**

# చిత్త స్థిర స్త్రోత్రం

1. **అనసుయాత్రి సంభూత దత్తాత్రేయ మహామతే**

**సర్వదేవాధి దేవత్వం మమ చితం స్థిరీకురు.**

భావము -అత్రి అనసూయల దీపకుడిగా ఉద్భవించిన వాడు,సర్వ దేవతలలో నిండిన దైవత్వం ను,భుద్ధిమంతుడు అయిన శ్రీ దత్తాత్రేయ స్వామి నా మనస్సు నీ మీద స్థిరముగా నిల్పు.

2. **శరణాగత దీనార్త తరకాఖిల కారక**

   **సర్వ చాలక దేవత్వం మమ చిత్తం స్టిరీకురు.**

భావము-శరణాగతి చెందిన వారికీ,దీనులకు జ్ఞానం ప్రసాదించే వాడు,అందరినీ స్వయం సమృద్ధిగా ఉద్ధరించే వాడు అయిన శ్రీ దత్తాత్రేయ స్వామి నా మనస్సు నీ మీద స్థిరముగా నిల్పు.

3. **సర్వ మంగళ మాంగల్య సర్వాధి వ్యాధి భేషజ**

   **సర్వసంకట హరీన్ త్వం మమ చితం స్థిరీకురు.**

భావము: అన్ని శుభములకుమంగళ కారివై అన్ని వ్యాధులకు ఔషధం నీవై,అన్ని కష్టములను తొలగించు అయిన శ్రీ దత్తాత్రేయ స్వామి నా మనస్సు నీ మీద స్థిరముగా నిల్పు.

4. **స్మర్తృగామి స్వ భక్తానాం కామదో రిపు నాశనః**

   **భుక్తి ముక్తి ప్రద: సత్వం మమ చితం స్థిరీకురు.**

భావము: తన భక్తులు పిలవగానే ప్రత్యక్షంమై కామ,క్రోధ,లోభ,మోహం లనే శత్రువులను నాశనం చేసి ఇహ,పర శ్రేయస్సులను సత్వరం మే తీర్చే శ్రీ దత్తాత్రేయ స్వామి నా మనస్సు నీ మీద స్థిరముగానిల్పు.

5. **సర్వ పాప క్షయ కర స్తాపదైన్య :నివారణం :**

   **యో భీష్టదః :ప్రభు :సత్వం మమ చితం స్థిరీకురు**

భావము అన్ని పాపములు నశింప జేసి,అధ్యామిక,అది బౌతిక,దైవిక తాపాలు నివారించి త్వరగా అభీష్టములు ప్రసాదించు శ్రీ దత్తాత్రేయ స్వామి నా మనస్సు నీ మీద స్థిరముగా నిల్పు.

6. **య ఏత త్ప్ యతః శ్లోక పంచకం ప్రపటేత్సుదీ:**

   **స్థిర చిత్త స్స భగవాన్ కృపా పాత్రం భవిష్యతి**

భావము : శ్రీ వసుదేవానంద సరస్వతి స్వామి విరచిత ఈ పంచకం శ్లోకాలు ఎవరు భక్తితో పఠిస్తారో వారికి భగవాన్ శ్రీ దత్తాత్రేయ అనుగ్రహం తో పాటు స్థిర మైన చిత్తము స్వామి వారిపై కలుగుతుంది.

# శ్రీ దత్త అష్టకం

1. గురుమూర్తిం చిదాకాశం సచ్చిదానంద విగ్రహం |★

   నిర్వికల్పం నిరాబాధం దత్తమానందమాశ్రయే ||★

2. యోగాతీతం గుణాతీతం సర్వరక్షాకరం విభుం |★

   సర్వదుఃఖహరం దేవం దత్తమానందమాశ్రయే ||★

3. అవధూతం సదాధ్యానం ఔదుంబర సుశోభితం |★

   అనఘాప్రియా విభుం దేవం దత్తమానందమాశ్రయే ||★

4. నిరాకారం నిరాభాసం బ్రహ్మవిష్ణుశివాత్మకం |★

   నిర్గుణం నిష్కళం శాంతం దత్తమానందమాశ్రయే ||★

5. అనసూయా సుతం దేవం అత్రివంశ కులోద్భవం |★

   దిగంబరం మహాతేజం దత్తమానందమాశ్రయే ||★

6. సహ్యాద్రివాసినం దత్తం ఆత్మజ్ఞాన ప్రదాయకం |★

   అఖండమండలాకారం దత్తమానందమాశ్రయే ||★

7. పంచయజ్ఞప్రియం దేవం పంచరూప సుశోభితం |★

   గురుపరంపరం వందే దత్తమానందమాశ్రయే ||★

8. దత్తమానందాష్టకం యః పఠేత్ సర్వవిద్యా జయం లభేత్ |★

   దత్తానుగ్రహఫలం ప్రాప్తం దత్తమానందమాశ్రయే ||★

★ఫలశ్రుతి★

★ఏకకాలం ద్వికాలం వా త్రికాలం యః పఠేన్నరః!★

★సర్వసిద్ధిమవాప్నోతి శ్రీదత్తశ్శరణం మమ ||★

★శ్రీ దత్తాష్టకమ్ ను పఠించిన ఎడల సర్వ ఆరోగ్య సిద్ధి & సర్వ కార్యములు నెరవేరును.★

# శ్రీనృసింహ సరస్వతిస్వామి ఆరతి

స్వామి నరసింహ సరస్వతిగే గురుమూర్తిగే

యతివర్యాగే మంగళ కామిత కామఫల తృప్తిగే మంగళ నిరుపమ నిత్య నిర మాయా గే మంగళ

నిర్వాణవ్యక్త యతిరాయాగె మంగళ ||స్వామి

భక్తా జనరకల్పవృక్షాగె మంగళ భక్తియిందభజసుధ మోక్షాగెమంగళ ||స్వామి భీమా గంధర్వపుర

వాసాగెమంగళ భీమాశంకర గురువేషాగె మంగళ ||స్వామి|